ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-2-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 5, పేజీలు : 10+4 వెల : 8.00

సిఎం కెసిఆర్‌తో మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ నేతల భేటీ 2లో
వ్యవసాయ ఉత్పత్తుల్లో రెండోస్థానంలో తెలంగాణ 3లో



## ప్రముఖగాయని వాణీజయరాం కన్నుమూత

### అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

### ఇటీవలే కేంద్రం పద్మభూషణ్ ప్రకటన

### 14 భాషల్లో పాడిన 20 వేలు పైగా పాటలు

**చెన్నై, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్:** ప్రముఖ సినీ నేపథ్య గాయిని, పద్మభూషణ్ అవార్డు విజేత వాణీ జయరాం (78) శనివారం చెన్నయ్‌లోని స్వగృహంలో తుదిశ్వాసవిడిచారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఆమెకు పద్మ భూషణ్ అవార్డును ప్రకటించింది.అయితే అవార్డును అందుకోకుండానే ఆమె మృతి చెందారు.తెలుగు, కన్నడ,తమిళం, మలయాళం, హిందీ, ≫2

# మాది కుటుంబ పాలనే



### రాష్ట్ర ప్రజలంతా మా కుటుంబ సభ్యులే

### డబుల్ ఇంజిన్ కాదు, కెసిఆర్‌ది డబుల్ ఇంపాక్ట్ ఇంజిన్

### తెలంగాణ గొంతు నులుముతున్న కేంద్రం

### దేశానికి కెసిఆర్ లాంటి నాయకత్వం అవసరం

### అసెంబ్లీలో ధన్యవాద తీర్మానంపై చర్చకు సమాధానంలో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ప్రతిపక్షాలు అంటున్నట్లుగా తమది ముమ్మాటికీ కుటుంబ పాలనే అని, రాష్ట్రంలోని 4కోట్ల మంది ప్రజలు తమ కుటుంబ సభ్యులేనని, ఇంటి పెద్దగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని,ఇదివసుదైక కుటుంబమని ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ తెలంగాణతో సీఎం కేసీఆర్‌కు ఉన్న బంధాన్ని ఎవరూ విడదీయలేరన్నారు. ఉద్యోగులతో తమకున్నది పేగుబంధమని వ్యాఖ్యానించారు.తెలంగాణ ప్రగతిని మెచ్చి ఢిల్లీలో ఉన్నవాళ్లు అవార్డులు ఇస్తుంటే, ఇక్కడ గల్లీలో ఉన్న వాళ్లు విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. మిషన్ భగీరథను హర్ ఘర్ జల్ పేరుతో కేంద్రం కాపీ కొట్టిందన్నారు. తెలంగాణ ప్రజలు 8ఏళ్లలో కేంద్రానికి 4 లక్షల 27 వేల కోట్ల రూపాయలను ఇచ్చారని వివరించారు. కేంద్ర బడ్జెట్‌ను 45లక్షల కోట్ల రూపాయలతో తీసుకొస్తే అందులో 2 వేల కోట్ల రూపాయలు బిసిలకు కేటాయింపు చేయలేకపోయారని అసంతృప్తి వ్యక్తం చేశారు. బిసిలు తమకు బ్యాక్ బోన్ ఆఫ్ తెలంగాణఅన్నారు. బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టమని కాంగ్రెస్ పాలనప్పటి నుండి కోరుతున్నా కేంద్రంలోని ఏప్రభుత్వం చేయాలేదని తెలిపారు. కనీసం మోదీ ప్రభుత్వం బిసి జనగణకూడా చేయలేదని చెప్పారు. ప్రపంచంలోనే అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును అంతర్జాతీయ సంస్థలు గుర్తిస్తున్నా కేంద్రం మాత్రం పట్టించుకోవడం లేదని, దానికి జాతీయ హోదా ఇవ్వరు, నీటి పంపకాలు తేల్చరని ఆరోపించారు. కేంద్రంలో దుర్మార్గమైన మోదీ పాలన నడుస్తోందని మండిపడ్డారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం మోదీసాధించిన ఘనవిజయమన్నారు. అత్యధికంగా 400 ఉండే గ్యాస్ 1,200 రూపాయలు, పెట్రోలు, రైతుల ఆదాయం రెట్టింపు, బుల్లెట్ రైళ్లు, ప్రతీ ఒక్కరికి ఇల్లు, ప్రతీ ఇంటికీ కరెంటు వంటి అలవగాని హామీలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. గుజరాత్‌లో 1 లక్షా 10 వేల కోట్ల రూపాయలతో బుల్లెట్ ట్రైన్‌కు ఇస్తున్న ప్రాధాన్యత, కాళేశ్వరానికి ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. పేదవాడికి ఒక్క పనిచేయ లేదు సరికదా కార్పొరేట్లకు మాత్రం 12 లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేశారని, అదే దేశ వ్యాప్తంగా ఉచిత విద్యుత్ ఇస్తే 1.45 లక్షల కోట్ల రూపాయలు అవుతుందని చెప్పారు. దేశంలోని ఏ ప్రధాని చేయని దుర్మార్గపు పాలన మోదీదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేకిన్ ఇండియా ≫2

## రేపే బడ్జెట్

### 12 వరకు అసెంబ్లీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి4:** గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం తెలంగాణ శాసనసభ, శాసనమండలిలో చర్చ జరిగింది. రెండు సభల్లోనూ ప్రశ్నోత్తరాలను రద్దు చేసి నేరుగా చర్చలోకి వెళ్లారు. ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం ప్రవేశ పెట్టారు.అసెంబ్లీలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తీర్మానాన్ని ప్రతపాదించగా,మరో శాసనసభ్యుడు వివేకానందగౌడ్ బలపరిచారు. మండలిలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి తీర్మానాన్ని ప్రతిపాదించగా, మరోఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ బలపరిచారు. ఆ తర్వాత అన్ని పక్షాల నేతలు చర్చల్లో పాల్గొన్నారు. ధన్యవాద తీర్మాన చర్చలకు అసెంబ్లీలోనూ, మండలిలోనూ మంత్రి ≫2

# నేడే నాందేడ్ సభ


నాందేడ్‌లో బహిరంగ సభ ఏర్పాట్లను శనివారం పరిశీలిస్తున్న మంత్రి ఇంద్రకరణ్, తదితరులు

### మంత్రి ఇంద్రకరణ్ అక్కడే ఉండి ఏర్పాట్ల పర్యవేక్షణ

### రాష్ట్రం వెలుపల తొలి బిఆర్ఎస్ సభ ఇదే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి4:** దేశ రాజకీయాల్లో ప్రభావం చూపేందుకు బిఆర్ఎస్ పార్టీ వేగంగా అడుగులు వేస్తోంది. ఖమ్మం సభతో దేశం చూపును తన వైపు తిప్పుకున్న బిఆర్ఎస్ ఇప్పుడు మరో సభకు సిద్ధమైంది. బిఆర్ఎస్ పార్టీ విస్తరణలో భాగంగా మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఫిబ్రవరి 5వ తేదీన జరగబోయే సభకు సర్వం ఏర్పాట్లు చేశారు. ఇప్పుడు గులాబీ శ్రేణుల దారులన్నీ నాందేడ్‌వైపే. సభాస్థలి వేదికను బిఆర్ఎస్ శ్రేణులు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. నాందేడ్ పట్టణంతో పాటు సభ స్థలికి వెళ్లే దారులన్నీ కిలోమీటర్ల మేర గులాబీ మయమయ్యాయి. అక్కడ వరుసు క్రమంలో ఏర్పాటు చేసిన భారీ హోర్డింగులు,బెలూన్లు,స్టిక్కర్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. మరోవైపు సభా స్థలిని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి శనివారం పరిశీలించారు. అక్కడ జరుగుతన్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాలి నడకన మైదానమంతా కలియతిరిగి.. సభావేదిక అలంకరణ, అతిథులు,ముఖ్యనేతల సీటింగ్‌పై నేతలకు దిశానిర్దేశం చేశారు. బిఆర్ఎస్ పార్టీ రూపాంతరం చెందిన తర్వాత జాతీయ స్థాయిలో జరుగుతున్న తొలి సభ కావడంతో బిఆర్ఎస్ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు. రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి,ప్రభుత్వ విప్ బాల్కసుమన్, ఎమ్మెల్యేలు జోగు రామన్న, షకీల్, టిఎస్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు,సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్ తదితర నేతలు గత కొన్ని రోజులుగా నాందేడ్‌లో ఉండిఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గత వారం ≫2



## 'సుప్రీంకు ఐదుగురు కొత్త న్యాయమూర్తులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. కొల్లిజియం సిఫారసుచేసిన ఐదుగురి నియామకాలకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆమోదముద్రవేసినట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజు ట్వీట్‌చేసారు. జస్టిస్ పంకజ్‌మిట్టల్‌ప్రస్తుతం రాజస్థాన్ హైకోర్టుప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. జస్టిస్ సంజయ్‌కరోల్ పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగాను, జస్టిస్ పివిసంజయ్‌కుమార్ మణిపూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగాను, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా పాట్నా హైకోర్టులోను పనిచేస్తున్నారు. వీరితోపాటు అలహాబాద్ ≫2

సిఎం కెసిఆర్‌తో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ నేతల భేటీ 2లో

## వచ్చే ఎన్నికల్లో 50 సీట్లలో పోటీ

### 15 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీకి వస్తాం

### అసెంబ్లీలో అక్బరుద్దీన్ సంచలన ప్రకటన

### అక్బర్! గొంతు చించుకోకు: కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 4:** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వాడే వేడి వాదనలు చోటు చేసుకున్నాయి. అనూహ్యంగా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఓవైసి మధ్య ఘాటుగా విమర్శల పర్వం సాగింది. శనివారం వారి ఇద్దరి మధ్య నువ్వా నేనా అన్న రీతిలో మాటల యుద్ధం చెలరేగింది. సభలో మంత్రి కెటిఆర్‌కు అక్బరుద్దీన్ ఓవైసి కౌంటర్ ఇస్తూ ఓవైసి సంచలన ప్రకటన చేశారు. ఎంఐఎంకు ఉన్నది ఏడుగురు ఎమ్మెల్యేలు మాత్రమేనని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై అక్బరుద్దీన్ ఓవైసి స్పందించారు. తాము ఏడుగురు సభ్యులమే అని, అయితే ఈ వ్యాఖ్యలను సీరియస్‌గా ≫2


గాంధీభవన్‌లో మీడియాతో పిసిసి చీఫ్ రేవంత్ చిత్రంలో థాకరే, యాష్కి తదితరులు


## రేపు మేడారం నుంచి 'హాత్ సే హాత్' యాత్ర

### రాష్ట్రవ్యాప్తంగా రెండు నెలలు జోడో అభియాన్ కార్యక్రమం

### కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణిక్‌రావు థాకరే

### బిజెపి, టిఆర్ఎస్‌లు ఒకే తాను ముక్కలు: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు కొనసాగింపు అన్ని రాష్ట్రాల్లో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మణిక్‌రావు ఠాక్రే అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఠాక్రే మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్‌గాంధీ సందేశాన్ని ఇంటింటికి తీసుకుని వెళ్లడమే లక్ష్యం అన్నారు. ఈ నెల 6న ప్రతి నియోజకవర్గంలో ప్రతి నాయకుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. సిఎల్‌పినేత భట్టివిక్రమార్క, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు ఇతర ముఖ్య నేతలు వివిద ప్రాంతాలలో ఈ యాత్రను మొదలు పెడతారన్నారు. రెండు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా హాత్ సే హాత్ జోడో అభియాన్ ఉంటుందన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వ విధానాలనుఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. మూడు రోజుల పాటు హాత్ సే హాత్ జోడోకు బ్రేక్ ఉంటుందన్నారు. ఈనెల 24,25,26 తేదీలలో రాయపూర్‌లో ఏఐసిసి ప్లీనరి ఉంటుందన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ములుగు నియోజకవర్గం పరిధిలోని సమ్మక్క సారలమ్మ కొలువైన మేడారం నుంచి ఫిబ్రవరి 6న హాత్ సే హాత్ జోడో యాత్ర ≫2



# సిఎం కెసిఆర్‌తో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నేతల భేటీ



శనివారం ప్రగతిభవన్లో సిఎం కెసిఆర్‌తో భేటీ అయిన మహారాష్ట్ర మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి4:** బిఆర్ఎస్ పార్టీకి రోజు రోజుకు జనాదరణ పెరుగుతున్నది. పార్టీ సిద్ధాంతాలు అధినేత సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు పాలన పట్ల దేశ వ్యాప్తంగా చర్చ సాగుతోంది. పలు రాష్ట్రాల నుంచి బిఆర్ఎస్ రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ఆకర్షితులై పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారు. ఈ మేరకు శనివారం ప్రగతి భవన్‌లో బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్‌తో మహారాష్ట్రకు చెందిన పలువురు మాజీ ఎంపీలు,జిల్లా చైర్మన్లు,సీనియర్ నాయకులు భేటీ అయ్యారు. సిఎం కెసిఆర్ సారథ్యంలో తెలంగాణలో అమలవుతున్న రైతుబంధు,దళితబంధు,ఉచిత విద్యుత్, ఆసరాపింఛన్లు తదితరపథకాలు,దీంతోపాటు తెలంగాణలో అప్రతిహతంగా కొనసాగుతున్న పల్లెప్రగతి,పట్టణ ప్రగతి, వ్యవసాయాభివృద్ధి,పారిశ్రామికాభివృద్ధి,ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమ వివరాలను సిఎం కెసిఆర్‌ను అడిగి తెలుసుకున్నారు. బిఆర్ఎస్‌జాతీయ పార్టీగాపరిణామం చెందడాన్ని ఆహ్వానించిన మహారాష్ట్ర మాజీమంత్రి,ఎంపీలు,సీనియర్ నేతలు, దేశ రాజకీయాల్లో కెసిఆర్ వంటి ప్రత్యామ్నాయ ప్రగతి కాముక రాజకీయ నాయకత్వం నేడు ఎంతగానో అవసరం ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ విధివిధానాల గురించి వారు సుదీర్ఘంగా చర్చించారు. తాము పార్టీలో చేరడానికి తమ సంసిద్ధతను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌తో భేటీ అయిన వారిలో... ఛత్తీస్‌గఢ్‌కు చెందిన నేషనల్ యునైటెడ్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు గోపాల్ రిషికర్ భారతి, మధ్యప్రదేశ్ బాలాఘాట్ మాజీ ఎంపీ బోదీసింగ్ భోప్పే, ఛత్తీస్‌ఘర్ సారంగర్ మాజీ మంత్రి డాక్టర్ చబ్బిలాల్ రాత్రే,గడ్చిరోలి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పసుల సమ్మయ్య పోచమ, రిపబ్లికన్ పార్టీ గడ్చిరోలి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ శంకర్,సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ నాయకుడు అంబటి బాలచంద్రగౌడ్ తదితరులు ఉన్నారు.

# నేడే నాందేడ్ సభ

>> రోజులుగా నాందేడ్‌లో మకాం వేసి ఇతర నేతలతో సమన్వయం చేసుకుంటూ అన్నీ తానై సిఎం సభ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సభ ఏర్పాట్లను దగ్గరుండి చూసుకున్నారు. విస్తృతంగా గ్రామాల్లో పర్యటిస్తూ సర్పంచ్‌లు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను కలుస్తూ సభ విజయవంతానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. అక్కడివీధుల్లో కలియ తిరుగుతూ వృద్ధులు, మహిళలు, రైతులు,యువకులను పలకరిస్తూ... తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నేతృత్వంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. దేశ ప్రగతి కోసం జాతీయ రాజకీయాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడానికి ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం సిఎం కెసిఆర్ చేస్తున్న కృషి గురించి తెలియజేస్తున్నారు. మరోవైపు నాందేడ్ జిల్లా కేంద్రంలో జరగనున్న బిఆర్ఎస్ సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు,అభిమానులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. నాందేడ్ జిల్లాలోని నాందేడ్ సౌత్,నార్త్,బోకర్,నాయిగాం, ముఖేడ్,డెగ్లూర్,లోహా నియోజకవర్గాలు,కిన్వట్,ధర్మాబాద్ పట్టణాలు, ముద్కేడ్, నాయిగాం, బిలోలి, ఉమ్రి,హిమాయత్‌నగర్, తదితర మండలాల్లోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చే అవకాశం ఉండటంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాకుండా నాందేడ్ జిల్లా సరిహద్దు తెలంగాణ నియోజకవర్గాలైన ఆదిలాబాద్,బోథ్, ముథోల్,బోధన్,జుక్కల్‌తో పాటు నిర్మల్,నిజామాబాద్ నియోజకవర్గాల నుంచి కూడా బిఆర్ఎస్ పార్టీ నేతలు, శ్రేణులు సభకు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# 'హాత్ సే హాత్' యాత్ర

>> ప్రారంభం అవుతుందన్నారు. మేడారంలో ఈనెల 6న మొదలయ్యే యాత్ర నుంచి 22, 23 తేదీల వరకు కొనసాగుతుందన్నారు. ఇందులో మహబూబాబాద్ పార్లమెంటు స్థానంలో పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగే యాత్ర స్వయంగా నేను పాల్గొంటా, నాతో పాటు సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, పార్లమెంటు సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు ఇతర నాయకులు పాల్గొంటారు. మండల పార్టీ ప్రెసిడెంట్లు,కమిటీలు రద్దయ్యాయి అందుకే గతంలో పని చేసిన అధ్యక్షుల ఆధ్వర్యంలో యాత్ర కొనసాగుతుందన్నారు. గతంలో చేవెళ్ల నుంచి వైఎస్సార్ పాదయాత్ర చేపట్టారు, అక్కడి నుంచే కాంగ్రెస్ పార్టీ జైత్రయాత్ర ఉంటుందన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కాకుండా కేంద్రంలో కూడా కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలను తీసుకొని వచ్చిందన్నారు. 2003లో చంద్రబాబు నాయుడు హయాంలో ఉన్న సంక్షోభ పరిస్థితులు ఇప్పుడు తెలంగాణలో ఉన్నాయన్నారు. కోవిడ్ సమయంలోనూ కాకుండా నిత్యం ప్రజల కోసం కొట్లాడే సీతక్క నియోజకవర్గం నుంచి ఈ యాత్ర ఉంటుందన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు ఒకే తాను ముక్కలు అన్నారు. గవర్నర్ వచ్చి అబద్దాలతో కెసిఆర్‌ను అసెంబ్లీ పొగిడే పనిచేశారన్నారు. కెసిఆర్‌ను గవర్నర్ కాపాడేప్రయత్నం చేశారన్నారు. బిజెపి,బిఆర్ఎస్ విధానాలు అన్నీ ఒక్కటే అని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని తాము ముందు చెప్పున్నామన్నారు. రాహుల్‌గాంధీ గురించి మాట్లాడే స్థాయి మంత్రి కెటిఆర్‌కు లేదన్నారు. సిఎం కెసిఆర్ ప్రజలు, ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం లేదన్నారు. కెసిఆర్, బిజెపి ఇద్దరు ఒక్కటే అంటూ భాగంగానే రక్తి కట్టిస్తున్నారని, ప్రజలు అన్నీ చూస్తున్నారన్నారు.

## '58,59,76ల ఉత్తర్వుల మేరకు క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయండి'

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద ప్రయోజనార్థం ప్రభుత్వం ప్రకటించిన జిఒనెంబరు.58,59,76 ఉత్తర్వు మేరకు క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేసి లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులకు సూచించారు. శనివారం రెవెన్యూ సంబంధిత అంశాలపై బిఆర్‌కెఆర్ భవన్ నుంచి సిఎస్ జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. మంచిర్యాల, సిద్దిపేట, నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్‌లో సమీక్షించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రధానంగా జిఓనెంబరు.58,59,76 అంశాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:04/02/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 546938
2nd Prize Rs.7000/- 12703
3rd Prize Rs.3500/-
06476 06696 08344 32391 38921
66354 72791 73043 77293 91822
4th Prize Rs.200/-
0531 1270 1362 2269 2957 4070 4288
4523 7152 9742
5th Prize Rs.100/-
0093 1448 3590 4095 5144 5676 5968
7078 7938 9880
6th Prize Rs.50/-
0000 1759 3716 4542 6372 7420 9309
0224 1865 3741 4899 6426 7534 9448
0375 1878 3924 4962 6512 7549 9460
0593 1898 3949 4964 6538 7596 9548
0762 2128 3996 4982 6578 7620 9624
0787 2226 3999 5064 6718 7748 9827
0950 2487 4008 5372 6764 8025 9837
0982 2529 4088 5391 6790 8123 9877
1013 2651 4110 5662 6977 8204 9971
1093 3057 4177 5881 7030 8261 9993
1251 3301 4196 5893 7241 8532
1395 3391 4264 5948 7273 8746
1430 3427 4291 5963 7311 8827
1483 3658 4300 6344 7346 8963
1629 3687 4480 6369 7401 9108

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 893942
2nd Prize Rs.7000/- 98229
3rd Prize Rs.3500/-
11230 20561 21038 32777 34752
41746 44141 63134 76118 84440
4th Prize Rs.200/-
2988 3602 4442 5182 5885 5904 6195
7046 8660 9030
5th Prize Rs.100/-
0091 0476 1723 3272 4133 5776 6465
7667 8192 8205
6th Prize Rs.50/-
0140 1772 3492 4337 5829 7393 8748
0190 1809 3520 4368 5972 7626 8832
0207 1947 3663 4456 6007 7993 8958
0377 2198 3807 4495 6172 8015 9347
0856 2233 3809 4664 6325 8041 9372
0890 2243 3841 4709 6556 8069 9618
0922 2391 3845 4745 6625 8078 9737
1041 2486 3855 4809 6833 8090 9810
1060 2496 4003 4871 6874 8163 9857
1144 2519 4049 5046 7009 8168 9885
1254 2683 4105 5166 7116 8245
1342 2792 4124 5222 7185 8377
1511 2828 4179 5423 7194 8545
1730 2896 4194 5449 7245 8582
1731 3403 4302 5629 7331 8634

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:04/02/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 634327
2nd Prize Rs.7000/- 08091
3rd Prize Rs.3500/-
02206 13801 23127 30231 45920
62811 63527 63749 83096 93829
4th Prize Rs.200/-
2432 4561 4992 5729 7077 7527 7619
8211 9264 9736
5th Prize Rs.100/-
0197 0765 1042 1637 1952 2717 5334
6126 6709 8697
6th Prize Rs.50/-
0090 1999 2642 3911 5942 7631 9257
0101 2053 2752 4112 6053 7652 9417
0178 2068 2776 4211 6191 7659 9460
0181 2072 2783 4275 6267 7973 9504
0366 2163 2841 4624 6271 8056 9513
0550 2193 2857 4695 6352 8198 9563
0649 2243 3104 4887 6373 8434 9602
0683 2277 3115 4952 6515 8731 9650
0954 2301 3243 5037 6753 8882 9700
1088 2318 3375 5044 6859 8920 9900
1196 2353 3487 5546 7027 9064
1394 2379 3728 5597 7228 9101
1666 2393 3789 5758 7534 9112
1679 2474 3854 5789 7544 9143
1953 2475 3890 5883 7564 9252

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 526783
2nd Prize Rs.7000/- 18569
3rd Prize Rs.3500/-
03835 40283 40693 48380 49624
53086 69906 84281 84814 99734
4th Prize Rs.200/-
0006 0228 0369 0765 1426 3599 4574
4768 7672 9826
5th Prize Rs.100/-
0853 0973 1730 2672 3410 6477 7166
7612 8358 9612
6th Prize Rs.50/-
0043 1399 3466 5171 6602 8067 9226
0101 1755 3511 5180 6679 8070 9234
0244 1828 3630 5368 6770 8333 9249
0294 1833 3732 5380 7115 8343 9351
0379 1864 3801 5610 7138 8410 9353
0550 1957 3873 5985 7141 8516 9436
0559 1993 4188 6082 7452 8542 9450
0574 2346 4227 6214 7464 8550 9796
0595 2374 4263 6246 7478 8694 9889
1085 2473 4528 6390 7523 8712 9998
1149 2924 4685 6428 7602 8748
1235 2992 4754 6445 7698 8820
1292 3133 4959 6465 7906 9074
1343 3440 5096 6546 8025 9094
1345 3464 5163 6567 8047 9148

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:04/02/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 924136
2nd Prize Rs.7000/- 37205
3rd Prize Rs.3500/-
00263 03419 12506 15562 28653
51939 58826 64695 77211 89465
4th Prize Rs.200/-
0403 0696 0755 1304 2144 3804 5152
5694 8163 8323
5th Prize Rs.100/-
2113 3068 3513 3583 3904 4984 6077
6719 7460 9799
6th Prize Rs.50/-
0109 2515 3684 4997 6329 7861 9314
0492 2569 3713 5000 6548 7893 9540
0570 2570 3728 5038 6801 7916 9610
0757 2780 3967 5210 6826 7968 9635
0976 3057 4069 5227 6902 7975 9686
1030 3059 4153 5404 6972 8006 9731
1106 3109 4288 5471 7030 8119 9772
1176 3390 4341 5603 7035 8195 9791
1560 3459 4358 5856 7184 8217 9891
1657 3504 4507 5944 7187 8294 9929
1726 3534 4513 6136 7219 8304
1768 3598 4609 6229 7500 8341
2078 3618 4782 6272 7503 8762
2359 3657 4803 6277 7542 8973
2496 3669 4931 6287 7775 9133

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 437400
2nd Prize Rs.7000/- 52271
3rd Prize Rs.3500/-
06966 15696 22025 26107 32092
34990 47084 50618 54257 77581
4th Prize Rs.200/-
0020 2163 2492 3490 5402 5458 6777
7787 8182 9430
5th Prize Rs.100/-
0350 0873 2354 3334 5997 6674 6888
7523 8157 9483
6th Prize Rs.50/-
0154 1727 3495 5679 7711 8432 9255
0385 1770 3498 5756 7745 8450 9256
0794 2028 3565 5810 7802 8482 9322
0894 2327 3618 5970 7817 8586 9427
0933 2388 3690 6119 7826 8662 9525
0952 2566 3698 6321 7859 8671 9541
1055 2581 3900 6434 7882 8674 9736
1238 2833 4159 6865 7926 8682 9751
1294 2876 4222 6931 7994 8683 9876
1322 3008 4314 7148 8001 8756 9930
1369 3120 4315 7166 8050 8836
1446 3189 4382 7202 8197 9001
1482 3218 4656 7306 8246 9041
1555 3319 5097 7452 8311 9044
1575 3437 5647 7540 8381 9192

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:04/02/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 327859
2nd Prize Rs.7000/- 95262
3rd Prize Rs.3500/-
04172 06233 06748 11308 14127
19831 27784 64525 66348 80185
4th Prize Rs.200/-
0694 1838 4412 6358 6543 7089 7299
7813 8215 9297
5th Prize Rs.100/-
1900 2299 2623 3188 3710 4157 4699
5005 5360 6360
6th Prize Rs.50/-
0023 1352 2352 4164 5870 7304 8952
0233 1416 2606 4178 5968 7340 9134
0277 1452 2616 4294 6281 7419 9188
0396 1478 2774 4333 6285 7567 9330
0600 1499 2930 4485 6320 7935 9396
0810 1580 3069 4648 6413 8036 9514
0812 1603 3215 4696 6580 8038 9739
0844 1643 3336 4775 6629 8101 9836
0845 1647 3390 4841 6632 8199 9930
0885 1654 3540 4849 6789 8305 9987
0886 1675 3707 4881 6839 8481
0951 1879 3780 5408 6860 8578
0984 1966 3908 5604 6864 8689
0991 2122 4030 5609 6877 8703
1065 2160 4089 5620 6980 8874

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 425471
2nd Prize Rs.7000/- 89350
3rd Prize Rs.3500/-
18073 44442 53784 58047 61550
67933 77505 85178 90905 95682
4th Prize Rs.200/-
1559 3799 4380 5152 7593 7863 8072
8303 8448 9358
5th Prize Rs.100/-
1715 3920 4059 4227 4558 4966 5701
7860 9386 9431
6th Prize Rs.50/-
0192 1818 2808 4789 6494 7987 9065
0277 2006 2856 4837 6501 8028 9151
0324 2045 2918 4861 6532 8109 9222
0466 2053 2926 5123 6556 8120 9332
0603 2106 3270 5285 6568 8310 9457
0720 2210 3327 5443 6687 8397 9520
0807 2393 3376 5537 6712 8415 9552
1057 2446 3471 5637 6983 8446 9676
1179 2544 3495 5679 7080 8473 9773
1209 2612 3505 5801 7094 8565 9810
1312 2653 3986 6054 7127 8601
1397 2723 4013 6151 7165 8770
1481 2731 4047 6220 7358 8910
1569 2775 4127 6284 7432 8938
1589 2804 4338 6362 7796 8990

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:04/02/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 225426
2nd Prize Rs.7000/- 35220
3rd Prize Rs.3500/-
24532 38707 49505 49707 53287
61471 69857 77863 88745 90312
4th Prize Rs.200/-
0241 0564 1100 2505 2563 3318 3427
4363 6664 7843
5th Prize Rs.100/-
0511 1033 1821 2251 4092 5668 6528
7171 7438 9994
6th Prize Rs.50/-
0087 1293 3260 5161 6223 8029 9235
0147 1423 3282 5183 6230 8103 9261
0233 1444 3609 5199 6236 8109 9292
0252 1697 3659 5203 6438 8317 9328
0266 1778 3760 5228 6517 8357 9495
0322 1962 3968 5288 6537 8369 9517
0413 2135 4082 5306 6895 8466 9667
0575 2192 4139 5575 7008 8559 9781
0588 2265 4171 5745 7158 8677 9843
0646 2303 4226 5753 7416 8731 9873
0718 2576 4246 6039 7481 8817
0933 2862 4614 6092 7509 8932
1059 2939 4916 6100 7625 9003
1120 3185 4981 6149 7823 9027
1229 3192 4990 6194 7868 9066

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 151771
2nd Prize Rs.7000/- 37013
3rd Prize Rs.3500/-
16388 31505 38964 45341 53639
54701 59515 87869 90098 91888
4th Prize Rs.200/-
1048 3171 3477 3606 4093 8353 8515
8562 9304 9488
5th Prize Rs.100/-
1193 3880 5147 5450 5787 6192 6431
6980 7719 9739
6th Prize Rs.50/-
0036 1975 3524 5095 6282 7965 9404
0189 2066 3526 5226 6370 8073 9430
0264 2110 3562 5239 6381 8193 9466
0283 2210 3571 5262 6439 8273 9499
0403 2234 3635 5336 6478 8297 9510
0908 2397 3817 5499 6642 8371 9548
1093 2568 4141 5514 6682 8563 9569
1114 2619 4182 5521 7109 8592 9651
1215 2715 4195 5677 7155 8599 9883
1374 2968 4451 5708 7172 8650 9988
1429 3049 4460 5985 7201 8984
1539 3067 4658 6129 7264 9293
1542 3111 4926 6144 7265 9298
1582 3198 5034 6213 7818 9337
1857 3501 5039 6271 7949 9390

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:04/02/23

SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 728756
2nd Prize Rs.7000/- 41715
3rd Prize Rs.3500/-
17541 28262 39733 41244 52800
63601 74604 74912 85307 96121
4th Prize Rs.200/-
0563 1044 1148 1387 4137 7376 7621
7916 8344 9610
5th Prize Rs.100/-
0260 2016 2177 2242 3569 4364 5242
5280 7103 8969
6th Prize Rs.50/-
0035 2163 3935 4992 6676 7716 9113
0067 2333 3998 5142 6858 7857 9280
0228 2441 4056 5267 6863 7860 9372
0402 2488 4188 5464 6864 7900 9379
0548 2770 4207 5486 6907 7964 9590
0620 2776 4336 5540 6943 8129 9613
0906 2834 4350 5808 7030 8172 9620
1032 2841 4427 5834 7036 8601 9818
1134 2968 4478 5857 7133 8668 9894
1458 3000 4585 6003 7264 8725 9934
1704 3276 4751 6193 7347 8726
1760 3292 4783 6314 7398 8768
1816 3298 4787 6363 7401 8840
1883 3791 4807 6476 7538 8904
2159 3898 4951 6488 7639 9096

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 816948
2nd Prize Rs.7000/- 95145
3rd Prize Rs.3500/-
16605 27656 38924 49551 51834
62586 62975 73908 84800 95845
4th Prize Rs.200/-
0059 2272 3221 4684 4859 5235 6305
8326 9204 9766
5th Prize Rs.100/-
0467 0810 1187 1646 1756 2323 3513
3769 4056 9224
6th Prize Rs.50/-
0112 2239 3818 5391 6718 7941 8976
0281 2313 3857 5445 6915 7969 9054
0402 2475 3952 5565 6947 7979 9228
0559 2490 4074 5568 7012 7986 9355
0719 2541 4223 5807 7311 8002 9362
1023 2622 4289 5831 7355 8037 9462
1193 2763 4304 5938 7389 8117 9483
1299 3008 4456 6004 7468 8174 9573
1531 3182 4469 6036 7494 8282 9597
1842 3189 4677 6386 7568 8322 9728
1872 3554 5087 6422 7696 8376
1996 3606 5104 6637 7745 8501
2024 3609 5263 6641 7746 8558
2120 3691 5276 6669 7829 8839
2123 3790 5354 6683 7901 8911

# వాణీజయరాం కన్నుమూత

>> భోజపురి, ఒరియా వంటి 14 భాషల్లో వెయ్యి సినిమాల్లో సుమారు 20 వేలు పైగా పాటలు పాడారు. కెవి మహదేవన్, ఎంఎస్ విశ్వనాథన్, ఇళయరాజా, పెండ్యాల, చక్రవర్తి, సాలూరి రాజేశ్వరరావు సంగీతంలో ఎక్కువగా పాటలు పాడారు. కళాతపస్వి విశ్వనాథ్ మరణం నుంచి కోలుకోక ముందే వాణీ జయరాం మృతి చెందడం తీరని విషాదాన్ని నింపింది. తమిళనాడులోని వేలూరులో 1945 నవంబర్ 30 వాణీ జయరాం జన్మించారు. ఆరుగురు అక్కాచెల్లెళ్లలో ఆమె ఐదవ సంతానం. ఆమె అసలు పేరు కలైవాణి. రంగరామానుజ అయ్యంగార్, కదలూరు శ్రీనివాస అయ్యంగార్, టిఆర్ బాలసుబ్రమణియన్, త్రివేండం ఆర్ ఎస్ మణి వంటి ప్రముఖుల వద్ద శాస్త్రీయ సంగీతంలో శిక్షణ తీసుకున్న ఆమె 1971లో గాయనిగా సినీరంగ ప్రవేశం చేశారు. కర్ణాటక సంగీతాన్ని ఆమె ఔపోసన పట్టారు. ముత్తుస్వామి, దీక్షితార్ కీర్తనలను ఆమె ఎక్కువగా ఆలపించేవారు. 8వ సంవత్సరంలోనే సంగీత కచేరీని నిర్వహించి సభికుల ప్రశంసలను పొందారు. ముంబయిలో కచేరీ చేస్తున్న సమయంలో సంగీత దర్శకుడు వసంత్‌దేశాయ్ ఆమె స్వరం పట్ల ముగ్ధులయ్యారు. ఆమెను గుల్జార్‌కు పరిచయం చేయడంతో గుడ్డీ చిత్రంలో బోలే రే పపీ హరా... అనే పాటను పాడించారు. అప్పట్లో ఈ పాట సూపర్ హిట్ అయ్యింది. దానికి తాన్‌సేన్‌తో పాటు మరో నాలుగు అవార్డులు వచ్చాయి. ఇలా మొదటి పాటకే ఏకంగా 5 అవార్డులు గెలుచుకున్న ఘనత ఆమెకు దక్కింది. తొలిసారిగా తెలుగులో అభిమానవంతుడు అనే చిత్రంలో ఎప్పటివలె కాదురా స్వామి అనేపాటను ఎస్.పి. కోదండపాణి పరిచయం చేయించారు. కె.బాలచందర్ తీసిన అపూర్వ రాగంగల్ చిత్ర పాటలు వాణీజయ రాంకు మరింత గుర్తింపు తీసుకువచ్చాయి. స్వాతికిరణం చిత్రంలో ఆమె 8 పాటలు పాడారు. జయరాంను పెళ్లి చేసుకున్న తరువాత ఆమె వాణీజయరాంగా ప్రసిద్ధికెక్కారు. పిల్లలు లేకపోయినా సంగీతమే ఆ లోటును తీర్చిందని ఆమె చెప్పేవారు. సంగీతాన్ని ఆమె అంతగా అభిమానించేవారు. ఆమె భర్త జయరాం 2018లో మృతి చెందారు. భక్తి సంగీత ప్రధానమైన పాట అనగానే వాణీ జయరాం గుర్తుకు వచ్చేవారు.

**అనుమానాస్పద మృతి**

వాణీ జయరాం మృతిపై అనుమానాలు వ్యక్తం కావడం, ఆమె నుదురు, ముఖంపై గాయాలు ఉండటంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. తొలుత ఆమె జారిపడి మృతి చెందారని భావించారు. అయితే శరీరంపై గాయాలు ఉండటంతో అనుమానాలు చెలరేగాయి. కిందపడటం వల్ల గాయాలు అయ్యాయా లేక ఎవరైనా గాయపరిచారా అన్న అంశం పోలీసుల దర్యాప్తులో తేలనుంది. చెన్నయ్ నుంగ బాకంలోని ఆమె నివాసానికి ఎప్పటిలా పనిమనిషి వచ్చే సరికి తలుపులు వేసి ఉన్నాయి. ఎంతకొట్టినా వాణీజయరాం తలుపులు తీయకపోవడంతో ఫోన్ చేసింది. ఫోన్‌కాల్ కూడా లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు తలుపులు బద్దలు కొట్టి లోనికి ప్రవేశించారు. అప్పటికే ఆమె స్పృహ కోల్పోయి పడిఉండటాన్ని గమనించారు. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా చనిపోయినట్టు వైద్యులు ధృవీకరించారు. పనిమనిషి చెప్పిన వివరాల మేరకు అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాది కుటుంబ పాలనే

>> ఎక్కడకు పోయిందోకాని తాము మేడిన్ తెలంగాణ చేస్తున్నామన్నారు. ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు. మిషన్ భగీరథతో తెలంగాణ ఆదర్శవంతంగా కన్పిస్తున్నా తుడిచివాదని, దీనికి 19 వేల కోట్ల రూపాయలు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫార్సు చేసినా ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. నరేగా నిధులు 1,100 కోట్ల రూపాయలను కేంద్రం తొక్కిపెట్టిందని తెలిపారు. విభజన హామీలు నెరవేర్చలేదని, సింగరేణిని ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం చేస్తోందని, కనీసం 4 గనులు కేటాయించాలని కోరినా ఇవ్వలేదని ఆరోపించారు. పగబట్టినట్లు కేంద్రం తెలంగాణ గొంతు నులుమతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ, జాతి నిర్మాణంలో తెలంగాణ భాగం కావడం గర్వకారణమన్నారు. ఆకలితోనైనా భరిస్తాం కాని, ఆత్మాభిమానాన్ని వదులుకోబోమని తేల్చిచెప్పారు. ఎవరికి, ఎందుకు మోదీ దేవుడని నిలదీశారు. ముడి చమురు ధర పెరగక పోయినా, మోదీ చమురు ధర పెంచిందని, 30 లక్షల కోట్ల రూపాయలు ప్రజల నుండి ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఆక్షంతరం వ్యక్తం చేశారు. గుజరాత్‌కు ఒక నీతి, తెలంగాణకు మరొక నీతిని, ఈ వివక్షత మంచిది కాదన్నారు. కేంద్రానివన్నీ ఉత్తుత్తి మాటలు, బోగస్ నినాదాలేనని మండిపడ్డారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎవరి ఏమయ్యాయని ప్రశ్నించారు. మోదీ నిర్వహిస్తున్న మంకీ బాత్ కాదని ఆది సోదీ బాత్ అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకోవడం అమృతకాలమే అవుతుందని ఎద్దేవా చేశారు. శ్రీలంక విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి మోదీ పైరవీ చేసిన తీరే బాహ్యాంగా ప్రచారించాదని ఆరోపించారు. డబుల్ ఇంజన్ కాదని, తుపడి డబుల్ ఇంపాక్ట్ అని, దేశానికి కెసిఆర్ లాంటినాయకుడు కావాలని పేర్కొన్నారు. దేశంలో కిసాన్ సర్కార్ రావాలని, కెసిఆర్ లాంటి ప్రతిభావంతమైన నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు.



శనివారం జార్ఖండ్‌లోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# వచ్చే ఎన్నికల్లో 50 సీట్లలో పోటీ

>> తీసుకుంటామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎంఐఎం 50 స్థానాల్లో పోటీ చేస్తుందని,ఈ అంశంపై పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసితో చర్చిస్తామని చెప్పారు. అందులో కనీసం 15 మంది ఎమ్మెల్యేలు ఎన్నికయ్యేలా చూస్తామని, ఏడుగురితో కాకుండా 15 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో అడుగు పెడతామని పేర్కొన్నారు. ఈసారి ఎక్కువ మంది ఎమ్మెల్యేలను గెలుచుకుని బిఆర్ఎస్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.అంతకు ముందు గవర్నర్‌కు దన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంలో అక్బరుద్దిన్ ప్రభుత్వతీరుపై మండిపడ్డారు. హామీలు ఇస్తారు...అమలు చేయరు...సిఎం,మంత్రులు మమ్మల్ని కలవరు కనీసం మీరు చెప్రాసిని చూపిస్తే వారినైనా కలుస్తామని ఎంఐఎంఎల్పీ నేత అక్బరుద్దిన్ ఓవైసి తీవ్రంగావ్యాఖ్యానించారు. చాలా ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. ఏ ఒక్కటి పూర్తికావడం లేదని ఆరోపించారు. జిహెచ్ఎంసీ పరిధిలో 9వేల డబుల్ బెడ్ రూం కట్టి ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అసలు ఆ హామీ ఎప్పుడు నెరవేరుతుందని ప్రశ్నించారు. పాతబస్తీలో మెట్రో విస్తరణ సంగతేమిటి? నూతన ఉస్మానియా ఆసుపత్రి పరిస్థితి ఏంటీ? అని ప్రశ్నించారు. చార్మినార్ పాదాచారుల ప్రాజెక్టు ఇన్నేళ్లుగా జరుగుతుంటే ప్రజలకు ఏం చెప్పాలి? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాతబస్తీని ఇస్తాంబుల్‌గా మారుస్తామన్న హామీని ఆయన గుర్తు చేశారు. రెండో భాషగా ఉర్దూకు కూడా అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. గవర్నర్ ప్రసంగంలో చెప్పిన వాటికి..రాష్ట్రంలో జరుగుతున్న దానికి సంబంధంలేదని ఆయన వాదించారు. బిఏసీలో ఇష్టారీతిలో నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాలు తక్కువ రోజులు జరుగుతున్నాయని,నాలుగున్నరేళ్లలో కేవలం 64 రోజుల పాటు మాత్రమే సభ జరిగిందని ఆరోపించారు. ఇంత తక్కువ రోజులు బడ్జెట్ సమావేశాలు జరగడం చరిత్రలోనే మొదటిసారి అని వాదించారు. సభలో చర్చ సందర్భంగా సభా నాయకుడు కెసిఆర్ కనిపించడం లేదు, మంత్రులు, ఎమ్మెల్యేలు సభలో కనిపించడం లేదు, టీవి చర్చలకు వెళ్లే బిఆర్ఎస్ నేతలకు సభకు వచ్చే తీరిక లేదా అంటూ అగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంతో మంత్రి కెటిఆర్ జోక్యం చేసుకుని మంత్రులు అందుబాటులో లేరు అన్నది అవాస్తవం అన్నారు. ఏడుగురు సభ్యులున్న పార్టీవారు అంతసేపు మాట్లాడితే... 105 ఎమ్మెల్యేలున్న తాము ఎంత సేపు మాట్లాడాలని ప్రశ్నించారు. సభ్యులను బట్టి పార్టీలకు సమయం కేటాయించాలని స్పీకర్‌ను కోరారు. ప్రభుత్వం తరఫున నలుగురు మంత్రులు బిఏసీకి వెళ్లారని, బిఏసికి రాకుండా అక్బరుద్దిన్ నిందించడం సరికాదని మంత్రి పేర్కొన్నారు. ఆవేశంగా గొంతు చించుకునే మాట్లాడితే ఏం రాదని, చెప్పాలనుకున్న పాయింట్ క్లుప్తంగా,పద్ధతిగా మర్యాదగా కూడా చెప్పొచ్చన్నారు. గొంతు చించుకున్నంత మాత్రాన గొప్పవాళ్లం అనుకుంటే పొరపాటేనని చెప్పారు. అసెంబ్లీ తక్కువ రోజులు అంటున్నారు కానీ, రెండేళ్ల కోవిడ్‌ను మరచిపోయారని చెప్పారు. సభా నాయకుడితో అక్బరుద్దీన్ ఓవైసికి ఏం సంబంధం అన్నారు. దీనికి అక్బరుద్దిన్ స్పందిస్తూ తాను కొత్త సభ్యుడిని కాదు, చాలా సార్లుఎమ్మెల్యే అయ్యా, టైంను ఏవిధంగా ఉపయోగించుకోవాలో మాకు తెలుసు. రాజ్యాంగబద్ధంగా చర్చ జరగాలి. గతంలో చాలా సభల్లో గంటల సేపు చర్చించాం,ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని అక్బరుద్దీన్ పేర్కొన్నారు. మీకు సహనం తక్కువవుతోందని,పొగిడితే మాత్రం ఎంత సేపైనా ఏమీ అనరని వ్యాఖ్యానించారు. ఆ వెంటనే కల్పించుకున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి.. అక్బరుద్దీన్ గవర్నర్ ప్రసంగంపై మాట్లాడితే బాగుంటుందని సూచించారు. అక్బర్‌కే సహనం తగ్గి కోపం వస్తుందని కామెంట్స్ చేశారు. ఇంతకు ముందు అక్బరుద్దీన్ బాగానే మాట్లాడేవారని, కానీ ఇప్పుడు ఆయనకు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని చెప్పారు.

## బడ్జెట్ ప్రతిపాదనలపై ఆమోదానికి నేడు కేబినెట్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి4:** ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రగతి భవన్‌లో రాష్ట్ర కేబినెట్ సమావేశం కానుంది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన ఈ కేబినెట్ భేటీ జరగనుంది. ఫిబ్రవరి 6న అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌పై కేబినెట్ చర్చించి ఆమోదం తెలుపనుంది. కేబినెట్ భేటీలో ఇతర అంశాలు కూడా చర్చించే అవకాశం ఉంది. ఈ భేటీ అనంతరం సిఎం కెసిఆర్ మహారాష్ట్రలోని నాందేడ్ సభకు బయల్దేరి వెళ్లనున్నారు.

## వారం - వర్జ్యం

5-2-2023 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తె శ్రవణం
పూర్ణిమ రా.11-11; పుష్యమి ఉ.11-46
వర్జ్యం రా.01-56 ల 03-42
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**వృషభం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. కోర్టు వ్యవహారాలు అనుకూలం.

**కర్కాటకం:** అన్ని వ్యవహారాల్లో మీదే విజయం. సాహస నిర్ణయం అమలు.

**సింహం:** ఉద్యోగులకు స్థాన చలనం. సొంతింటి స్వప్నం సాకారమవుతుంది.

**కన్య:** వృధా కాలక్షేపం చేస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**తుల:** నూతన వ్యక్తులతో పరిచయం. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**వృశ్చికం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. దేశాంతర ప్రయాణ సూచన.

**ధనుస్సు:** శత్రువులు మిత్రులవుతారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. స్వగృహ యోగం.

**మకరం:** విద్యార్థులకు శుభ యోగం. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కుంభం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. సయమమనం అవసరం.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## వాణి జయరామ్ మృతికి ఎపి గవర్నర్, సిఎంతో సహా పలువురు సంతాపం

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సీఎం జగన్‌తో సహా పలువురు సంతాపం తెలిపారు.ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సీఎం జగన్ వేర్వేరుగా విడుదల చేసిన ప్రకటనల్లో మృదు మధుర సుస్వరాల గాయని వాణి జయరామ్ పాటలజరామరంఅన్నారు.ఆమె మృతికి సంతాపంతెలిపారు.వాణి జయరామ్ జాతీయ స్థాయిలో మూడు పర్యాయాలు కేంద్ర ప్రభుత్వంజేత ఉత్తమ గాయని అవార్డు అందుకున్నా రు.విపక్ష నేత చంద్రబాబు, జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ తదితరులు వాణిజయరామ్ మృతికి విచారం వ్యక్తం చేసారు.

## కొత్త న్యాయమూర్తులు

>> హైకోర్టులోపనిచేస్తున్న జస్టిస్ మనోజ్‌మిశ్రానుకూడా సుప్రీంకోర్టున్యాయమూర్తులుగా నియమించాలని కొల్లీజియం సిఫారసులు చేసింది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలోని అత్యున్నతస్థాయి నిర్ణాయక వ్యవస్థ కొల్లీజియం ఈ పేర్లను సిఫారసుచేసింది. గత ఏడాది డిసెంబరు1 3వ తేదీనే ఈ పేర్లనుపంపించింది. ఈ ఐదుగురుబాధ్యతలను స్వీకరిస్తే సుప్రీంకోర్టులోప్రస్తుత న్యాయమూర్తుల సంఖ్య 32కి పెరుగుతుంది. వాస్తవానికి మొత్తం 34 మంది న్యాయమూర్తులుండాలి. ప్రస్తుతం 27 మందిమాత్రమే ఉన్నారు. న్యాయమూర్తుల నియామకంలో జరుగుతున్న జాప్యంపై దాఖలయిన పిటిషన్‌ను శనివారం సుప్రీం విచారణచేసింది. ప్రభుత్వం ఇందుకు సంబంధించి ఐదుగురు న్యాయమూర్తులకు పదోన్నతి కల్పిస్తున్నట్లు న్యాయస్థానానికి తెలిపింది. వీరిని కొల్లీజియం సిఫారసు చేసిందని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి వెల్లడించారు. జస్టిస్ ఎస్‌కెకౌల్, ఎఎస్ ఓకాల ఆధ్వర్యంలోని బెంచ్ ఈ పిటిషన్‌ను విచారణచేస్తోంది.

# రేపే బడ్జెట్

>> కల్వకుంట్ల తారక రామారావు ప్రభుత్వం తరఫున సమాధానం ఇచ్చారు. ఇదిలా ఉండగా, అసెంబ్లీలో సభానాయకుడు హోదాలో బిఏసీ సమావేశ నిర్ణయాలను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేరుతో బులిటెన్ ప్రతులను సభలో సభ్యులకు అందజేశారు. ఈ నెల 6వ తేదీన ఉదయం రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. 7వ తేదీన సభ నిర్వహణకు సెలవు ప్రకటించారు. 8వ తేదీన బడ్జెట్‌పై సాధారణ చర్చ జరగనుందని, వాటికి ప్రభుత్వం సమాధానం ఇస్తుందని పేర్కొన్నారు. 9,10,11, తేదీల్లో బడ్జెట్ పద్దులపై చర్చ జరుగనుందని పేర్కొన్నారు. 12న ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ జరగనున్నట్లు కెసిఆర్ సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. ఇంకా ఏమైనా అంశాలు మిగిలి ఉంటే బీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు సిఎం వెల్లడించారు.



హైదరాబాద్‌లో శనివారం బిజెపి సెంట్రల్ జిల్లా కార్యనిర్వాహక సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

# బిజెపిని కిందిస్థాయి నుంచి బలోపేతం చేయాలి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** బిజెపిని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషిచేయాలని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం వెంగళరావునగర్‌లోని మధురానగర్ సాగి రామకృష్ణమరాజు కమ్యూనిటి హాల్‌లో జరిగిన హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యనిర్వాహక సమావేశంలో సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఖైరతాబాద్ నాంపల్లి, అంబర్‌పేట్, నియోజకవర్గాలకు చెందిన అన్ని డివిజన్‌ల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి కిషన్‌రెడ్డి వారికి పార్టీ కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి ఇంటింటికి ప్రచారం చేయాలని సూచించారు. అదేవిధంగా ఈనెల 21 నుంచి 23వరకు కేలో తెలంగాణ జితో తెలంగాణ పేరుతో అన్ని రకాల యువమోర్చ, మహిళా మోర్చలకు క్రీడా పోటీలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా జర్నలిష్టులకు కూడా క్రీడా పోటీలో ఏర్పాటుచేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సెంట్రల్ జిల్లా ఇన్‌చార్జ్ గోలీ మధుసూదన్‌రావు, పార్లమెంటరీ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, హైదరాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు వెంకటరెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు లంకల దీపక్‌రెడ్డి, జూబ్లీహిల్స్ కన్వీనర్ కుంబాల గంగరాజు, జాతీయ మహిళా మోర్చ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ పద్మ వీరపనేని, ప్రేమ్‌కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిది కొలన్ సత్యనారాయణ, డివిజన్ బిజెపి అధ్యక్షులు నందికాశీ విజయ్‌కుమార్, సతీష్, పులిరామ్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# మొద్దులగూడెంలో ప్రమాదం.. ఇద్దరు మృతి

### మరో 15 మంది కూలీలకు తీవ్రగాయాలు

**ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం బయ్యక్కపేట క్రాస్ వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ఇద్దురు మృతి చెందగా, 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలలోకి వెళితే.., గోవిందరావుపేట మండలం మొద్దుల గూడెం కు చెందిన మహిళా కూలీలు, మిర్చి తోటలో ఏరివేత పనికోసం ఆటోలో వెళ్తుండగా అదుపుతప్పి రోడ్డు ప్రక్కనే ఉన్న కరంటు స్తంభానికి ఢీ కొని బోల్తా పడింది. ఈ సంఘటనలో బానోతు జ్యోతి (40), ఎల్లబోయిన సునీత (30) మృతి చెందారు. గాయపడిన కూలీలను చికిత్స నిమిత్తం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన నలుగురు కూలీలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన కూలీలకు ఏరియా ఆసుపత్రి వైద్యులు చికిత్స జరుపుతున్నారు. కాగా విషయం తెలుసుకున్న ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆసుపత్రికి వెళ్లి గాయపడిన వారిని పరామర్శించి, మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# జర్నలిస్టులకు ఇచ్చిన ఇంటి స్థలాల హామీని నిలబెట్టుకోవాలి: సభలో జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తాము ఏమైనా అంటే మాపై పోలీసులతో దాడులుచేయిస్తున్నారని, కేంద్రం ఈడి దాడులు చేస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆరోపించారు. శనివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై ఆయన మాట్లాడుతూ ఏది ఏమైనా ఈడి దాడుల సాంప్రదాయం మంచిది కాదని, రాష్ట్రంలో అందరిపై దాడులు జరుగుతున్నాయని, కానీ ఒక్కరిపై దాడులు జరగడం లేదన్నారు. ఆయన ఇప్పుడు రాష్ట్రం దాటి దేశం మొత్తానికి నేత అయ్యాడన్నారు. ఈ సందర్భంగా ప్రోటం స్పీకర్ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి జోక్యం చేసుకుని ప్రైవేటు వ్యక్తులు గురించి మాట్లాడవద్దని అన్నారు. అయితే ఆయన ప్రైవేటు వ్యక్తి కాదని, ప్రభుత్వ వ్యక్తి అన్నారు. కానీ ఏ ప్రభుత్వానికో తెలియదన్నారు. ఒకప్పుడు స్టేట్ మనిషి, ఇప్పుడు సెంట్రల్ మనిషి అయ్యాడన్నారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే వివేక్ ప్రసంగం వింటే అసలు రాష్ట్రంలో సమస్యలు లేవు అన్నట్లుగా మాట్లాడారన్నారు. సభ్యులు వివేక్ మాట్లాడిన మాటలు చూస్తే తాను రాసుకొచ్చిందని మరిచిపోయానని, ప్రతిపక్ష ఎమ్మెల్యేగా చేసినవి, చేనివి చెప్పాలన్నారు. యాదాద్రి నిర్మాణం బాగుందని, హైదరాబాద్ నుంచి యాదగిరి గుట్ట వరకు మెట్రో రైల్ ఏర్పాటు చేయాలని, అలాగే సంగారెడ్డికి కూడా మెట్రోను విస్తరించాలని కోరారు. రైతు రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని, పేదవాళ్లకు 100 గజాల ఇళ్ల స్థలం ఇచ్చే జీవో మళ్లీ తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇచ్చిన ఇంటి స్థలాల హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. క్యాన్సర్ రోగుల సమస్యపై ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.

# మండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ఆమోదం

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సహకరించకపోయినా.. రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ఇబ్బంది పెడుతున్నా తెలంగాణలో అభివృద్ధి ఏమాత్రం ఆగలేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మోడీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగడుగునా ఇబ్బంది పెడుతున్నా.. రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షాలు ఇబ్బంది పెడుతున్నా.. మహోన్నత నాయకుడు కేసీఆర్ పట్టుదలతో రాష్ట్రాన్ని పురోగతి బాటలో నడిపిస్తున్నారని కవిత స్పష్టం చేశారు. శనివారం శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరగగా ఎమ్మెల్సీ కవిత కూడా చర్చలో పాల్గొని మాట్లాడారు. శుక్రవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళ సై సౌందరరాజన్ బడ్జెట్ ప్రసంగం చేశారు. శనివారం ఇటు శాసనసభలోనూ.. అలాగే శాసనమండలిలోనూ గవర్నర్ ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానంపై చర్చించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని మండలి ఛైర్మన్ ఆదేశించగా.. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టి మాట్లాడారు. అనంతరం చర్చలో టీఆర్‌ఎస్ సభ్యులు గంగాధర్ గౌడ్, రవీందర్‌రావు, కల్వకుంట్ల కవిత, ఎగ్గేమల్లేషం, వాణిదేవి, పాడి కౌశిక్ రెడ్డి, బండ ప్రకాష్ చర్చలో పాల్గొన్నారు. వారితోపాటు కాంగ్రెస్ సభ్యులు జీవన్‌రెడ్డి, ఎంఐఎం సభ్యులు జాఫ్రీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, అలుగుబెల్లి నర్సి రెడ్డి చర్చలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడులూ రాష్ట్రం సాధించిన ప్రగతిని గవర్నర్ తన ప్రసంగంలో కూలంకషంగా ..చాలా అద్భుతంగా చెప్పారని కవిత తెలిపారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం ఇంత అభివృద్ధి సాధించిందే మానవతా దృక్పథం, దార్శనికత, రాజనీతిజ్ఞత, కార్యదీక్ష కలిగిన నాయకుడు ఉన్నప్పుడు మాత్రమే సాధ్యం అవుతుందన్నారు. అటువంటి నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగుతోందన్నారు. దాదాపు 17 నుంచి 18 రాష్ట్రాలు తెలంగాణకు వచ్చి అనేక కార్యక్రమాలను అధ్యయనం చేశాయని కవిత గుర్తు చేశారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన భారీ బహిరంగ సభకు హాజరైన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ రాష్ట్రంలో అమలు చేస్తున్న కంటి వెలుగు పథకంలో స్ఫూర్తి పొంది వారి రాష్ట్రాల్లోనూ అమలు చేస్తామని ప్రకటించడం రాష్ట్రానికి, సీఎం కేసీఆర్‌కు దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2014లో తలసరి ఆదాయం రూ. 1,24,104 ఉండగా.. 2022 నాటికి అది కాస్త రూ. 3,17,118కి పెరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి రంగం అభివృద్ధికి సీఎం కేసీఆర్ చర్యలు తీసుకున్నారని చెప్పారు.

ప్రతి ఒక్కరి సమస్యను తమ సమస్యగా భావించి కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు లక్ష ప్రసవాలకు 92 మంది



## తీర్మానాన్ని ప్రవేశపెట్టిన పల్లా.. చర్చలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

## సమాధానమిచ్చిన మంత్రి కెటిఆర్

మరణించేవారని.. రాష్ట్రం ఏర్పడిన తరువాత తీసుకున్న కార్యక్రమాల మూలంగా ప్రస్తుతం అదికాస్త 43కి తగ్గిందని తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్లకు వేతనాన్ని రూ. 13,650కి పెంచారని తెలిపారు. అందులో కేంద్రం వాటా రూ. 2700 ఉండగా.. రాష్ట్రం వాటా రూ. 10,950 ఉందని వెల్లడించారు. ఆశా వర్కర్ల వేతనం రూ. 2000 ఉండేదని దానిని రూ. 9750కి పెంచినట్టు చెప్పారు. ఇందులోనూ కేంద్రం వాటా కేవలం రూ. 1200 అని పేర్కొన్నారు. ఆరోగ్య లక్ష్మి పథకం వల్ల రాష్ట్రంలో దాదాపు 3.5 లక్షల మంది గర్బిణీలకు లబ్ధి జరిగిందని చెప్పారు. విద్య కోసం 1000 గురుకులాలను ఏర్పాటు చేసినట్టు తలెఇపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకొక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసిందని కవిత వివరించారు. ఇదంతా యువత భవిష్యత్తు మన ఊరు- మన బడి కింద రూ. 7 వేల కోట్లతో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నదని మధ్యాహ్నం భోజనం వర్కర్ల వేతనాన్ని రూ. 3వేలకు పెంచిందన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు పెట్టబడులను ఆకర్షించి లక్షలాది ఉద్యోగాలను సీఎం కేసీఆర్ ప్రభుత్వం కల్పించిందని కవిత తెలిపారు. ప్రభుత్వ రంగంలో దాదాపు 2 లక్షలకుపైగా ఇచ్చామన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వారికి వేతనాలు పెంచామని, ఆర్‌టీసీ, సింగరేణి, జన్కో, ట్రాన్స్‌కో వంటి ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేసోతనందని చెప్పారు. తమ గ్రామాలను కూడా తెలంగాణలో విలీనం చేయాలంటూ పొరుగు రాష్ట్రాలు, ముఖ్యంగా మహారాష్ట్ర నుంచి సర్పంచ్‌లు డిమాండ్ చేస్తుండటం తెలంగాణకు గర్వకారణమన్నారు. తెలంగాణ అన్నపూర్ణగా మారిందని.. దాని వెనుక సీఎం కేసీఆర్ శ్రమ తీవ్రంగా ఉందని తెలిపారు. నాకు దేశం ఏం ఇచ్చిందన్న నిర్లిప్తత గతంలో కొంతమందిలో ఉండేదని.. కానీ సీఎం కేసీఆర్ వచ్చాక నాకు దేశం ఏం ఇచ్చిందన్నది కాకుండా.. దేశానికి నేనేం ఇస్తున్న అనే పంథాతో ఆలోచిస్తూ రాష్ట్రంలో సంపదను పెంచి దేశమంతటా పంచుకున్న సందర్భం ఇదన్నారు. కంటివెలుగు కార్యక్రమానిన శాసనమండలిలోనూ ఏర్పాటు చేయాలని మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అందుకు అంగీకరించారు. అందుకు సంబంధించిన ఆదేశాలను అధికారులకు జారీ చేశామని ఛైర్మన్ సభలో ప్రకటించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ప్రకటించారు.

ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు ఇస్తున్న ఈ సమయంలోనే మోడల్ స్కూల్స్, గురుకులాలు, కేజీబీవీల్లోని ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు, బదలీలు చేపట్టాలన్నారు. అలాగే కోర్టులో పెండింగ్‌లో ఉన్న భాషా పండితులు, పీఈటీల సమస్యపై కూడా నిర్ణయం తీసుకుని వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు. మరో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. భాషా పండితులు, పీఈటీల కేసుపై నిర్ణయం తీసుకుని వారికి కూడా పదోన్నతులు కల్పించాలన్నారు. నిజామాబాద్‌లోని ప్రభుత్వ ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై దాడి చేసిన వారిని శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలని సూచించారు.

## విద్యుత్ పదోన్నతుల్లో రిజర్వేషన్లపై

# జాతీయ ఎస్సీ కమిషన్ ఉత్తర్వులకు హైకోర్టు బ్రేక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించి జాతీయ ఎస్సీ కమిషన్ ఉత్తర్వులను హైకోర్టు నిలిపివేసింది. తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లలో 2009 నుండి నేరుగా నియమించబడిన ఉద్యోగుల సీనియారిటీని మెరిట్ ప్రాతిపదికన చెయ్యాలని 2001లో ట్రాన్స్‌కో ఉత్తర్వులు ఇచ్చింది. దాన్ని నిలిపివేయాలని విద్యుత్ సంస్థల్లోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జాతీయ ఎస్సీ కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కమిషన్ గత ఏడాది నవంబర్ 29న విచారించి విద్యుత్ సంస్థల్లోని జీవో నెంబర్లు 954, 62, 101, 37లపై స్టేటస్కో విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ ఉత్తర్వుల వల్ల విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న బిసి, ఒసి ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని బిసి, ఒసి ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి సంయుక్తంగా హైకోర్టులో జాతీయ ఎస్సీ కమిషన్ ఉత్తర్వులను సవాల్ చేసింది. పిటీషనర్ తరపున అడ్వకేట్ చంద్రయ్య వాదనలతో ఏకీభవించిన హైకోర్టు విచారణ అనంతరం జాతీయ ఎస్సీ కమిషన్ జారీ చేసిన ఉత్తర్వులను నిలిపివేస్తూ, గతంలో సుప్రీంకోర్టు చెప్పిన విధంగా ఉద్యోగుల సర్వీసు అంశాలపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు విచారించి ఉత్తర్వులు జారీ చేసే అధికారం లేదని చెపిపన అంశాన్ని హైకోర్టు ఉత్తర్వులోలన పేర్కొంది. విద్యుత్ సంస్థల్లో పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు సంబంధించి ఇచ్చిన పదోన్నతులను అన్నింటిని సమీక్షించాలని 2019లో హైకోర్టు విద్యుత్ సంస్థలను ఆదేశించింది. అయినప్పటికీ వాటిని అమలు చేయని కారణంగా ఒసి ఉద్యోగుల సంక్షేమ సంఘం సీఎండీలపై కోర్టు ధిక్కరణ కేసును నమోదు చేశారు. విచారించిన హైకోర్టు ఈ నెల 8వ తేదీన వివరాలను సమర్పించాలని యాజమాన్యాలను ఆదేశించింది.



# వందేభారత్ రైలుపై దాడి

**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త:** వందేభారత్ రైలుపై ఖమ్మంలో రాళ్ల దాడి జరిగినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ నెల 3న సికింద్రాబాద్ నుంచి వైజాగ్ వెళ్తుండగా ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో కొందరు దుండగులు రాళ్లు విసిరారని అధికారులు తెలిపారు. అయితే రాత్రి వేళ కావడంతో రైలు అలాగే వైజాగ్ వెళ్లిందన్నారు. అక్కడ సి12 కోచ్ విండో ఎమర్జెన్సీ గ్లాస్ మార్చామని చెప్పారు. దీంతో వైజాగ్ నుంచి ఉదయం 5.45గంటలకు సికింద్రాబాద్ బయల్దేరాల్సిన రైలు.. 3గంటలు ఆలస్యంగా బయల్దేరిందన్నారు. సీసీ ఫుటేజ్‌ల ఆధారంగా ఖమ్మం పోలీసులు దుండగులను గుర్తించే పనిలో ఉన్నారు.

# భాషా పండితులకు న్యాయం చేస్తాం

### ఎమ్మెల్సీ కవిత హామీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని భాషా పండితులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారని పండిత జేఏసీ నాయకులు తెలిపారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల సమయంలోనే తమకు కూడా పదోన్నతులు కల్పించేలా చూడాలని కోరుతూ పండిత జేఏసీ నేతలు జగదీష్, రాఘవరెడ్డి, నర్సింలు, గౌరీ శంకర్, కృష్ణమూర్తి అధ్వర్యంలో శనివారం ఉదయం ఎమ్మెల్సీ కవితను వారి ఇంటి వద్ద కలిసి వినతిపత్రం సమర్పించినట్టు నాయకులు తెలిపారు. ఎమ్మెల్సీ కవితకు భాషా పండితులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించినట్టు తెలిపారు. ప్రభుత్వం తరపున అడిషనల్ అడ్వకేట్ జనరల్ హాజరై అప్‌గ్రేడేషన్ జీవోలపై కోర్టులో ఉన్న స్టేను వెంటనే వెకేట్ చేయించాలని.. సాధ్యం కాని పక్షంలో అసెంబ్లీ సమావేశాల్లో ఆర్డినెన్స్ తీసుకువచ్చి భాషా పండితులు, పీఈటీల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు.



ఎమ్మెల్సీ కవిత స్పందిస్తూ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా సీఎం కేసీఆర్ హామీ మేరకు మేలు చేయాలనే ఉద్దేశంతో సర్వీస్ రూల్స్‌ను మార్చి జీవోలు కూడా ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. వాటి ద్వారా 10,479 పోస్టులను అప్‌గ్రేడ్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. కోర్టులో ఉన్న న్యాయపరమైన చిక్కులను తొలగించడానికి ప్రభుత్వం తరపున తగు చర్యలు తీసుకుంటున్నారని.. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి తప్పనిసరిగా న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారని పండిత జేఏసీ నేతలు తెలిపారు. భాషా పండితులకు పదోన్నతులు రావడానికి తనవంతు సహకారం అందిస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారని జేఏసీ నాయకులు చెప్పారు.

# నా కుమారుడిని ఎక్కడికి తరలించారు?

- డిజిపిని కలిసిన కెసిఆర్ అన్న కూతురు రమ్యారావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ అన్న కూతురు రమ్య రావు శనివారం నాడు డిజిపి అంజనీ కుమార్‌ను కలిశారు. డిజిపి కార్యాలయం వద్ద రెం డు రోజుల క్రితం జరిగిన ఆందోళనలో పాల్గొన్న తన కుమారుడు రితీష్ రావు ఆ తరువాత కనిపించడం లేదని, దీనిపై వెంటనే విచారించి తగిన చర్యలు తీసుకోవాల ని ఆమె డిజిపిని కోరారు. అనంతరం డిజిపి కార్యాలయం ఎదుట ఆమె మీడియాతో మాట్లాడుతూ గురువారం రాత్రి బంజారాహిల్స్ పోలీసుల మంటూ కొందరు తమ ఇంటికి వచ్చారని, తన కుమారుడు రితీష్ రావు జాడ అడిగారని, ఇంట్లో తన కుమారుడు లేడని చెప్పినా వారు వినిపించుకోలేదని తెలిపారు. తన ఇంటికి మహిళా పో లీసులు కాకుండా పురుష పోలీసులు రావడం ఏమిటనీ ఆమె ప్రశ్నించారు. తన కుమారుడి ఆచూకీ విషయంలో సిటీ పోలీసు కమిషనర్‌తో మాట్లాడి వివరాలు చెబుతా నని డిజిపి హామీ ఇచ్చారని రమ్య రావు తెలిపారు. అర్ధరాత్రి వేళ పోలీసులు తన ఇంటికి వచ్చి భయాందోళనలకు గురిచేశారని, దీనిపై పోలీసులు తనకు క్షమాపణ చె ప్పాలని ఆమె డిమాండ్ చేశారు. తన కుమారుడికి ఏమైనా జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆమె తెలిపారు. అసెంబ్లీలో అనేక మంది నేరగాళ్లకు పోలీసులు ర క్షణ కల్పిస్తున్నారని, అలాంటిది ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తన కుమారుడిని పోలీసులు ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. కాగా రమ్య రావు డిజిపి కార్యాలయ ం వద్దకు వచ్చిన సందర్భంగా అక్కడ ఎలాంటి ఆందోళనకారులు రాకుండా వుండేందుకు భానీ బందోబస్తు చేబట్టారు.

# సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునే వారికి రూ.7.50 లక్షలు ఇవ్వండి

### దుబ్బాకకు ఒక్క రూపాయి ఇవ్వలేదు:

### అసెంబ్లీలో బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణాకు న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా రావాల్సినవి, చేయాల్సిన అన్ని అంశాలలో కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని సభ్యులు రఘునందన్‌రావు అన్నారు. గవర్నర్ చేసిన బడ్జెట్ ప్రసంగంలోనూ కేంద్రాన్ని విమర్శించే విధంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోవడం ఇందుకు నిదర్శనం అన్నారు.

మెడికల్ కళాశాలలు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఇతరత్ర చాలా అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సహకరిస్తుందన్నారు. తెలంగాణ నుంచి వెళ్లేవని తిరిగి రాష్ట్రానికి రావాట్లేదని అన్నారు. కొంత మంత్రి ప్రజాప్రతి నిధులు కేంద్ర ప్రభుత్వాన్ని నిందిస్తున్నారు. దేశం అనే ఒక సమగ్ర స్వరూపాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రాధాన్యత క్రమంలో రాష్ట్రాలను ఎలా చూసుకోవాలో కేంద్రానికి తెలుసునన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి కూడా తెలుసుకుని భావిస్తున్నాను, తెలంగాణ ఒక్క మెడికల్ కళాశాల రాలేదని పదేపదే విమర్శిస్తున్నారన్నారు. దేశంలో ఉన్న ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కళాశాల తీసుకురావాలని, ఫలితంగా అన్ని ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులోకి రావాలని కేంద్రం ఒక విధానాన్ని తీసుకుని వచ్చిందన్నారు.





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడే తెలంగాణలో మెడికల్ కళాశాలలు ఉన్నందున ప్రాధాన్యత క్రమంలో ఇతర ప్రాంతాలకు కేటాయింపులు చేసిందన్నారు. అన్ని ప్రాంతాల్లో వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఇలా చేశారని సభ్యులు అర్థం చేసుకోవాలన్నారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైనప్పటి నుంచి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్‌ను జిల్లాలు, నియోజకవర్గాల వారీగా చేసిన కేటాయింపులు వివరాలను సమాచార హక్కు చట్టం కింద సేకరించానన్నారు. వాటిలో గజ్వేల్‌కు రూ.890కోట్లు, సిద్దిపేట రూ.790 కోట్లు కేటాయించారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ నుంచి దుబ్బాక నియోజకవర్గానికి మాత్రం ఒక్క రూపాయి కేటాయించాలేదన్నారు. గవర్నర్ ప్రసంగంలో రుణమాఫీపై క్లారిటీ ఇవ్వలేదన్నారు. తొమ్మిది సంవత్స రాలుగా రైతు రుణమాఫీని పూర్తిగా అమలు చేయడం లేదన్నారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పార న్నారు. జిహెచ్‌ఎంసి ఎన్నికల సమయంలో మంత్రి కెటిఆర్ ఒక అడుగు ముందకేసి భాగ్యనగరంలో యేడాదిలో లక్ష డబుల్ ఇళ్లను అందజేస్తామన్నారు. ఇప్పటికే అది జరగలేదు. 100 గజాల స్థలం ఉన్న పేదవారికి వారి స్థలంలో రూ.5లక్షలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి చేయూతనిస్తామని చెప్పారన్నారు. గడిచిన కొన్నేళ్లలో అన్నింటి ధరలు పెరిగినందున రూ.5లక్షల నుంచి రూ.7.50లక్షలకు పెంచాలని ప్రభుత్వానికి కోరుతున్నా అన్నారు. రాష్ట్రంలో ఉన్న అందరికి ఉద్యోగాలు ఇవ్వపకపోవచ్చు గానీ ప్రతి ఒక్కరికి జనవరి 2019 నుంచి నిరుద్యోగ భృతి ఇస్తామని కెటిఆర్ స్పష్టంగా పేర్కొన్నారు.

# వ్యవసాయ ఉత్పత్తుల్లో దేశంలో 3వ స్థానానికి చేరాం



- అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల మాదిరిగా కొనసాగుతోంది
- కేంద్రం వాటా తక్కువగా ఉన్న రాష్ట్రం తెలంగాణ
- శాసన మండలిలో మంత్రి కెటి రామారావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ ఉత్పత్తుల్లో దేశంలో 26వ స్థానం నుంచి 3వ స్థానానికి ఎగబాకామని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శాసనమండలిలో తెలి పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల మాదిరిగా కొనసాగు తోందన్నారు. శనివారం శాసన మండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ జరగగా.. చర్చకు మంత్రి సమాధానం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో సమీకృత, సమ్మిళిత, సమగ్రాభివృద్ధి జరుగుతోందని మంత్రి కేటీఆర్ సభలో చెప్పారు. ఇటువంటి అభివృద్ధి దేశంలో మరెక్కడా లేదన్నారు. 2013-14లో జీఎస్‌డీపీ రూ. 4.51 లక్షల కోట్లు కాగా.. అదికాస్త ఇప్పుడు రూ. 13.25 లక్షల కోట్లకు చేరిందన్నారు. తలసరి ఆదాయం 2014లో రూ. 1,12,162 ఉండగా.. ఇప్పుడు రూ. 3,17,117కి చేరిందన్నారు. దేశ జనాభాలో రాష్ట్ర జనాభా 2.5 శాతం కాగా.. జీఎస్‌డీపీ వాటాలో మాత్రం 5 శాతంగా ఉన్నామన్నారు. వ్యవసాయ ఉత్పత్తులో ఒకప్పుడు 26వస్థానంలో ఉండగా.. ఇప్పుడు 3వ స్థానానికి ఎగబాకామన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం ధాన్యం ఉత్పత్తి 2.20 కోట్ల మెట్రిక్ టన్నులుగా ఉందన్నారు. రాష్ట్రంలో 65 లక్షల మంది రైతులకు రూ. 65,000 కోట్ల రైతుబంధు ఇస్తున్నామన్నారు. రైతు బంధులో 5 ఎకరాల లోపు ఉన్నవారు 90 శాతం మంది ఉన్నారని అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా కంటి వెలుగును ప్రారంభించామని తెలిపారు. శాసనమండలిలో కూడా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. కేంద్రానికి రైతులను మోసం చేయడమే తెలుసనని అన్నారు. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి రైతుల మోటర్లకు మీటర్లు పెట్టాలని బెదిరిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో చేపట్టిన ప్రాజెక్టులపై డిస్కవరీ ఛానల్ వారు డాక్యూమెంటరీ రూపొందించారని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకుగానీ పాలమూరు ఎత్తిపోతల పథకానికి గానీ కేంద్రం జాతీయ హోదా ఇవ్వలేదని చెప్పారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా దళిత బంధు పథకాన్ని ప్రవేశ పెట్టామని ఇప్పటి వరకు 3815 మందికి రూ. 1800 కోట్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌ను దళితబంధు పథకంపై అధ్యయనం చేసి నివేదికను ఇవ్వాలని కోరినట్టు మంత్రి సభలో తెలిపారు. రాష్ట్రంలో 45 లక్షల మందికి ఆసరా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ తమ కుటుంబమేనని..వారి పాలన కోసం తమది కుటుంబ పాలనేనని మంత్రి తెలిపారు. దేశంలో 70 కోట్ల మంది బీసీలు ఉంటే వారి కోసం కేంద్ర ప్రభుత్వం కేవలం రూ. 2000 కోట్లు మాత్రమే కేటాయించిందని గుర్తు చేశారు. గాంధీని చంపిన టెర్రరిస్టు గాడ్సేను ఆరాధిస్తూ దేశాన్ని భ్రష్టుపట్టిస్తున్నారని మంత్రి కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాబలం ముందు ఏ బలం నిలబడదన్నారు. అండగా ఉండాల్సిన కేంద్రం గండంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం అంటే అదానీ, ప్రధానీగా మార్చేశారని మండిపడ్డారు. అబ్ కి బార్ కిసాన్ సర్కార్ కోసం అందరూ ప్రయత్నించాలన్నారు.

**తెలంగాణలో అన్నదాతలను కరెంటు కష్టాలు వెంటాడుతున్నాయి. ప్రస్తుతం యాసంగి సాగులో బిజీగా ఉన్నరైతులకు ఒకవైపుకరెంటు కోతలు మరోవైపు అదనపు ఆర్థికభారాలవడ్డన, ఇంకోవైపు కాలిపోతున్న పంప్‌సెట్లు, పాడవుతున్న ట్రాన్స్‌ఫార్మర్లు, వంగిపోయిన స్తంభాలు, ఊగిసలాడే కరెంటు తీగలు రైతులను సమస్యల వలయంలోకి నెట్టివేస్తున్నాయి. వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అధికారులు దాన్నిఅమలు చేయడంలేదు. రోజులో గంటల తరబడి వ్యవసాయానికి త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయకుండా కోత పెడుతుండడంతో మోటార్ బోర్ల కింద నీరందక పంటలు ఎండిపోతున్నాయి. విద్యుత్ కోతలతో రాష్ట్రంలో యాసంగి పంటల సాగుకు ముప్పువాటిల్లే పరిస్థితులు ఉత్పన్నంకావడంతో వ్యవసాయానికి కోతలు లేకుండా విద్యుత్ ఇవ్వాలనే డిమాండ్ పెరుగుతోంది. క్షేత్రస్థాయిలో సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడంతో కరెంటు కోతలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలో రైతులు పెద్దఎత్తున ధర్నాలు, రాస్తారోకో, విద్యుత్ కార్యాలయాల ముట్టడి, విద్యుత్‌శాఖ అధికారులను నిర్బంధించడం, ఆందోళనలు చేస్తున్నారు. కాగా వర్షాకాలంవస్తే విద్యుత్ తీగలతో ప్రజలు, జీవాల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. విద్యుత్ షాక్‌కు గురై ఏటా వందల సంఖ్యలో ప్రజలు, మూగజీవాలు మృత్యువాత పడుతూ వారి కుటుంబాల్లో తీవ్రవిషాదాన్ని మిగుల్చుతున్నాయి. ఇక విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. గుత్తేదారులదే ఇష్టారాజ్యం కావడంతో వారికి కాసులవర్షం కురిపిస్తోంది. సబ్‌స్టేషన్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు, స్తంభాల ఏర్పాటులో ప్రమాణాలు పాటించకపోవడం వంటి వాటితో విద్యుత్ సంస్థల కంటే రైతులకే ఆర్థిక భారంగా ఎక్కువగా తయారైంది. బోరుబావులకు కరెంటు కనెక్షన్‌ల కోసం దరఖాస్తు చేసుకుని కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా ఫలితం మాత్రం కనిపించడం లేదు.**

# అన్నదాతకు కరెంటు ఘోష

**సిహెచ్ వి వి రఘుబాబు**

రాష్ట్రంలో వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్ పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. సమర్థవంతంగా విద్యుత్‌ను సరఫరా చేయకపోవడం రైతుల పాలిట అశనిపాతమైంది. ప్రధానంగా ప్రస్తుతం యాసంగి సీజను ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో వేసవి ప్రారంభం కాకుండానే కరెంటు కోతలు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కరెంటు కోతలతో పాటు, కాల్వల ద్వారా అందక, బావులు, బోరుబావుల్లో అడుగంటిన నీటి ఊటలు వెరసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయి. పొలాలకు సరిపడా నీరు సరఫరాకాక పంటలు ఎండిపోతున్నాయి. ఈ పంటలు కాపాడుకునేందుకు అన్నదాతలు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. పంటలకు 24 గంటల పాటు కరెంటు సరఫరా చేస్తున్నట్లు ప్రకటిస్తున్నా క్షేత్రస్థాయిలో ఇష్టారాజ్యంగా కోత విధిస్తున్నారు. రాష్ట్రంలో పీక్ డిమాండ్ 17వేల మెగావాట్లు ఉన్నా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని ప్రకటించిన అధికారులు, ఇప్పుడు 12నుండి 13 వేల మెగావాట్ల డిమాండ్‌కే కోతలు పెడుతున్నారు. వివిధ జిల్లాల్లో ఎక్కడా 24 గంటల పాటు కరెంట్ సరఫరా కావడం లేదు. పలుప్రాంతాల్లో 6 నుండి 13 గంటలు, మరికొన్ని జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో పగటి పూట 5గంటలు మాత్రమే కరెంటు సరఫరా చేస్తున్నారు. రాత్రిపూట కూడా కలిపితే రోజుకు 8నుండి 10 గంటలు దాటడం లేదు. మరోపక్క విద్యుత్ అధికారులు జిల్లా, మండల వారీగా వాట్సాప్ గ్రూప్‌లు క్రియేట్ చేసి రోజూ ఏ సమయానికి, ఏ ఫీడర్‌కు కరెంటు ఇవ్వాలి, ఎప్పుడు బంద్ చేయాలి అనే సమాచారాన్ని అధికారులు మెసేజ్ చేస్తున్నారు. ఫోన్‌కు మెసేజ్ వస్తేనే కరెంట్ సరఫరా చేస్తున్నామని, సప్లయ్ బంద్ చేయాలని మెసేజ్ వస్తే బంద్ చేస్తున్నట్లు ఏఈలు, లైన్‌మెన్లు చెబుతున్నారు. దీంతో బోర్లు, పంపులు నడవక వరి, మిర్చి, మొక్కజొన్న, కూరగాయలు తదితర తోటలు ఎండిపోతున్నాయి. కరెంటు కోతలతో పంటలు ఎండిపోతున్న క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లోని రైతులు సబ్ స్టేషన్లముట్టడి, అధికారుల నిర్బంధం, రాస్తారోకో, ధర్నాలు చేస్తున్నారు. పంటలను కాపాడుకునేందుకు గత్యంతరం లేని పరిస్థితుల్లో విద్యుత్ అధికారులను నిర్బంధిస్తున్నారు. పంట చేలకు కరెంటు ఇవ్వాలని జగిత్యాల జిల్లాలో రైతులు ధర్నా, ఆందోళనలు చేశారు. పంటలకు కనీసం 8 గంటలు కూడా కరెంట్ సరఫరా చేయకపోవడంతో, కళ్లముందే పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా అంటూ ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో రైతులు అంతరాష్ట్ర రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. గద్వాల జిల్లా గట్టుమండల సబ్ స్టేషన్‌ను రైతులు ముట్టడించారు. హన్మకొండ జిల్లా ఐనవోలు సబ్ స్టేషన్ ఎదుట రైతులు ధర్నాచేశారు. కొత్తగూడెంజిల్లా ఇల్లందు మండలంలోని కొమరారం సబ్‌స్టేషన్, రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలో రైతులు విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడించారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో పంటలకు సరిపోయినంతగా కరెంటు ఇవ్వకుండా బిల్లులకు ఎలా వస్తారంటూ విద్యుత్ అధికారులను నిర్బంధించారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో వ్యవసాయానికి ఇష్టారాజ్యంగా కోతలు పెడుతున్నారని, పొలాలు ఎండిపోతూ, మరోపక్క మోటార్లు కూడా కాలిపోతున్నాయని రైతులు విద్యుత్ కార్యాలయం ముందు బైఠాయించారు. ఇక వివిధ చార్జీల పేరుతో విద్యుత్ శాఖ రైతులపై భారాలు మోపుతోంది. కస్టమర్ సర్వీస్ చార్జీల పేరుతో వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ పంపిణీ సంస్థలకు (డిస్కంలు) చెందిన అధికారులు కరెంట్ సరఫరాను కట్ చేస్తున్నారు. అంతేకాకుండా వ్యవసాయ పంప్ సెట్‌ల వివరాలను సంబంధిత రైతుల ఇంటి కనెక్షన్‌ల వివరాలతో అనుసంధానం చేస్తున్నారు. పాత బకాయిలతో సహా చెల్లించకపోతే ఇంటికి వచ్చే కరెంట్ బిల్లుకు లింక్ చేసి బలవంతంగా వసూలు చేస్తున్నారు. బావుల దగ్గరికి వెళ్లి మోటర్ల ఫ్యూజులు పీక్కుపోతున్నారు. ట్రాన్‌ఫార్మర్ల వద్దకు కరెంట్ రాకుండా సబ్ స్టేషన్ల వద్దే ఫీడర్లను బంద్ చేస్తున్నారు. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలో మొత్తం 27.13 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటికి గాను ఏడాదికి ఒక వ్యవసాయ మోటార్ పంప్ సెట్‌పై కస్టమర్ సర్వీసు చార్జీల కింద 360 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, పలుజిల్లాల్లో ఇష్టారాజ్యంగా తీసుకుంటున్నారు. ఒక చోట 500 రూపాయలు, మరో చోట 600 రూపాయలు, ఇంకొన్ని చోట్ల 700 ఇలా లెక్కా పత్రం లేకుండా కొందరు సిబ్బంది సర్వీసు చార్జీలను వసూలు చేస్తున్నారు. వీటిని చెల్లించకుంటే వాటితో పాటు, సంబంధిత ఇంటి కరెంట్‌ను కూడా నిలుపుదల చేస్తున్నారు. కాగా విద్యుత్ తీగలతో ప్రజలు, జీవాల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. విద్యుత్‌షాక్‌కు గురై ఏటావందలసంఖ్యలో ప్రజలు, మూగజీవాలు మృత్యువాత పడుతూ వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగుల్చుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 2017 నుండి 2022 మధ్య కాలంలో దాదాపు 5,800 మూగ జీవాలు విద్యుత్ ప్రమాదాల్లో చనిపోయాయి. ఒక్క కొత్తగూడెం జిల్లాలోనే 2020-21 సంవత్సరంలో జరిగిన విద్యుత్ ప్రమాదాల్లో 79పశువులు, 29మంది వ్యక్తులు మృత్యువాత పడ్డారు. ఇదే సంవత్సరంలో ఎన్పీడీసీఎల్ పరిధిలోని 5 ఉమ్మడి జిల్లాల్లో విద్యుత్ తీగలు, స్తంభాలు విరిగిపోవడం, ఎర్తింగ్‌లు సక్రమంగా లేకపోవడం తదితర కారణాలతో 175 మంది రైతులు, ఇతరులు మరణించగా, మరో 471 మూగ జీవాలు బలియ్యాయి. కరెంట్ తీగలు తెగిపోవడం, స్తంభాలు విరిగిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, ఎర్తింగ్‌లు సక్రమంగా లేకపోవడం వంటి లోపాలు ప్రతీరోజూ ఎక్కడో చోట ఏర్పడుతున్నాయి. పొలం పనులకు వెళితే విద్యుత్ స్తంభం ఎప్పుడుపడిపోతుందో, ఏ తీగలు తగిలి మృత్యువాత పడతారో తెలియని పరిస్థితి ఉంది. తక్కువ ఎత్తులో హైటెక్షన్, లోటెక్షన్ విద్యుత్ తీగలు వేలాడడం, తెగిపోవడం, స్తంభాలు వంగిపోవడం, విరిగిపోవడం, ఎర్తింగ్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం, స్తంభాలకు సపోర్టుగా ఉండే స్టే వైర్లకు కరెంటు సరఫరా కావడం, రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్లు వంటి వాటితో 70శాతానికి పైగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. స్తంభాలు నేలకొరగడానికి సిద్ధంగా ఉన్నా పట్టించుకోవడం లేదు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సరఫరా చేసే ఎల్‌టీ తీగలు చేతికి అందే ఎత్తులో ఉండడంతో పరిసర ప్రాంత రైతులు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న ఆందోళనతో బిక్కుబిక్కుమంటూ వ్యవసాయం చేస్తున్నారు. ఇక ముందస్తు చర్యలు లేకపోవడంతో హైదరాబాద్‌లో గాలివానలకు ప్రతీసారి విద్యుత్ వ్యవస్థ వణికిపోతోంది. చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలు తెగిపోవడం, స్తంభాలు విరిగిపడిపోతున్నాయి. ఇక వ్యవసాయం నిమిత్తం బోరు బావులకు కరెంటు కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే కన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నావిద్యుత్ పంపిణీ సంస్థలు వాటిని పట్టించుకోవడం లేదు. దరఖాస్తు చేసుకుని కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వస్తోంది. కాగా విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. సబ్ స్టేషన్ల నిర్వహణ, మరమ్మతు పనులు, స్తంభాల ఏర్పాటులో ప్రమాణాలు పాటించకపోవడం వంటివాటితో అటు విద్యుత్ సంస్థకు, ఇటు రైతులకు ఆర్థిక భారంగా తయారైంది. రైతు నుండి సొమ్ము కట్టించుకుంటూ విద్యుత్ స్తంభాల ఏర్పాటు, నిర్వహణలో శాస్త్రీయ ప్రమాణాలను గాలికి వదలివేస్తున్నారు. స్తంభాలు వేసే సమయంలో 4.5 అడుగుల నుండి 5 అడుగుల లోతువరకూ గుంతలు తవ్వాలనే నిబంధనలు పాటించడం లేదు. నేల స్వభావాన్ని బట్టి అవసరమైతే సిమెంట్, కంకరతో గుంతలను పటిష్టంగా చేసి వాటిని పూడ్చాల్సి ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. విద్యుత్ లైన్ల నిమిత్తం దరఖాస్తు చేసుకున్నప్పుడు అదనపు స్తంభాలు సరఫరా చేయకపోవడంతో ఉన్న వాటితోనే సరిపెట్టుతుండడంతో వాటి మధ్య దూరం పెరిగి తీగలు నేలకు వేలాడుతుండడం మామూలు అయిపోయింది. ఇష్టం వచ్చిన తీరులో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా తీగలను కూడా కిందికి వేలాడేలా వదలివేస్తున్నారు. ఫలితంగా స్వల్ప కాలంలోనే ప్రధానంగా స్తంభాలు వంగిపోవడం, తీగలు కిందికి వేలాడుతూ రైతులకు ఆర్థిక భారం పెరగడమే కాకుండా, విద్యుత్ ప్రమాదాలు జరిగి రైతుల ప్రాణాల మీదకు వస్తోంది. ప్రాణాలు కోల్పోతున్నారు. ●



# లాభం ఎంత?

కాశ్మీర్

**ఎ.వి.వి ప్రసాద్**

నడక మారింది.. నడత కూడా మారింది. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేసిన సుదీర్ఘయాత్రతో రాహుల్‌గాంధీ ఆలోచనా విధానం కూడా చాలా మారినట్లే కనిపించింది. శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి బహిరంగ సభలో ప్రసంగించడంతో గత సోమవారం (30,జనవరి)తో ఆయన తలపెట్టిన యాత్ర పూర్తయింది. గత ఐదు నెలలుగా పన్నెండు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలతో కలిపి దాదాపు 4,100 కి.మీ సుదీర్ఘంగా నడక సాగించారు. కాశ్మీర్ దాకా ఆయన వచ్చేసరికి చాలామార్పు కనిపించిందనే చెప్పాలి. అయితే ఈ యాత్రవల్ల రాహుల్ ఇమేజ్ పెరిగిందా, కాంగ్రెస్ ఇమేజ్ పెరిగిందా? అన్నది ఆలోచించవలసి ఉంది. ఆయన సమస్యల గురించి పెద్దగా పట్టించుకోరనీ, కాంగ్రెస్ ఎన్నో కష్టాలలో ఉన్నప్పటికి దానిని కాపాడే చర్యలు ఆయన తీసుకోవడంలేదనీ గట్టిగా విమర్శించే వారున్నారు. అనారోగ్యంతో ఉన్నా, శ్రీమతి సోనియా గాంధీ తీసుకొనే చొరవకూడా రాహుల్‌లో కనిపించదనే విమర్శలు కూడా ఉన్నాయి. అయితే రాహుల్ జరిపిన ఈసుదీర్ఘ పాదయాత్రతో ఆ రెండు విమర్శలకు తొలుత ఆయన సమాధానం చెప్పినట్లయింది. భారత్‌జోడో యాత్రపేరుతో తాను జరిపిన ఈ పాదయాత్ర తనకెన్నో పాఠాలునేర్పిందనీ, అనేక రాష్ట్రాలలో స్థానికప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను తాను అర్థంచేసుకోగలిగాననీ ఆయనే చెప్పడాన్ని బట్టి భవిష్యత్తులో ఆయనతీసుకొనే చర్యలకు, చేపట్టే కార్యక్రమాలకు ఇదిపునాది వేస్తుందని భావించవచ్చు. నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్, జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రిఅయిన షరూక్‌అబ్దుల్లా మరో అడుగు ముందుకువేసి రాహుల్‌ను ఆదిశంకరాచార్యతో పోల్చడంవిడ్డూరమే అయినా, దానిలో ఒకఅంశాన్ని మాత్రం ఒప్పుకోవలసి వస్తుంది..రాహుల్ నడకపై కొన్ని సంస్థలు జరిపిన సర్వేల ప్రకారం పార్టీ ఇమేజ్ కంటె రాహుల్ ఇమేజ్ ఓ30 శాతందాకా పెరిగినట్లే కనిపిస్తుంది. పార్టీఇమేజ్ తగినంతగా పెరగలేదనే ఈ సర్వే లు చెబుతున్నాయి. రాహుల్ పాదయాత్ర మధ్యప్రదేశ్ దాటి ముందుకు వచ్చేసరికి పార్టీలోని కుమ్ములాటలు బహిర్గతమయ్యాయి. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఎపివరకు అంతా సజావుగానే సాగినా, మహారాష్ట్రలో కూడా అక్కడ క్కడ అపస్వరాలు విని పించాయి. రాజస్థాన్ చేరేసరికి అవి మరింత ఎక్కువయ్యాయి. రాజేష్ పైలట్, అశోక్ గెహ్లాట్ వర్గాలపోరు ప్రభావం రాహుల్ యాత్రపై కూడా కనిపించింది. అయితే పార్టీ ఇమేజ్‌కు మరింత దెబ్బ తగలకుండా ఆయన ఆ రాష్ట్రాన్ని దాటి ముందుకు వెళ్లారు. పార్టీలో పెరిగిపోయిన అంతర్గత కలహాల ప్రభావం ఇలా మరికొన్ని రాష్ట్రాలలో కూడా కనిపించింది.



రాహుల్‌గాంధీ

తొలుత పరిష్కరించవలసిన ప్రధాన సమస్య ఇది. రాహుల్ యాత్ర జరుగుతుండగా హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ ఖాతాలోకి చేరింది. ఆ విజయంలో రాహుల్ పాత్ర ఎంతన్నది త్వరలో జరిగే మూడు రాష్ట్రాలు, తర్వాత మరోఆరురాష్ట్రాలలో జరిగే ఎన్నికల ఫలితా లనుబట్టి విశ్లేషించవలసి ఉంది. ఏపాదయాత్ర లక్ష్య మైనా, అంతిమంగా ఎన్నికల్లో గెలుపేగనుక, త్వరలో జరిగే ఎన్నికల ఫలితాలను బట్టి అంచనా వేయవలసి ఉంటుంది. రాహుల్ పార్టీని ఎంత సమైక్య పరచగలిగా రన్నదే ఈ యాత్ర నుంచి కలుగుతున్న సందేహం. ఆయన పర్యటనలో పార్టీయేతర వ్యక్తులు కనిపించి నట్లుగా, పార్టీనేతలు కనిపించలేదనే విమర్శ కూడా వినిపిస్తోంది. దానికి కారణం కూడా పార్టీలో పెరిగిన అంతర్గతకలహాలే అనిచెప్పాలి. రాహుల్‌తో పాటు ఆయా రాష్ట్రాలలో నడిచిన వారిలో కొన్నిచోట్ల సీని యర్‌నేతలు కనిపించినా, మరికొన్నిచోట్లజూనియర్ నేతలు మాత్రమే కనిపించారు. కొన్నిచోట్ల పార్టీయేతర ప్రముఖులు చేసిన హడావిడే ఎక్కువగా కనిపించింది. అయితే కాశ్మీర్‌లో మాత్రం అనూహ్యమైన ప్రజాస్పందన కనిపించింది. దానిని చూసి రాహుల్, ప్రియాంకలే ఆశ్చర్యపోయినట్లు మీడియా కథనాలు వినిపించాయి. కానీ 14రాష్ట్రాలలోను రాహుల్ వెంట నడిచిన జనాన్ని బట్టిచూస్తే, ఆయన ఇలా ప్రజల మధ్యకు రావడం, వారితో కలిసి ఆటా, పాటలో పాల్గొనడం, సాధారణ ప్రజలతో కలిసి భోజనం చేయడం చాలా మందిలో ఆసక్తినిపెంచాయి. ఒక ఆరితేరిన రాజకీయ నాయకుని తరహాలో ఆయన జనంమధ్య మెలిగారనే అభిప్రాయం చాలామంది నుంచి వ్యక్తమైంది. ఇలా రాహుల్ ఇమేజ్ గతంలో కంటె ఓ 30 శాతం దాకా పెరిగిందనీ, దానివల్ల కాంగ్రెస్‌కు మరికొన్ని సీట్లు లభించినా, అధికారంలోకి రావడానికి ఈ ప్రయత్నం చాలదనీ విశ్లేషకుల నుంచి వినిపిస్తోంది. గత రెండు సాధారణ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అతి తక్కువ సీట్లు మాత్రమే పొందగలిగింది. 2014లో కేవలం 44సీట్లు మాత్రమేరాగా, 2019లో 52వరకెపెరిగాయి. ఈ పాదయాత్రవల్ల పార్టీ ఇమేజ్ బాగా పెరిగి ఉంటే సీట్ల సంఖ్య 100 వరకు వెళ్లేదనీ, కానీ ఆ పరిస్థితి కనిపించడం లేదనీ విశ్లేషకులు అంటున్నారు. పార్టీలోని అంతర్గత కుమ్ములాటలను నివారించడానికి రాహుల్ దృష్టిని కేంద్రీకరిస్తే తప్ప సీట్లుపెరిగే అవకాశం తక్కువ. పార్టీ నుంచి సీనియర్ నేతలు పెద్ద సంఖ్యలోనే జారిపోయారు. బిజెపి ఆకర్షణ వారిపై చాలా ఎక్కువే పనిచేస్తోంది. అందుకే కాంగ్రెస్‌కు సీట్లు పెరగాలంటే జనం మధ్య తిరగడంతోపాటు, పార్టీలో కమ్ములాటలను తగ్గించడానికి రాహుల్ ఎక్కువ కృషి చేయవలసి ఉంటుంది. ప్రతిపక్ష ఐక్యతకు రాహుల్ చేసిన యత్నాలు కూడా పెద్దగా ఫలించినట్లు లేదు. మొత్తం మీద రాహుల్ మొదటిసారి జరిపిన ఈ సుదీర్ఘ పాదయాత్ర ఆయన ఇమేజ్‌ను పెంచిందిగానీ, పార్టీ ఇమేజ్‌ను తగినంత పెంచలేకపోయిందనే అభిప్రాయమే వినిపిస్తోంది. పార్టీ ఇమేజ్ పెంచాలంటే రాహుల్ మరింత వ్యూహాత్మకంగా ముందుకు కదలవలసి ఉంది. ●

# 'సెంచరీ' దేశ్ ప్రధానికి ముందున్న సవాళ్లు!

బ్రిటన్

**గన్ని మోహన్**

ప్రపంచదేశాలను ఒకప్పుడు ఏలిన సామ్రాజ్యం ఇపుడు సంస్కరణల బాటపట్టి అంతర్గతంగా రాజకీయ అస్థిరతతో కొట్టుమిట్టాడు తోంది. ఆర్థికరంగ నిపుణుడు, మేధో సంపత్తి పుష్కలంగా ఉన్న వ్యక్తిని ఎన్నుకున్న బ్రిటన్‌లో ఇపుడు వేతనాలు చెల్లింపులు, తమకు బకాయిలు చెల్లించాలంటూ రోడ్డెక్కేపరిస్థితి తలెత్తింది. ఒకప్పుడు వలస రాజుల పేరిట బ్రిటన్ రాజరిక పాలకులు దేశాలకు దేశాలే ఏలిన వ్యవస్థలను కలిగి ఉన్నారు. ప్రపంచంలోని మూడొంతుల భాగాన్ని తమ గుప్పెట్లో సంధించుకుని పాలన సాగించిన ఘనత బ్రిటన్ రాజరిక వ్యవస్థకు ఉంది. ఎప్పుడయితే యూరోపియన్ కూటమి నుంచి వేరుపడి స్వతంత్ర దేశంగా భాసిల్లాలని బ్రిటన్ భావించిందో అప్పటినుంచి ఆ దేశంలో అంతర్గత సంక్షోభం మొదలయింది. డేవిడ్ కామెరూన్ ఆపై థెరిస్సా మే, ఆ తర్వాత బోరిస్‌జాన్సన్ వెనువెంటనే లిజ్‌ట్రస్ ఇపుడు భారతీయ మూలాలున్న రిషిసునక్‌లు ఇలా వరుసవెంబడి పాలన పగ్గాలు చేపట్టారు. బ్రిటన్ ఆర్థిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంతోపాటు దేశంలో కొన్ని సంస్కరణల ద్వారా పన్నులు తగ్గిస్తామని, పన్నుల్లో కోతలు విధిస్తామని చెప్పిన గత ప్రధాని లిజ్‌ట్రస్‌పట్ల పాలకపక్ష పార్టీ కన్సర్వేటివ్‌ల్లోనే అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడ్డాయి. ఫలితంగా ఆమె తనంతతానుగానే రాజీనామా సమర్పించి ప్రధాని పదవిని వదులుకుంది. అసలు ప్రధాని ఎన్నికకు సుదీర్ఘ విధివిధానాలున్న బ్రిటన్‌లో ఇపుడు రాజకీయ అస్థిరతతోపాటు ఆర్థిక అస్థిరత కూడా చోటుచేసుకుంది. బ్రిటన్ కరెన్సీ పౌండ్ గణనీయంగా తగ్గుతున్నది. ఉక్రెయిన్ మద్దతుగా ప్రకటించిన తర్వాత బ్రిటన్ ఆర్థిక పరిస్థితి కొంతమేర బీటలు వారినట్లే భావించాలి. యూరోపియన్ కూటమి దేశాల్లో యుద్ధవాతావరణం, పౌండ్ విలువలు పడిపోవడం, ఎన్నికల్లో పార్టీ ఓటమి, ఆర్థిక సంక్షోభం వంటి సవాళ్లు ఉన్నా ప్రధాని పదవిని చేపట్టిన రిషిసునక్ దేశానికి సేవచేయడమే నాధర్మం అంటూ చెప్పుకొచ్చారు. అంతేకాకుండా పాలనా పగ్గాలు చేపట్టి వందరోజులు పూర్తిచేసుకున్న ఆయన ఇపుడు బ్రిటన్ ఆర్థికవ్యవస్థలోను, పాలనాపరంగాను సంస్కరణలవైపే మొగ్గుచూపిస్తున్నారు. బ్రెగ్జిట్ అనంతరం ఇపుడు బ్రిటన్‌కు సొంత పారిశ్రామిక విధానంతోపాటు పెట్టుబడుల సమీకరణ కూడా అవసరం. అలాగే ప్రత్యేకించి ఐరోపా కూటమితో ఉన్న సంబంధాలను కూడా పునరుద్ధరించుకోవాలి. గత వైభవాలు ఇప్పటికీ కొనసాగుతాయన్నది రిషిసునక్‌కు సందేహమే. అయినా కూడా ప్రధానిగా తన విద్యుక్త ధర్మం పాటించాల్సి ఉంది. ప్రధాని అంటేనే ఇపుడున్న పరిస్థితుల్లో పీడకల ఉద్యోగం అయినా కూడా తాను ఒక వైవిధ్యంతో పనిచేసి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చగలనన్న నమ్మకం నాకుందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం కన్సర్వేటివ్ పార్టీలోని ఇద్దరు అగ్రనేతల పన్నుల వ్యవహారాలపై వివాదాలు చెలరేగుతున్న సమయంలో




రిషిసునక్

రిషిసునక్ వైఖరికి ప్రాధాన్యత ఏర్పడింది. తన పన్ను వివరాలను వెల్లడించడానికి, తన ఆర్థిక వివరాలను పారదర్శకంగా ఉంచుతానని ఆయన స్పష్టం చేస్తూ ఇతర ఎంపిలను కూడా అదేతరహాలో వెళ్లాలన్న సంకేతాలిచ్చారు. దీనితో ఇపుడు కన్సర్వేటివ్ ఎంపిల్లో కొందరికి ఈ విధానం సుతరామూ ఇష్టంలేదు. గత ఏడాది అక్టోబరు 25న ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రిషిసునక్ వచ్చే ఏడాదికి ప్రధానంగా ఐదు లక్ష్యాలే తనముందున్నాయని ప్రకటించారు. ద్రవ్యోల్బణం కట్టడి, ఆర్థికరంగం వృద్ధి, రుణభారం తగ్గింపు, జాతీయ ఆరోగ్యసేవల నిరీక్షణ జాబితాను తగ్గించడం, అక్రమ వలసల నిరోధం వంటి అంశాలు వీటిలో ఉన్నాయి. అంతేకాకుండా బ్రిటన్‌లో ఉపాధి కల్పన పెంపు, విదేశీయులకు విద్యావకాశాలకు వీసాలను పెంచడం వంటి వాటితో రాబడులను పెంచుకోవడం కూడా ఆయన ముందున్న కర్తవ్యంగా నిలిచింది. బ్రిటన్ పార్లమెంటు హౌస్‌ఆఫ్ కామన్స్‌కు ఎంపిగా ఎన్నికైన సునక్ భగవద్గీతపై ప్రమాణం చేసారు. తనకు హిందూత్వంపై ఎంతో నమ్మకం ఉందని అన్నారు. ప్రజల్లో పారదర్శకతను పెంచేందుకు ముందు తానే పాటిస్తానని చెప్పారు. ముందు ఆరోగ్యరంగంలో పనిచేసే నర్సులకు జీతాలు పెంచాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా బ్రిటన్ కార్మికరంగం కూడా ఇపుడు రోడ్లపైకి వస్తోంది. తమకు జీతాలు పెంచాలని కొందరు, తమకు వేతనాలు చెల్లించడం లేదని మరికొంద రు రోడ్డెక్కారు. ఇలాంటి పరిస్థితులు సర్వసాధారణమే అయినప్పటికీ బ్రిటన్ ప్రజలకు ఎంతో సున్నితమైన అంశాలు. ప్రతిసారి బడ్జెట్‌లో ప్రజలకు ఏమేమి మౌలికసదుపాయాలు కల్పించారన్నదే అందరూ ఆసక్తితో చూస్తుంటారు. కరోనా సమయంలో ఆనాటి ఆర్థిక మంత్రిగా అమలుచేసిన ప్యాకేజీలు, ప్రోత్సాహకాలు, సబ్సిడీలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. బ్రిటన్ వ్యవస్థలో అతిస్వల్ప కాలం అంటే కేవలం 45 రోజులు మాత్రమే పని చేసిన లిజ్‌ట్రస్ స్థానంలో అటు పార్టీ ఎంపిలు, ఇటు పౌరులు కూడా రిషిసునక్ అయితేనే సమంజసంగా ఉంటుందని భావించారు. ఎలాంటి పోటీలు ఎదురైనా కూడా కన్సర్వేటివ్ పార్టీ ఎంపిలు సమావేశంలో రిషిసునక్‌కే మొగ్గుచూపించారు. అంతేకాకుండా పార్టీపరంగా కూడా సుమారు మూడులక్షలకుపైగా ఉన్న కేడర్ రిషిసునక్ వైపే మొగ్గుచూపించింది. ఇపుడున్న విపత్కర పరిస్థితుల్లో రిషిసునక్ అమలు చేసే విధానాలే కీలకం కానున్నాయి. బ్రెగ్జిట్ అనంతర వ్యవస్థను పరిరక్షించుకోవడంతోపాటు పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించి మళ్లీ ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా భాసిల్లాలంటే ఇపుడు ప్రధాని పదవిలో కొనసాగుతున్న భారతీయ మూలాలున్న ఆర్థిక మేధావి ముందడుగులే కీలకం అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ●

# పెరుగుతున్న ఆర్థిక అసమానతలు.. తరుగుతున్న జీవన ప్రమాణాలు

**సుంకవల్లి సత్తిరాజు**

ప్రపంచంలో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇది ఏ ఒక్క దేశానికో పరిమితం కాలేదు. అగ్రరాజ్యాల్లో కూడా ఇదేధోరణి కొనసాగుతున్నది. కొవిడ్ తర్వాత అనేక దేశాలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసింది. పేద, మధ్య తరగతి ప్రజలు చాలా దారుణమైన ఆర్థిక ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తితగ్గిపోయింది. ద్రవ్యోల్బణం తీవ్రస్థాయికి చేరుకుంటున్నది. అనేక దేశాలు ఆహారసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. అప్పులుపుట్టక కొన్నిదేశాలు అగచాట్లు పడుతున్నాయి. ఐ.ఎమ్.ఎఫ్ లాంటి సంస్థల చెంత దాసోహమంటున్నాయి. ఇంతటి తీవ్రమైన ఆర్థికసంక్షోభ సమయంలో ప్రజలంతా దిక్కుతోచని స్థితిలో గుప్పెడు మెతుకుల కోసం నానాఅగచాట్లు పడుతుంటే ప్రపంచంలో కుబేరుల సంఖ్యమాత్రం పెరిగిపోతున్నది. ఇది ఎలాసాధ్యమో అర్థంకావడం లేదు. తమ తెలివి తేటలే తమ వ్యాపారానికి పెట్టుబడిగా అభివర్ణించుకునే అతికొద్ది మంది స్వయం ప్రకటిత మేధావులు 800కోట్ల జనాభాను, విద్యాధికుల మేధా సంపత్తిని, యువశక్తిని ప్రశ్నార్థకం చేస్తున్నారు. ప్రపంచంలోని సంపదంతా కేవలం అతి కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కావడం రాబోవు విపత్కర పరిస్థితులను తేటతెల్లంచేస్తున్నది. 2020వ సంవత్సరం నుండి ఇప్పటివరకు పెరిగిన అదనపు సంపద 42 ట్రిలియన్ల డాలర్లకుపైగా ఉంది. ఈ సంపదంతా కేవలం ఒక్క శాతం మంది చేతిలో కేంద్రీకరించబడింది. ప్రపంచంలోని కుబేరులు చెల్లించే స్వల్పశాతం పన్నులతో దాదాపు200కోట్ల మంది ప్రజల పేదరికాన్ని పారద్రోలవచ్చని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడిస్తున్నది. 99 శాతం ప్రజల వద్ద ఉండవలసిన సంపదకేవలం ఒక శాతం కుబేరుల గుప్పెట్లో ఉండడం అత్యంత అమానుషత్వం. భారతదేశంలో కూడా ఇలాంటి పరిస్థితులే కానవస్తున్నాయి. వీటిని సరిదిద్ది ప్రజలను ఆర్థిక అసమానతల నుండి కాపాడాలి. భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించి ఏడున్నర దశాబ్దాలు గడిచినా ఇంకా వర్ధమాన దేశంగానే పరిగణించబడుతున్నది. దేశంలో కుబేరుల సంఖ్య పెరుగుతున్నది. త్వరలో వీరి సంఖ్య 200లకు చేరుకునే అవకాశంఉంది. 140కోట్ల జనాభాకు సరిపడా సంపదలో అత్యధిక భాగం కేవలం ఒక్కశాతం మంది కుబేరుల భోషాణాల్లో మూలుగుతున్నది. భారతదేశంలో ట్రిలియన్ల కొద్దీసంపద పోగేసుకున్న కుబేరులు దేశానికి ఒరగబెడుతున్నదేమిటి?దేశ అభివృద్ధిలో వీరి భాగస్వామ్యమెంత? వీరుప్రభుత్వానికి కడుతున్న పన్నులు మూడుశాతానికి మించలేవు. మూడొంతుల జనాభా పేదరికంలోకి జారిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. కేంద్రప్రభుత్వానికి లభిస్తున్న పన్నుల్లో సగానికిపైగా పేదలు, మధ్య, దిగువ మధ్యతరగతి ప్రజలే భరిస్తున్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడల్లా పేదలే వివిధ రూపాల్లో అత్యధికంగా పన్నులు కడుతున్నారు. ప్రభుత్వాలు తమ తప్పిదాలతో ఆర్థికంగా దివాలా తీస్తే దానికి మూల్యం సామాన్య ప్రజలు చెల్లించవలసి వస్తున్నది. ప్రపంచంలో అత్యంత ధనికుల జాబితాలో మూడవస్థానం సంపాదించిన అదానిపై నిజాయితీగా పన్నులు వసూలు చేస్తే లక్షన్నర నుండి రెండు లక్షల కోట్ల సంపద సేకరించవచ్చునని తాజా నివేదికలు సూచిస్తున్నాయి. ఎల్.ఐ.సి వంటి ప్రభుత్వరంగ సంస్థలు కూడా అదానీ గ్రూపులో పెట్టుబడులు పెట్టిన సంగతి విదితమే. ప్రజలు పన్నుల రూపంలో కట్టే ధనమంతా వివిధ రూపాల్లో కుబేరుల హస్తగతం కావడం దురదృష్టకరం. ఒకవైపు అధికశాతం మంది ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారు. సన్న, చిన్నకారు రైతులు అప్పుల బాధపడలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు రుణాల మాఫీచేస్తే నానా యాగీ చేస్తున్న ఆర్థిక మేధావులు కుబేరులకు అప్పనంగా లక్షల కోట్ల బాకీలను మాఫీ చేస్తుంటే నోరు మెదపరెందుకు? కార్పొరేట్ సంస్థలు దివాలా తీస్తున్నప్పుడల్లా వారికి రుణమాఫీలు, ప్రోత్సాహకాలు, వివిధ రూపాల్లో రాయితీలు కల్పించడం ఎంతవరకు సబబు? అడ్డదారుల్లో అడ్డగోలుగా సంపాదించడం, తమ కంపెనీ షేర్ల ధరలు పెరిగినట్లు కృత్రిమ వాతావరణం సృష్టించి వాటిని కొనేట్టు ఆర్థికవ్యూహాలు పన్ని తర్వాత షేర్ల పతనం కావడంతో షేరుహోల్డర్లు మునిగిపోవడం, మోసంచేసిన ప్రబుద్ధులు విదేశాలకు చెక్కేయడం సహజంగా జరిగే తంతు. భారతదేశానికి త్వరలో ముగియనున్న ఆర్థికసంవత్సరంలో ఇప్పటివరకు లభించిన జిఎస్టీ ఆదాయం సుమారు 15 లక్షల కోట్ల రూపాయల్లో



50 శాతం సామాన్యులు చెల్లించిన పన్నుల నుండే లభించింది. ఇందులో టాప్ 10కుబేరుల నుంచి లభించింది కేవలం మూడు శాతం మాత్రమే. ఇదేనా ఈ కుబేరులు దేశానికి చేస్తున్న సేవ? వీరు నిర్వహిస్తున్న వ్యాపార సౌధాల్లో పనిచేసే ఉద్యోగులకు చెల్లిస్తున్న వేతనమెంత? శ్రమదోపిడీ ఎంత? ప్రభుత్వానికి చెల్లించే పన్నులను కూడా ఎగవేసే వీరు కేవలం పేరుకు మాత్రమే కుబేరులు. మానసికంగా కుచేలురు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. కృత్రిమ సంపద సృష్టించి ప్రజలను మాయచేసి, షేర్లను అధికధరలకు విక్రయించి, అంతిమంగా అమాయక ప్రజలను బలిచేసే క్రీడావిన్యాసం విశృంఖలంగా కొనసాగుతున్నది. పేకమేడ లాంటి వ్యాపార సామ్రాజ్యాలను చూసి భ్రమించి, బ్యాంకులు ఇబ్బడిముబ్బడిగా అప్పులివ్వడం ప్రభుత్వాలు అప్పనంగా వారి రుణాలను మాఫీచేయడం ప్రజల పన్నులతో సమకూరిన వేలాది కోట్ల రూపాయల సంపదను కుబేరుల హస్తగతం చేయడం, ప్రజల ఆర్థిక స్థితిగతులను గమనించకుండా ఎడాపెడా పన్నుల భారంమోపడం వలన దేశం ఏరకంగా ప్రగతి సాధిస్తుంది? ప్రజల కష్టాలు ఎలా తీరుతాయి? ఇది బిలియన్ డాలర్ల ప్రశ్న.కాదు, కాదు ట్రిలియన్ డాలర్ల ప్రశ్న. ట్రిలియన్ల కొద్దీ డాలర్లను సంపాదించిన కుబేరులు దేశంలో కూటికోసం నానా అగచాట్లు పడే సగటు జీవుల ఆక్రందనలు వినే వారెవరు? వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే వారెవరు? కుబేరుల సంఖ్య పెరిగితే దేశంగాని, ప్రపంచ గాని అభివృద్ధి సాధించినట్లా? ప్రజలు జీవించడానికి కనీస సౌకర్యాలు లేనిపరిస్థితుల్లో విద్యకు, ఉపాధికి దూరమైన నేపథ్యంలో అభివృద్ధి ఎలాసాధ్యం? ఒకసారి మేధావులు ఆలోచించాలి. ప్రభుత్వ పెద్దలకు తగిన సూచనలు అందించాలి. నిజమైన సంపద సృష్టించడానికి ప్రయత్నించాలి. ప్రశ్నించే గొంతులను నులిమేస్తే చైతన్యాన్ని చంపేస్తే మరో 75ఏళ్ల గడిచినా దేశం జనాభాపరంగా ముందంజలో ఉండవచ్చునేమో కానీ అభివృద్ధిపరంగా అగ్రరాజ్యాల సరసన చేయడం అసాధ్యం. కృత్రిమ సంపద సృష్టించి, ప్రపంచ కుబేరుల్లో మూడవస్థానం సంపాదించి, తీరా లోగుట్టు తెలిసిన తర్వాత 11వ స్థానానికి దిగజారిపోయిన అదానీవంటి వారిని నమ్మి మోసపోవడం ప్రజల అమాయకత్వం కావచ్చు.కాని నిజానిజాలు గ్రహించకుండా అదానీ గ్రూపులో పెట్టుబడులు పెట్టడం ప్రభుత్వరంగ సంస్థ ఘోరమైన తప్పిదం. ఇకనైనా ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించరాదు. హవాలామార్గంలో విదేశాలకు తరలిస్తున్న నల్లధనం వెలికితీయాలి. మనీ ల్యాండరింగ్‌కు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి. కుబేరుల వద్ద మూలుగుతున్న సంపదకు సక్రమంగా పన్నులు వసూలు చేస్తే దేశంలో పేదరికం కొద్ది సంవత్సరాల్లోనే మాయమవుతుంది. ట్రిలియన్ల డాలర్లసంపదతో తులతూగుతున్న అక్రమార్జనపరుల సంపదతో దేశంలో అందరికీ విద్య, ఆరోగ్య సదుపాయాలు కల్పించవచ్చు. కేంద్రం 2023-24 సంవత్సరానికి నూతనంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు పెద్దగా ఆశాజనకంగా లేదు. రుణసహాయాన్ని పెంచడం మినహా ఒరిగింది శూన్యం. తెచ్చిన అప్పులు తీర్చే పరిస్థితులే లేని నేటి కర్షక జీవితంలో నూతన బడ్జెట్‌రైతులకు అనుకూలంగా ఉంటుందనిఆశించి, భంగపడిన మాటవాస్తవం. వ్యవసాయంలో యాంత్రీకరణ జరగాలని అనుకోవడంలో తప్పులేదు. యాంత్రీకరణ వలన పెరిగే ఖర్చులను తట్టుకునే శక్తి రైతులకులేదు. కార్పొరేట్ రంగాలకు ఎలా రాయితీలు కల్పిస్తున్నారో అదేవిధంగా కర్షకులకు భారీ ప్రోత్సహకాలు అందించాలి. వ్యవసాయరంగంలో వినూత్న పద్ధతులను ప్రవేశపెట్టే ముందు రైతులను బ్యాంకు రుణాల నుండి పూర్తిగా విముక్తి కలిగించాలి. ప్రస్తుతం రైతులకు ఇచ్చే కొద్దిపాటి సహాయం వలన ఎలాంటి ప్రయోజనం లేదు. ఆరు వేల నుంచి పదివేలు అంటూ ఊరిస్తూ చేసే ఇలాంటి సహాయాలు రైతులను అవమానించడమే. ఇకనైనా రైతాంగానికి చేసే సహాయాల్లో భారీతనం కనిపించాలి. ఒకవైపు వేలకోట్ల ప్రజాధనాన్ని కార్పొరేట్ రంగాలకు ధారబోస్తూ ఎందుకూ కొరగాని స్వల్ప విదిలింపులతో అన్నదాతకు ఏదో ఒరగబెడుతున్నామనే భావన ప్రజల్లోకల్పించవద్దు. ప్రపంచమంతా ఆర్థికమాంద్యంతో సతమతమవుతున్నా ఒక్కపూట పొట్టకోసం వివిధ దేశాల్లో అరాచక పరిస్థితులు ఏర్పడినా, ఆహార సంక్షోభంతో పలు దేశాలు అల్లాడుతున్నా, భారతదేశం మాత్రం ఇలాంటి పరిస్థితులను అధిగమిస్తూ చాలావరకు భద్రంగాఉందంటే దానికికారణం వ్యవసాయరంగం. ప్రజలకు ఆహార ధాన్యాలకు లోటు లేకుండా చేస్తూ, తాను ఆర్థికంగా చితికిపోయినా దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతను విస్మరించడం తగదు. ప్రభుత్వ విధానాలుమారాలి. కుబేరులకు కొమ్ముకాసే ధోరణి విడనాడాలి. ధరలను నియంత్రించాలి. పేదలపై పన్నుభారం తగ్గించాలి. విదేశాల్లో మూలుగుతున్న అవినీతి సంపదను వెలికి తీయాలి. ఆర్థిక అసమానతలు లేని భవిష్య భారతానికి రూపకల్పన చేయాలి. ●

# సింగపూర్‌కు తరలి వెళుతున్న చైనా సంపన్నులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** అలీ బాబా గ్రూప్ అధినేత జాక్‌మా చైనా కుబేరుల్లో ఒకరు. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వంపై మాట తూలినందుకు అక్కడి ప్రభుత్వం కక్షగట్టింది. ఆయన వ్యాపారాలపై ఉక్కుపాదం మోపింది. దీంతో భారీగా సంపదను కోల్పోవడమే గాక పరాయి దేశమైన జపాన్‌లో తలదాచుకోవాల్సి వచ్చింది. రేపు ఇదే పరిస్థితి తమకెందుకని చైనా కుబేరులు సందేహిస్తున్నారు. దీంతో సింగపూర్‌కు మకాం మార్చేస్తున్నారు. వ్యాపారాల్లో ఇన్నాళ్ళ కూడబెట్టుకున్న సంపదను కాపాడుకునేందుకు సింగపూర్‌కు వెళ్లిపోతున్నారు. ఇటీవల చైనాకు చెందిన సంపన్న వర్గాలు సింగపూర్ తరలిపోతున్న ఉదంతాలు వెలుగుచూస్తున్నాయి. టెక్ బిలియనీర్లు, కుబేరులపై అక్కడి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుండడం, అణచివేతలకు పాల్పడుతుండడం, మూడేళ్ల జీరో కొవిడ్ పాలసీ కారణంగా వారు పన్నుల స్వర్గధామంగా ఉన్న సింగపూర్‌కు పయన మవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలువురు సింగపూర్కఉ టికెట్లు బుక్ చేసుకున్నారని తెలిసింది.

సింగపూర్‌లో గత ఆరు దశాబ్దా లుగా ఒకే ప్రభుత్వం అధికారంలో ఉంది. అక్కడ కార్మిక సమ్మెలు, వీధుల్లో ఆందోళ నలపై నిషేధం ఉంది. పన్నుల శాతం కూడా చాలా తక్కువ. దీనికి తోడు చైనా వాసులే ఎక్కువగా సింగపూర్‌లో నివసిస్తుండడం కలిసొచ్చే అంశం. దీంతో ఎక్కువ మంది సంపన్నులు సింగపూర్‌ను గమ్యస్థానంగా మార్చుకుంటున్నారట. సింగపూర్‌లో ఖరీదైన గృహాల్లో నివసిస్తూ, ఖరీదైన కార్లలో తిరుగుతూ విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేస్తున్నారని సింగపూర్‌లోని కొందరు వ్యాపారులు చెబుతున్నారు. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వంపై అక్కడి బిలియనీర్లకు నమ్మకం లేకపోవడమే సింగపూర్ తరలిపోవడానికి ముఖ్య కారణమంటున్నారు. జాక్‌మా వంటి పరిస్థితి తమకొద్దని రాబోయే తరాల వారికి సంపదను అందించిన వారమవుతామని చైనా సంపన్నులు భావిస్తున్నారు. నేను ఇక్కడే ఉంటే నా సొమ్ము నాదే అవుతుంది అని ఓ చైనా సంపన్నుడు వ్యాఖ్యానించడం బట్టి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చైనాకు చెందిన అతిపెద్ద హాట్‌పాట్ చైనా హైదిలావ్ వ్యవస్థాపకుల్లో ఒకరు ఇటీవలే సింగపూర్‌లో కుటుంబ కార్యాలయాన్ని తెరిచారు.

సాధారణంగా కోట్ల రూపాయల వ్యాపారాలు చేసే సంపన్న కుటుంబాలు, తమ కోసం ఏర్పాటు చేసుకునే ప్రైవేట్ వెల్త్ మెనేజ్‌మెంట్ కంపెనీలనే కుటుంబ కార్యాలయాలుగా పేర్కొంటారు. ఆ కుటుంబానికి దేశ, విదేశాల్లో ఉన్న పెట్టుబడులను ఈ కార్యాలయం పర్యవేక్షిస్తుంది. కుటుంబ సంపదను మరింత పెంచి తర్వాతి తరాలకు అందించటం వీటి అసలు లక్ష్యం. 2020లో సింగపూర్‌లో 400 కుటుంబ కార్యాలయాలు ఉండగా, 2021 నాటికి ఆ సంఖ్య 700కు చేరింది. త్వరలోనే ఈ సంఖ్య 1500కు చేరబోతోందని సింగపూర్‌లోని ఓ ప్రైవేట్ వెల్త్ మెనేజ్‌మెంట్ కో హెడ్ అంచనా వేశారు. కొత్తగా ఏర్పాటయ్యే ప్రతి రెండు కుటుంబ కార్యాలయాల్లో ఒకటి చైనాకు చెందిన సంపన్నులే ఏర్పాటు చేసినా తాను ఆశ్చర్యపోనని పేర్కొన్నారు. మరోవైపు చైనా, వాషింగ్టన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు సైతం చైనా కుబేరులను కలవరపెడుతున్నాయని పలువురు ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు.

# బాల్యవివాహాలపై అసోం ఉక్కుపాదం

## 2259 మంది అరెస్టు, నాలుగువేలకు పైగా కేసులు నమోదు



**గువాహతి, ఫిబ్రవరి 4:** బాల్యవివాహాలపై అస్సోం ప్రభుత్వం ఉక్కుపాదం మోపి భారీ ఎత్తున అరెస్టుచేస్తుండటంతో ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయింది. ఇప్పటివరక 2250 మందిని పోలీసులు అరెస్టులుచేసారు. ధుబ్రిజిల్లాలోమరింత ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. మహిళలే పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలుచేపట్టారు. వెంటనే అరెస్టుచేసిన తమ భర్తలు, కుమారులను విడుదలచేయాలనివారు పట్టుబట్టారు. తమర్హపోలీస్‌స్టేషన్ ఎదుట తీవ్రనిరసన వ్యక్తంచేసారు. ఇప్పటికిప్పుడు ఒక్కశనివారంరోజునే అస్సోం పోలీసులు 139 మందిని అరెస్టులుచేసారు. వెంటనే తమకుటుంబసభ్యులను విడుదలచేయాలనికోరారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ముందురోజే బాల్యవివాహాలపై ఉక్కుపాదంమోపుతామని, వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. మరో ఆరురోజులపాటు ఈ కఠిన కార్యాచరణ అమలవుతుందన ఇకూడాప్రకటించారు. ఇప్పటివరకూ 2257 మందిని పోలీసులు అరెస్టుచేసారు. కేవలం పురుషులనే ఎందుకు అరెస్టులుచేస్తున్నారని, దీనివల్ల మాకు రోజువారి భృతి కొరవడుతోందని మహిళలు నిరసన తెలుపుతున్నారు. బార్పేటనుంచి వచ్చిన మహిళ నిరసనలో పాల్గొంటూ తన కొడుకు ఒక మైనర్ బాలికను లేపుకుని పోయాడని, ఆతడు తప్పుచేసాడని, అయితే నా భర్తను ఎందుకు అరెస్టుచేయాలని ప్రశ్నించింది. మాకోడలికి పెళ్లినాటికి 17 ఏళ్ల వయసుందని, ఇపుడు ఆమెకు 19 ఏళ్ల ఐదునెలలవయసుందని, ఇపుడు గర్భవతి అని భర్తను అరెస్టుచేస్తే ఇపుడు ఆమెను ఎవరుచూస్తారని ప్రశ్నించారు. మొత్తం 2257 మందిని అరెస్టుచేసిన అస్సోం పోలీసులు 4004 కేసులునమోదుచేసారు. ఈ జాబితాలో ఎనిమిదివేలమందికిపైగా నిందితులున్నారని, ఈ స్పెషల్‌డ్రైవ్ కొనసాగుతుందని ప్రకటించారు. అలాగేపోలీసులు 51 మంది పురోహితులు, ఖాజీలను కూడా అరెస్టుచేసినట్లు తెలిపారు. వీరంతా మతపరంగా ఈ శుభకార్యాలునిర్వహించారన్నారు. బిశ్వనాథ్‌జిల్లాలోనే 137 మంది అరెస్టుకాగా ధుబ్రిలో 126, బక్సాలో 120, బార్పేటలో 114, కోక్రజార్‌లో 96 మందిని అరెస్టులుచేసినట్లు తెలిపారు. 14 ఏళ్లలోపు మైనర్లను వివాహంచేసుకుంటే వారిని పోక్సో చట్టంకింద చర్యలు తీసుకోవాలని కేబినెట్ నిర్ణయించింది. 2006 బాల్యవివాహాల రద్దుచట్టం కింద 14నుంచి 18 ఏళ్లలోపు వారిని పెళ్లిచేసుకుంటే కఠిన చర్యలు తీసుకోవాలనినిర్ణయించారు. మహిళలకు జరుగుతున్న ఈ అన్యాయంపై సిఎం హిమంత బిశ్వశర్మ కఠిన కార్యాచరణ అమలుచేస్తున్నారు. శిశుమరణాలు అస్సోంలోనే ఎక్కువ సంభవిస్తున్నాయి. బాల్యవివాహాలే ఇందుకు కారణమని తెలుస్తోంది. రాష్ట్రంలో రిజిష్టరు అవుతున్న వివాహాల్లో 31శాతం బాల్యవివాహాలేనని తేలింది.

# భారత్‌తో సవాల్ వద్దు

## అదానీ పతనంపై పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా




**ముంబయి, ఫిబ్రవరి 4:** ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటారు. వర్తమాన అంశాలు, హాస్యం పండించే దృశ్యాలు, స్ఫూర్తి నింపే వాక్యాలు నెట్టింట్లో షేర్ చేస్తుంటారు. తాజాగా అదానీ గ్రూప్ షేర్ల పతనంపై స్పందించారు. పరోక్షంగా ఆ సంస్థకు మద్దతుగా మాట్లాడారు. ప్రపంచ ఆర్థిక శక్తిగా ఉండాలని భావిస్తున్న ఆశయాలను ప్రస్తుతం వ్యాపార రంగంలో ఎదురవుతున్న సవాళ్లు దెబ్బతీస్తాయా? అని అంతర్జాతీయ మీడియా ఊహాగానాలు చేస్తోంది. నేను నా జీవిత కాలంలో భూకంపాలు, కరవుకాటకాలు, యుద్ధాలు, ఉగ్రదాడులు, మాంద్యం పరిస్థితులను చాలినన్ని చూశాను. వాటిని చూసిన అనుభవంతో నేను చెప్తున్నాను. ఎప్పుడూ భారత్‌కు సవాళ్లు విసరకండి అని మహీంద్రా ట్వీట్ చేశారు. వేల సంవత్సరాల నుంచి ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న భారతదేశం ఏనాడు చెక్కుచెదరకుండా ముందుకు దూసుకుపోతున్న విషయం తెలిసిందే. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికతో అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి.

ఈ వ్యవహారం పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపేందుకు గౌతమ్ ఆదానీ పలు చర్యలకు ఉపక్రమించినట్లు బ్లూమ్‌బెర్గ్ వెల్లడించింది. ఈ మేరకు రుణదాతలతో చర్చలు ప్రారంభించినట్లు సమాచారం. రుణ చెల్లింపులను ముందుగానే చేసేసి తనఖా పెట్టిన షేర్లను విడిపించుకునే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# అమెరికాలో రెండో నిఘా బెలూన్

## గుబులు పుట్టిస్తున్న చైనా గూఢచర్యం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 4:** చైనాకు చెందిన నిఘా బెలూన్లు అగ్రరాజ్యం అమెరికాకు గుబులు పుట్టిస్తున్నాయి. మోంటానా రాష్ట్ర గగనతలంలో ఓ భారీ బెలూన్ కనిపించగా తాజాగా లాటిన్ అమెరికాలో మరో దాన్ని గుర్తించినట్లు పెంటగాన్ వెల్లడించింది. లాటిన్ అమెరికా గగతలం మీదుగా ఓ బెలూన్ ప్రయాణిస్తున్నట్లు సమాచారం అందింది. అది చైనాకు చెందిన మరో గూఢచర్య బెలూన్ అని మేం అంచనా వేస్తున్నాం. ప్రస్తుతానికి ఇంతకంటే సమాచారం లేదు అని పెంటగాన్ మీడియా కార్యదర్శి బ్రిగేడియర్ జనరల్ ప్యాట్ రైడర్ వెల్లడించారు. బెలూన్ మూడు బస్సుల పరిమాణంలో ఉన్నట్లు పెంటగాన్ తెలిపింది. ఇది మరికొన్ని రోజుల అమెరికా గగనతలంలోనే ప్రయాణించే అవకాశాలున్నట్లు వెల్లడించింది. బెలూన్ ప్రయాణాన్ని ట్రాక్ చేస్తున్నాం. ఇందులో నిఘా సామర్థ్యమున్న పేలోడ్‌లు ఉండవచ్చని అంచనా వేస్తున్నాం. ప్రస్తుతం ఇది తూర్పు వైపుగా పయనిస్తోంది అని రైడర్ వెల్లడించారు. ఈ బెలూన్‌ను కూల్చేయాలా లేదా అన్నదానిపై చర్చలు జరుగుతున్నట్లు పెంటగాన్ వెల్లడించింది. ఈ బెలూన్ ఉత్తర అమెరికా రాష్ట్రాల్లోని భద్రతాపరంగా సున్నితమైన స్థావరాల మీదుగా ప్రయాణిస్తుండటం కలవరపెడుతోంది. బెలూన్ ఘటనపై అధ్యక్షుడు జో బైడెన్‌కు పెంటగాన్ సమాచారమిచ్చింది. పరిస్థితులను ఆయన ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు శ్వేతసౌధం వెల్లడించింది. అయితే ఈ వివాదంపై స్పందించిన చైనా అది ఒక పౌర గగననౌక అని తెలిపింది. వాతావరణ పరిశోధనల కోసం దానిని తామే ప్రయోగించామని, గాలుల ప్రభావంతో దశ తప్పి అమెరికా గగనతలంలోకి వచ్చిందని వివరించింది.



దీనిపై శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కెరీన్ జీన్ పెర్రీ స్పందిస్తూ చైనా పొరబాటును అంగీకరించొచ్చు. కానీ మా గగనతలంలోకి ఈ బెలూన్ రావడం మా సార్వభౌమ త్వాన్ని, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే. దీన్ని మేం ఎన్నటికీ అంగీకరించబోం అని వెల్లడించారు. అమె రికా, చైనా మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ ఈ నిఘా బెలూన్ ఘటన తీవ్ర వివాదాస్పదంగా మారింది. అణు క్షిపణుల ప్రయోగ కేంద్రం ఉన్న మోంటానాలో ఈ బెలూన్ కనిపించడంతో అమెరికా దీన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ తన చైనా పర్యటనను అర్ధాంతరంగా వాయిదా వేసుకోవడం గమనార్హం. దీంతో ఇరు దేశాల మధ్య పరిస్థితులు మరింత తీవ్రంగా మారే ప్రమాదముందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ప్రపంచదేశాల్లో 67.61కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 67.70 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 4:** ప్రపంచదేశాల్లోకరోనా తన జూలు విదిలిస్తూనే ఉంది. చిన్న చిన్న దేశాల్లో అయితే వాక్సిన్ సక్రమంగా పంపిణీ కాకపోవడంతో ఈ వైరస్ భయాలు మరింతపెరిగాయి. శనివారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 67.61 కోట్లమందికికరోనాసోకి 67.70 లక్షలమంది చనిపోయారు. మరో 41,705 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 64.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.09 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.49 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.07లక్షలమందిచనిపోయారు. మరో 6501 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.06 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.88 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.36 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 16 లక్షలమందిచనిపోయారు. మరో 8520 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.95 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.31 కోట్లకుపైగా కరోనా కేసులుంటే 15.30 లక్షలవరకూ మరణాలు సంభవించాయి. మరో 15,832 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 19.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.77 కోట్లకుపైగా కేసులునమోదుకాగా మరో 13.48 లక్షలమందిచనిపోయారు. మరో 10,227 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.58కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,29,925 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి వైరస్ సంక్రమించి 2,58,523 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,56,673 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్ల మందికిపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 25,446 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాక మరో 1.36 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలకు - 21 మందితో కాంగ్రెస్ జాబితా

**కోహిమా, ఫిబ్రవరి 4:** నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రధాన రాజకీయపార్టీ కాంగ్రెస్ 21 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. దిమాపూర్‌వన్‌నుంచి రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్‌కె.థేరీని పోటీకి దించుతోంది. కేంద్రఎన్నికల కమిటీ సమావేశం అనంతరం పార్టీ చీఫ్ మల్లి ఖార్జున్‌ఖర్గే ఈ జాబితాను రాష్ట్ర కమిటీకి విడుదలచేసారు. కేంద్ర ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలోనే రాష్ట్రంలో ఎన్నికలకు జాబితాను రూపొందిస్తున్నట్లు వెల్లడయింది. పిసిసి చీఫ్‌తోపాటే ఇతర అభ్యర్థులు ఎస్ అమెంతో చిష్టిని దిమా పూర్‌రెండో నియోజకవరనం లాసుష్‌ను దిమా పూర్ మూడో నియోజ కవర్గం, అకవి జిమ్మోమిని ఘూస్పాని ఒకటో నియోజకవర్గం, రోజీ థామ స్‌ను ఎస్‌టి నియోజకవర్గం టెన్నీ నుంచి పోటీకి దించుతున్నట్లు ప్రకటించింది.



# ఉచిత చీరెలపంపిణీలో తొక్కిసలాట

## నలుగురు మృతి పలువురికి గాయాలు

**చెన్నై, ఫిబ్రవరి 4:** తమిళనాడులో విషాదం చోటుచేసుకుంది. ఉచిత చీరెలకోసం వెళ్లిన నలుగురు మహిళలు మృత్యువాతపడ్డారు. తిరువత్తూరులో జిల్లా వాణియంబాడిలోని జిన్నాపాలెం వద్ద మురుగన్ తైపుసం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓప్రైవేటుసంస్థ మహిళలకు ఉచిత చీరెల పంపిణీచేపట్టింది. చీరలకోసం ఉచిత టోకెన్లుపొందేందుకు చుట్టుపక్కల గ్రామాలనుంచి సుమారు రెండువేలమంది మహిళలు తరలివచ్చారు. అయితే టోకెన్లకోసం మహిళలు ఒక్కసారిగా ఎగబడటంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో ఊపిరాడక 16మంది మహిళలు స్పృహ తప్పి పడిపోయారు. వీరిని వెంటనే వాణియంబాడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో నలుగురు మహి ళలు చికిత్సపొందుతూ ప్రాణాలు కోల్పోయారు. తీవ్ర గాయాలపాలయిన మరో 12 మంది మహిళలు ఆసుపత్రిలోచికిత్సపొందుతున్నారు.

# చిలీ అటవీప్రాంతంలో కార్చిచ్చు - 13 మంది సజీవదహనం

**శాంటియాగో, ఫిబ్రవరి 4:** దక్షిణ అమెరికా దేశం చిలీ అటవీప్రాంతాల్లో కార్చిచ్చు చెలరేగింది. భారీగా మంటలు ఎగిసిపడుతుండటంతోప్రాణాలు కోల్పోతున్నారు. వేసవి వేడిగాలులు కారణంగా దక్షిణమధ్య చిలీ అటవీప్రాంతంలో చెలరేగిన మంటల్లో 13 మంది కాలిబూడిద అయ్యారు. రాజధాని శాంటియాగోకు దక్షిణంగా సుమారు 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న బయోబియోలోని శాంటా జువానా పట్టణంపరిసరప్రాంతాల్లో మంటలను అదుపుచేసేక్రమంలో అగ్నిమాపక సిబ్బందితో సహా 11 మంది చనిపోయినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. లా అరౌకానియా దక్షిణప్రాంతంలో మంటలను అదుపుచేసే క్రమంలో అత్యవసర సర్వీసెస్ హెలికాప్టర్ కూలిపోయింది. ఈఘటనలో పైలట్ మెకానిక్ ఇద్దరుమరణించారు. అడవుల్లో కార్చిచ్చు కారణంగా 13 మందిమరణించినట్లు చిలీ ప్రభుత్వంప్రకటించింది. ఇప్పటివరకూ 14 వేల హెక్టార్ల విస్తీర్ణంలో అడవికి మంటలు వ్యాపించినట్లు పేర్కొంది. బయోబియో పొరు గున్న ఉన్న నబుల్‌రాష్ట్రాల్లోని వ్యవసాయం, అటవీప్రాంతాలకు విప త్తు పొంచి ఉందని ప్రకటించిన ప్రభుత్వం సైనికులు, అదనపు వన రులను మోహరిస్తోంది. వేసవి తీవ్రత ఎక్కువగ ఆఉండటంవల్ల దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో మంటలు చెలరేగాయని, వందలాది గృహాలు దెబ్బతిన్నాయని చిలీ ప్రభుత్వంప్రకటించింది. రాబోయే రోజుల్లోపరిస్థితులు మరింతప్రమాదకరంగా మారేసూచనలున్నాయని అధికారులు ఆందోళన చెందుతున్నారు. దేశంలోని 151 ప్రనాంతాల్లో మంటలు చెలరేగగా 65 చోట్ల అదుపులోకి వచ్చాయి. 39 ప్రాంతాల్లో భారీగా ఎగిసిపడుతున్న మంటలను అదుపుచేసేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా కృషిచేస్తున్నారు. చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ కార్చిచ్చు వ్యాపించిన న్యూబుల్, బయోబియోల్‌ప్రాంతాల్లో పర్యటించారు. ఉద్దేశ్యపూర్వకంగానే కొందరు ఈకుట్రలుచేసినట్లు ఆయన అనుమానాలు వ్యక్తంచేసారు. మంటలను అదుపుచేసేందుకు బ్రెజిల్, అర్జెంటీనా సహకారంతో 63 విమానాలను సిద్ధంచేసారు. ముప్పు పొంచి ఉన్న ప్రాంతాలప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలి స్తుండగా పునరావాసకేంద్రాల్లో ఉండేందుకు కొందరు నిరాకరిస్తున్నారు.



# మూడో దశ ఇ - కోర్టు ప్రాజెక్టుకు ఏడువేల కోట్లు

## చీఫ్ జస్టిస్ డా.డి వై చంద్రచూడ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** దేశవ్యాప్తంగా ఈకోర్టులప్రాజెక్టుకోసం కొత్త బడ్జెట్‌లో ఏడువేల కోట్ల రూపాయలు కేటాయింపులు జరిపినట్లు చీఫ్‌జస్టిస్ డా.డివై చంద్రచూడ్ తెలిపారు. న్యాయస్థానాలు దేశంలోని ప్రతి పౌరునికి చేరువ అవుతున్నాయన్న భావనతో న్యాయవ్యవస్థలోని సంస్థలను మరింత సమర్థవంతంగానిర్వహించేందుకు ఈకోర్టులప్రాజెక్టు ఎంతో మేలుచేస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు 73వ వార్షికోత్సవం సందర్భంగా సిజె మాట్లాడుతూ కొవిడ్ 19 మహమ్మారికాలంలో సర్వోన్నత న్యాయస్థానం విడియోకాన్ఫరెన్సింగ్ విదానంలోకేసులు విచారించిందని, దీనివల్ల న్యాయవ్యవస్థ సత్వరమే ప్రజలకు చేరువయినట్లు ఆయన తెలిపారు. ఇటీవలి బడ్జెట్‌లోనే కేంద్ర ప్రభుత్వం ఏడు వే లకోట్లు కేటాయించింది. మూడోదశ ఈకోర్టులప్రాజెక్టుకు ఈ నిధులు వినియోగిస్తారన్నారు. 2020 మార్చి 23నుంచి అక్టోబరు 2022 వరకూ సర్వోన్నత న్యాయస్థానం 3.37 లక్షలకేసులు విడియోకాన్ఫరెన్సింగ్‌ద్వారా విచారణచేసినట్లు చెప్పారు. విడియోకాన్ఫరెన్సింగ్ విచారణ వ్యవస్థను మరింతగా ఆధునీకరించామని సాంకేతిక మౌలికవనరులను వినియోగించి హైబ్రిడ్ విధానంలోకేసులు విచారణచేస్తున్నట్లు తెలిపారు. సింగపూర్ చీఫ్‌రుస్టిస్ సుందరేశ్ మీనన్ ఈ వార్షికోత్సవంలో ప్రనత్యేక అతిధిగాపాల్గొన్నారు. మారుతున్న ప్రపంచంలో న్యాయవ్యవస్థ పాత్ర అన్న అంశంపై ఆయన ప్రసంగించారు. సింగపూర్‌సుప్రీంకోర్టు కూడా 1950 జనవరి 28వ తేదీనే భారత్ సుప్రీంతోపాటే ఆవిర్భవించింది. దేశానికిజనవరి 26వ తేదీ గణతంత్ర వ్యవస్థ ఏర్పడిన రెండురోజులకే భారత్ సుప్రీంకోర్టు ఏర్పాటుజరిగింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 124

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,250

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 124 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,250కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,713 మంది కోలుకోగా 1792 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,745కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,181కి చేరగా,79,88,684 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,810కి చేరింది.అందులో 67,57,036మంది కోలుకున్నారు. 71,578మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73.005 చేరింది.అందులో 40,32,554మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35, 94,671కి చేరింది.అందులో 35,56,593 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.




# సన్నీలియోన్ ఫ్యాషన్ షో వేదిక వద్ద బాంబుపేలుడు

**ఇంఫాల్, ఫిబ్రవరి 4:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో శక్తిమంతమైన బాంబు పేలుడుసంభవించింది. రాజధాని ఇంఫాల్‌లో ఓ ఫ్యాషన్ షో జరుగుతున్న వేదికకు సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇదే ఫ్యాషన్ షోలో బాలీవుడ్ నటి సన్ని లియోన్ పాల్గొనాల్సి ఉంది. వేదికకు కేవలం 100 మీటర్ల దూరంలోనే బాంబు పేలుడు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి హానీ జరగలేదని తెలిపారు. పేలింది ఐఇడినా లేదా గ్రనేడా అన్నది ఇంకా స్పష్టం కాలేదని చెప్పారు. కాగా ఈ పేలుడుకు బాధ్యత వహిస్తూ ఇంతవరకు ఏ తీవ్రవాద సంస్థ ప్రకటనలు చేయలేదని అధికారులు వెల్లడించారు. మణిపూర్, ఖాదీ, చేనేత వస్త్రాలతో పాటు రాష్ట్ర పర్యాటకాన్ని ప్రచారం చేసే ఉద్దేశంతో ఈ ఫ్యాషన్ షో ఏర్పాటు చేసింది. ఇందులో సన్నీ లియోనీ పాల్గొనున్నారు. అయితే ఈ ఫ్యాషన్ షోను కొన్ని అతివాద సంఘాలు నిషేధించాయి. అవే ఈ బాంబు పేలుడుకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతం దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తల్లిదండ్రులు అవుతున్న తొలి ట్రాన్స్‌జెండర్ జంట


**తిరువనంతపురం, ఫిబ్రవరి 4:** కేరళకు చెందిన ఓ ట్రాన్స్ జెండర్ జంట తాము తల్లిదండ్రులం కాబోతున్నామంటూ సోషల్ మీడియాలో ఘనంగా ప్రకటించుకుంది. దేశంలో ఓ ట్రాన్స్ జెండర్ పురుషుడు గర్భం దాల్చడం ఇదే తొలిసారని వారు పేర్కొన్నారు. జియా, జహాద్‌లు గత మూడేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. వైద్య ప్రక్రియల ద్వారా జియా మహిళగా మారారు. ఇక ఆమె సహచరుడు జహాద్ పిల్లలు కనడం కోసం లింగమార్పిడి శస్త్ర చికిత్సను వాయిదా వేసుకున్నారు. తల్లిదండ్రులు అవుదామని వారు నిర్ణయించుకున్నాక వైద్యులను సంప్రదించారు. అప్పటికి జహాద్ వక్షోజాలను వైద్యులు శస్త్రచికిత్స చేసి తొలగించారు. కానీ గర్భసంచి ఇంకా తొలగించకపోవడంతో జహాద్ గర్భం దాల్చొచ్చని డాక్టర్లు చెప్పారు. దీంతో జహాద్ లింగమార్పిడి ఆపరేషన్‌ను వాయిదా వేసుకున్నారు. జహాద్ గర్భంతో ఉన్న ఫొటోలు ఆ జంట సోషల్ మీడియాలో పంచుకుంది. మార్చిలో ప్రసవం ఉంటుందని వైద్యులు డేట్స్ ఇచ్చారు. ఇక బిడ్డకు మిల్క్ బ్యాంక్ నుంచి సేకరించిన ఆపలను పడతామని ఆ జంట పేర్కొంది. జియా, జహాద్‌లు తమ జీవితాలకు సంబంధించిన పలు విషయాలను పంచుకున్నారు. తాను పుట్టుకతో పురుషుడినైనా తల్లి కావాలనే స్త్రీ సహజవాంఛ చిన్నప్పటి నుంచే ఉండేదని జియా పేర్కొన్నారు. ఇక జహాద్ తండ్రి కావాలని కోరుకునే వాడని చెప్పుకొచ్చారు. తొలుత తాము ఓ బిడ్డను దత్తత తీసుకుందామని ప్రయత్నించినా చట్టపరమైన సమస్యలు ఎదురుకావడంతో తామే గర్భం దాల్చేందుకు నిర్ణయించుకున్నామని జహాద్ పేర్కొన్నారు. ఇంతకాలం తమకు మద్దతుగా నిలిచిన స్నేహితులు, శ్రేయోభిలాషులకు వారు సోషల్ మీడియా వేదికగా ధన్యవాదాలు తెలిపారు.



# ఆర్‌విఎంల ప్రతిపాదన ఏదీలేదు

## లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి కిరన్ రిజిజు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** రానున్న ఎన్నికల్లో రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను వినియోగించాలన్న ప్రతిపాదన ఏదీ కూడా పరిశీలనలో లేదని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్‌రిజిజు పేర్కొన్నారు. అలాగే ఈ మెషిన్లను ప్రవాసభారతీయులకోసం అమలుచేయాలన్న ప్రతిపాదన కూడా చర్చించలేదని మంత్రి లోక్‌సభలో ప్రశ్నోత్తరాలమధ్య జవాబిచ్చారు. ఎన్నికల సంఘం అందచేసిన వివరాలప్రకారం ఇప్పటివరకూ ఎలాంటి రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌యంత్రాలను వినియోగించాలన్న ప్రతిపాదన ప్రభుత్వానికి రాలేదని, ఈ ఏడాది కొన్ని అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగనున్నాయని, 2024లో లోక్‌సభ ఎన్నికలు కూడా జరగనున్నాయని, అయితే ఆర్‌ఆవిఎం ప్రతిపాదనలు మాత్రం ఇప్పటివరకూ ఏమీ లేవని ఆయన వివరించారు. ఎన్‌ఆర్‌ఐ ఓటర్లకోసం ఆర్‌విఎం ప్రతిపాదనలు ఎన్నికలసంఘం పంపించలేదని కూడా స్పష్టంచేసిందని రిజిజు చెప్పారు.



ప్రభుత్వరంగంలోని ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎన్నికలసంఘం మార్గదర్శకాలను, సాంకేతికనిపుణుల కమిటీ సూచనల ప్రకారమే ప్రోటోటైప్ బహుళ నియోజకవర్గాల రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌మెషిన్‌ను అభివృద్ధిచేస్తోందని చెప్పారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలకు కూడా నోట్ సర్క్యులేట్‌చేసిందన్నారు. వలస ఓటర్లు, ప్రాదేశికప్రాంతంలో లేని ఓటర్లు ఈ ఆర్‌విఎంలద్వారా ఓటుహక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆర్‌విఎంలను అమలుచేయడంవల్ల బోగస్ ఓట్లు రానేరావని చెప్పారు. ప్రోటోటైప్ ఆర్‌విఎం ఇసిఐఎల్ వృద్ధిచేసిందని, ప్రస్తుత ఇవిఎంల స్థానంలో ఎంతో పటిష్టమైన ఇవిఎంలన్నారు. ప్రజాప్రతినిధ్య చట్టం 1950 ప్రకారం వివిధ నిబంధనలను అనుసరించి వీటిని రూపొందించినట్లు అన్ని తనిఖీలు, ప్రామాణిక పరీక్షలను కూడా పూర్తిచేసినట్లు రిజిజు చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ ఆరవిఎంల ప్రతిపాదన పరిశీలనలో ఉందని, అయితే మరికొంత సమయం పడుతుందని చెప్పారు. రిమోట్ ఓటింగ్‌పరంగా ఇటీవల నిర్వహించిన అన్నిపార్టీల సమావేశంలో అభిప్రాయాలు వచ్చాయన్నారు. రోజుమొత్తం చర్చల్లో పాల్గొన్నారన్నారు. మొత్తం 30 కోట్ల మిస్సింగ్ ఓటర్లపైనే చర్చలునడిచాయన్నారు. కుమార్‌మాట్లాడుతూ యువత, దేశీయ వలస ప్రజలు ఈ 30 కోట్ల ఓటర్లలో ఉన్నట్లు తెలిపారు.

# సమీకృత, సమ్మిళిత, సమగ్రాభివృద్ధిలో దిక్సూచి తెలంగాణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** సమీకృత, సమ్మిళిత, సమగ్ర అభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి అని పరిశ్రమలు, ఐటీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తెలంగాణలో ఏ రంగాన్ని విస్మరించకుండా అభివృద్ధి చేశామని చెప్పారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శాసనసభలో శనివారం జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ దేశం కడుపు నింపే

## కరెంటు కష్టాలు, తాగునీటి తిప్పలు లేవు

## ఏ రంగాన్ని విస్మరించకుండా అభివృద్ధి చేస్తున్నాం

## దేశానికి కడుపునింపే స్థాయికి ఎదిగిన రాష్ట్రం

## అసెంబ్లీలో పరిశ్రమలు, ఐటీ మంత్రి కెటిఆర్

స్థాయికి తెలంగాణ ఎదిగిందన్నారు. సంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వానికి తిరుగులేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కరెంట్ కష్టాలు, తాగునీటి తిప్పలు లేవన్నారు. రాష్ట్రంలో నిధుల వరద పారుతోందని, నియామకాల కల సాకారమవుతోంది చెప్పారు. పల్లె పల్లెకు నిధుల పంపిణీ చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. తాము తీసుకున్న చర్యల కారణంగా రాష్ట్రంలోని ప్రతీ పల్లె మురిసిపోతోందని, ప్రతీ పట్టణం మెరిసిపోతోందన్నారు. దేశంలోనే వ్యవసాయ ఉత్పత్తుల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు. కేంద్రం ప్రకటించిన 20 అత్యుత్తమ గ్రామ పంచాయితీల్లో తెలంగాణలోనే 9 ఉన్నాయని చెప్పారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. చాక్లెట్ నుండి రాకెట్ వరకూ ప్రతీ పరిశ్రమకు గమ్యస్థానం తెలంగాణ అని వ్యాఖ్యానించారు. పదేళ్లు కూడా దాటని పసిబిడ్డ తెలంగాణ ఈ రోజు యావత్ దేశానికే దారి చూసే దీప స్తంభంగా మారిందన్నారు. నాటి తెలంగాణ ఉద్యమ శాస్త్రానికి టీచింగ్ పాయింట్ అయితే నేటి సముజ్వల తెలంగాణ ఉత్తమ పాలనలో దేశానికే టీచింగ్ పాయింట్, టాకింగ్ పాయింట్ అన్నారు. తెలంగాణ ఉద్యమమే నీళ్లు, నిధులు, నియమకాలు అన్న నినాదం స్ఫూర్తితో కొనసాగిందని, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం అనుదినం శ్రమించినామని వివరించారు. రాష్ట్రం ఏర్పడిన నాడున్న ఎండిన గొంతులు, కరువు నేలలు, కారు చీకట్లను తొలగించుకుని ఈ రోజు దేశం ముందు కాంతిరేఖగా తెలంగాణ సగర్వంగా నిలబడిందని చెప్పారు.

అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచి సబ్బండవర్గాల సంక్షేమం ధ్యేయంగా, మానవీయ పాలనతో ప్రగతి రథంలో దూసుకుపోతోందన్నారు. పల్లె కన్నీరు పెడుతుందో అని ఒకప్పుడు వలసపోసుకున్న గ్రామాలు ఇవాళ చరిత్రకు పునాదులుగా ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయని వెల్లడించారు. బతుకు చిత్రం, ఛిద్రం అయిన చోటనే కొత్త ఆశలు, ఆశయాలతో జీవితాల నిర్మాణం సాగుతోందన్నారు. గ్రామ స్వరాజ్యం దిశగా స్వయం సమృద్ధితో స్వావలంబన దిశగా తెలంగాణ పల్లెలు పరుగుతు పెడుతున్నాయని పేర్కొన్నారు.

### సంబురంగా మారిన సాగు

పరిపాలకుడే రైతు బిడ్డ అయితే స్వయంగా రైతు అయితే సంక్షోభంలో చిక్కుకున్న



సాగు సంబురంగా మారుతుందన్న సత్యం మన కళ్లముందట ఆవిష్కృతమైంది. పసికూన తెలంగాణ వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడతాయి. ఎఫ్‌సిఐ అత్యధికంగా ధాన్యం సమకూరుస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ నెంబర్ టూ స్థానం. గత మ ఊడేళ్లలో వరుసగా కోటి టన్నులకు పైగా ధాన్యాన్ని ఎఫ్‌సిఐకు ఇచ్చాం. 2019-20లో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో దేశంలోనే మనది మూడోస్థానమని అన్నారు. రైతు బీమా ద్వారా ఇప్పటి వరకూ 94,500 కుటుంబాలకు 4,725 కోట్ల రూపాయల బీమా సాయం అందించామన్నారు.

### విద్యుత్ రంగంలో అసాధారణ విజయాలు

పాలకుడికి చిత్తశుద్ధి, నిబద్ధత, పక్కా ప్రణాళిక ఉంటే విద్యుత్ రంగంలో అసాధారణ విజయాలు ఎలా సాధించవచ్చో తెలంగాణ విద్యుత్ రంగం చాటిచెప్పింది, సాధించి చూపెట్టింది. 2014 నాటికి 19.3 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉంటే, ఇప్పుడా సంఖ్య 27.13 లక్షలకు చేరింది. ఎనిమిదేళ్లలో కొత్తగా 8 లక్షల మోటార్లకు కనెక్షన్లు ఇచ్చాం. దేశంలో ఉన్న రైతన్నల మోటార్లకు మీటర్లు పెట్టి వాళ్లను వ్యవసాయ రంగానికి దూరం చేసే కుట్రల్ని కేంద్రం చేస్తుంటే, మేము మాత్రం నిరంతరం ఉచిత విద్యుత్ ఇచ్చి అన్నదాతలను ఆదుకుంటున్నామని మంత్రి అన్నారు. తెలంగాణ పీక్ డిమాండ్ 14160 మెగావాట్లు కాగా ఉమ్మడి రాష్ట్రంలో గరిష్ట డిమాండ్ 13162 మెగావాట్లు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లోడ్‌ఫ్యాక్టర్ పీఎల్ఎఫ్‌తో ఉత్పత్తి సామర్థ్యంలో దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందన్నారు.

### నీటి పారుదల రంగం

రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకూ భారీ మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణం వల్ల 74.32 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలిగింది. రానున్న మూడేళ్లలో మరో 51 లక్షల ఎకరాకలు సాగు నీరు అందించడమే మా లక్ష్యం. ప్రపంచంలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం నిర్మాణాన్నినరికార్డు సమయంలో పూర్తి చేశామన్నారు.

### సంక్షేమ రంగానికి సరికొత్త చిరునామా తెలంగాణ

సంక్షేమ రంగానికి సరికొత్త చిరునామాగా దేశానికి దిశా నిర్దేశం చేస్తోంది తెలంగాణ. చరిత్ర ఎరుగని వినూత్నమైన సంక్షేమ కార్యక్రమాలతో మేం ముందుకు పోతున్నాం. దేశం ఎరుగని వందలాది సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రతీ ఏటా 50 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తున్నాం. 44.50 లక్షలకు పైగా ఆసరా లబ్దిదారులకు 52 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాం. 2004-2014 మధ్యలో అప్పటి ప్రభుత్వాలు పెన్షన్లపై చేసిన ఖర్చు కేవలం 5,558 కోట్ల రూపాయలు మాత్రమే. అలాగే దేశ చరిత్రలో 11 లక్షల మంది ఆడబిడ్డల పెళ్లిళ్లు చేసిన పాలకుడు ఎవరైనా ఉన్నారా అంటే ఒక్క సీఎం కేసీఆరే. ఎనిమిదేళ్లలో దాదాపు 11.90 లక్షల నిరుపేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ అందించాం.

ఇక దళిత సంక్షేమం విషయంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా దళిత బంధు పథకం అమలు చేసి ఇప్పటి వరకూ 38,511 మందికి 3,900 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. 1.61 లక్షల దళిత పారిశ్రామిక వేత్తలకు దాదాపు 2 వేల కోట్ల రూపాయలు సబ్సిడీ, టీప్రైడ్ పథకంలో 61 వేల మందికి ప్రోత్సాహకాలు, దళినివాసాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఇప్పటి వరకూ 268 ఎస్సీ గురుకులాలు ఏర్పాటు చేశామన్నారు. ఉద్యోగులతో తమకు ఉన్నద పేగు బంధం. సమైక్య రాష్ట్రంలో ఉద్యోగులకు వెతలు ఎక్కువ, వేతనాలు తక్కువ. ఈరోజు వేతలు కాదు వేతనాలు ఎక్కువ. 8 ఏళ్లలో రెండు సార్లు వేతన సవరణ, 2017లో 43 శాతం, 2020లో పిఆర్సీ అమలు చేశాం. తెలంగాణ ఉద్యోగులు దేశంలోనే అత్యధికంగా జీతాలు తీసుకుంటున్నారని అన్నారు.

### వైద్యం, ఆరోగ్యం, విద్య

హైదరాబాద్‌లో 4 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, ఆరోగ్య శ్రీ ద్వాగర 6,400 కోట్ల రూపాయల ఖర్చుతో 15 లక్షల మందికి సేవలు అందించాం. నూతనంగా 29 మెడికల్ కాలేజీల ఏర్పాటు చేశాం, మెడికల్ కాలేజీల్లో మొత్తంగా 6,590 ఎంబిబిఎస్ సీట్లు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 43 డయాలసిస్ కేంద్రాలు, ఒక్కో పల్లెకు 20 లక్షల రూపాయలతో పలెలన దవాఖానాల భవనాలు నిర్మించాం. ఇక 13,528 కోట్ల రూపాయలతో ప్రతీ గ్రామానికి కనీసమౌలిక సదుపాయలు కల్పన, నూతన గ్రామం పంచాయితీ చట్టాం అమలు, పట్టణాలకు 3,800 కోట్ల రూపాయలు అందించడం జరిగింది. మిషన్ భగీరథకింద ప్రతీ ఇంటికీ స్వచ్ఛమైన నీటి సరఫరా చేస్తున్నామన్నారు.

### శాంతిభద్రతలు

రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాంతిభద్రతల పటిష్టతమై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. పోలీసులకు నూతన వాహనాలు, ఉద్యోగాల భర్తీ, అంతర్జాతీయ స్థాయి కమాండ్ కంట్రోల్ సెంటర్ , మహిళల భద్రకు షీ టీమ్స్, భరోసా కేంద్రాల ఏర్పాటు, ట్రాఫిక్ పోలీసులకు ప్రత్యేకంగా 30 శాతం అలవెన్స్, 10 లక్షలకుపైగాసీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం, అలాగే సింగరేణి కార్మికులకు విరమణ వయసు 61 సంవత్సరాలు పెంచాం, బోనస్ వంటివి అమలు చేస్తున్నాం. పరిశ్రమలు విషయంలో విప్లవాత్మక టిఎస్ ఐపాస్ చట్టం తీసుకొచ్చాం. ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ అగ్రగామిగా ఉంది. దిగ్గజ కంపెనీలకు హైదరాబాద్ కేంద్రంగా ఉంది. పరిపాలనా సౌలభ్యం కోసం మరింత మెరుగైన పౌరసేవల కోం జిల్లాల విభజన చేశాం. అధికారానిన వికేంద్రీకరించి ప్రజల వద్దకు సుపరిపాలన తీసుకెళ్లామని మంత్రి కెటిఆర్ అన్నారు.

## పిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవికి మళ్లీ నోటీసులు

8న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవికి పోలీసులు మరోసారి నోటీసులు ఇచ్చారు. సికింద్రాబాద్‌లోని మార్కెట్ పోలీసులు శనివారం నాడు గాంధీ భవన్‌కు వచ్చి మల్లు రవికి నోటీసులు అందజేశారు. సిఎం కెసిఆర్ ఫోటోను మార్ఫింగ్ చేసి ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారన్న అభియోగం పై బిఆర్ఎస్ నాయకుడు చేసిన ఫిర్యాదుపై నమోదైన కేసులో మల్లు రవికి మార్కెట్ పోలీసులు నోటీజులు జారీ చేశారు. ఈ నెల 8న విచారణకు రావాలని కోరారు. కాగా కాంగ్రెస్ వార్ రూం తాలూకు పరిణామాల నేపథ్యంలో సిసిఎస్ సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో మల్లు రవి ఇది వరకే విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఈ కేసులో కనుగోలు సునీల్ సహా మరో ముగ్గురిని కూడా సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు విచారించడం విదితమే. మార్కెట్ పోలీసు స్టేషన్‌లో మరో ఫిర్యాదు రాగా దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు మల్లు రవికి తాఖీదులు ఇచ్చారు.

### కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టడమే సాధించేది ఏమీలేదు

కాగా తనకు మార్కెట్ పోలీసులు నోటీసులు జారీ చేయడంపై మల్లు రవి స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీని ఇబ్బందులకు గురిచేయడం మినహా పోలీసులు సాధించేది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ వార్ రూంకు సంబంధించి ఇప్పటికే తాను సైబర్ క్రైం పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యానని, ఇప్పుడు తాజాగా మరోసారి నోటీసులు ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ నోటీసుపై వివరణ ఇచ్చేందుకు తాను కచ్చితంగా వెళతానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ వార్ రూంలోని ఘటనలకు తానే పూర్తి బాధ్యుడునని ఆయన మరోమారు స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్ ఒడిశా నేత అర్జున్‌దాస్ రోడ్డు ప్రమాదంలో మృతి: కెసిఆర్ సంతాపం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 4:** బిఆర్ఎస్ పార్టీ, ఒడిశా నేత, మాజీ ఎమ్మెల్యే అర్జున్‌దాస్ శనివారం రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు. అర్జున్‌దాస్ మరణం పట్ల బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మధ్యాహ్న భోజన కుక్ కమ్ హెల్పర్ వేతనం పెంపు

రూ. 1000 నుంచి రూ. 3000 పెంపు

అమలుపై స్పష్టత ఇవ్వని సర్కార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం వండుతున్న కుక్ కమ్ హెల్పర్స్‌కు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారికి ఇప్పటి వరకు ఇస్తున్న గౌరవ వేతనం రూ. 1000ని కాస్త రూ. 3000 పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన జీవో నంబర్ 8ను విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ శుక్రవారం జారీ చేశారు. మధ్యాహ్న భోజనం(పీఎం పోషన్) అమలులో భాగంగా కుక్ కమ్ హెల్పర్స్‌కు ఇస్తున్న వేతనం రూ. 1000 నుంచి రూ. 3000 లకు పెంచుతున్నట్టు సీఎం కేసీఆర్ గత ఏడాది మార్చి 15న జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించారు. వాటికి సంబంధించిన ప్రతిపాదనలను పాఠశాల విద్య డైరక్టర్ ప్రభుత్వానికి సమర్పించగా.. ప్రస్తుతం అమలు చేస్తున్న రూ. 1000(కేంద్రం రూ. 600.. రాష్ట్రం రూ. 400) ను కాస్త ఇకపై రూ. 3000కి పెంచనున్నారు. అయితే వాటిలో కేంద్రం వాటా రూ. 600 కొనసాగుతుండగా.. రాష్ట్రం వాటాగా రూ. 2400ను ఇవ్వనున్నారు. అంటే కేంద్రం ఇచ్చే నిధులు కాకుండా అదనంగా ఒక్కో హెల్పర్ కమ్ కుక్‌కు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 2000 చెల్లించనుంది. రాష్ట్రంలో 54,201 మంది కుక్ కమ్ హెల్పర్స్ పనిచేస్తున్నారు. కుక్ కమ్ హెల్పర్స్‌కు పెంచిన వేతనాలను ఎప్పటి నుంచి అమలు చేయనున్నారనే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులో పేర్కొనలేదు. కానీ వారికి ప్రస్తుతం ఇస్తున్న వేతనం రూ. 1000 నుంచి రూ. 3000 పెంచుతున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.




ఎలక్ట్రిక్ వాహనాల ర్యాలీ సందర్భంగా పీపుల్స్ ప్లాజా నుంచి హైటెక్స్ మార్గం వరకు ట్రాఫిక్ ఆంక్షలపై ఫొటో

## ఎలక్ట్రిక్ వాహనాల ర్యాలీ

పీపుల్స్ ప్లాజా నుంచి హైటెక్స్ మార్గంలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** పెట్రోల్, డీజిల్ వాహనాల వల్ల వెలువడుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించేందు కు ఆదివారం నాడు నగరంలో ఎలక్ట్రిక్ వాహనాల ర్యాలీ జరగనుంది. పీపుల్స్ ప్లాజా నుంచి హైటెక్స్ వరకు జరగనున్న ఈ ర్యాలీలో 500లకు పైగా ద్విచక్ర వాహ నాలు, కార్లు పాల్గొననున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు ఓ సంస్థ ఈ ర్యాలీని నిర్వహిస్తోంది. ఈ ర్యాలీ పురస్కరించుకుని మధ్యాహ్నం రెండు గంట ల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోటరీ, ఖైరతాబాద్ చౌరస్తా, పంజగుట్ట చౌరస్తా, నాగార్జున సర్కిల్, కెబిఆర్ పార్క్, జూబ్లీహిల్స్ చెక్ పోస్టు, రోడ్ నంబర్ 45 కేబుల్ బ్రిడ్జి, మాదాపూర్, హైటెక్స్ వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో వుంటాయి. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో వున్న ప్రాం తాలలో సాధారణ ట్రాఫిక్‌ను ఇతర మార్గాలలో మళ్లిస్తారు. ఇదే సమయంలో ఖైరతాబాద్ చౌరస్తా, పంజగుట్ట చౌరస్తా, నాగార్జున సర్కిల్, కెబిఆర్ పార్క్, జూబ్లీహిల్స్ చెక్ పోస్టు, రోడ్ నంబర్ 45 కేబుల్ బ్రిడ్జి వద్ద ఆంక్షల సమయంలో ట్రాఫిక్ జాంలు తలెత్తే వీలుంది. ఈ ప్రాంతాలలో ప్రయాణాలు సాగించే వాహనదారులు ఆంక్షల సమయంలో ఇతర మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

## బిసిల ఆత్మగౌరవ భవనాలకు సర్కారు చేయూత

- వంజరి భవనం భూమిపూజకు హాజరైన మంత్రులు గంగుల, శ్రీనివాస్‌గౌడ్, తలసాని తదితరులు

**హైదరాబాద్ (ఉప్పల్), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** వంజరి కులస్థుల అభ్యున్నతికి ప్రభుత్వం తమ వంతు కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఉప్పల్ భగాయత్‌లో వంజరి కుల ఆత్మగౌరవ భవనం భూమి పూజలో మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, వి.శ్రీనివాస్ గౌడ్, బిసి కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, బేతి సుభాష్‌రెడ్డి, డిప్యూటి మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి తదితరులతో కలిసి ఆయన భూమి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ మాట్లా డుతూ ప్రభుత్వం వెనుక బడిన వర్గాలకు భూమి కేటాయించి భవనాలు నిర్మిస్తుం దని, అన్ని వర్గాలకు తమ వంతు చేయూత అందిస్తుం దన్నారు. వంజరి కులస్థులకు ఆత్మ గౌరవ భవనానికి ఉప్పల్ భగాయత్‌లో ఒక ఎకరా స్థలం, రూ.కోటి నగదు మం జూరు చేసినట్లు తెలిపారు. మంత్రి శ్రీనివాస్‌యాదవ్, వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అన్ని కుల సంఘాలకు భవనాలు నిర్మించి వారికి చేయూత అందిస్తు న్నామ న్నారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో దాతల సహకారంతో ఇందులోనే కల్యాణ మండపం, హాస్టల్ నిర్మించు కోవాలని సూచిం చారు. పేద విద్యార్థు లకు హాస్టల్ ఎంతో ఉపయోగ పడుతుందని, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉం టుందని తెలిపారు. ఈ సందర్భంగా వంజరి సంఘం ఆత్మగౌరవ భవనానికి భూమి పూజ చేశారు. దాతల సహకారంతో భవనం నిర్మించు కోవాలని చెప్పారు. కల్యాణ మండపం, పేద విద్యార్థులకు హాస్టల్ కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం అధ్యక్షుడు కాలేరు నరేందర్, ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్, ముత్తయ్య, విశ్వనాథం, కరిపె ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, గడ్డం రవికుమార్, పలువురు వంజరి కులస్థులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



వంజరి ఆత్మగౌరవ భవనం భూమిపూజలో అభివాదం చేస్తున్న మంత్రులు గంగుల కమలాకర్, వి.శ్రీనివాస్‌గౌడ్, తలసాని, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, బేతి తదితరులు

## మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 4,236 మంది

365 మందికి జైలు, 3,680 మందికి జరిమానాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** జంట నగరాలలో మద్యం తాగి వాహనాలను నడిపే వారిని కట్టడి చేసేందుకు పోలీసులు ఓవైపు వరుసగా డ్రంకన్ డ్రైవ్ దాడు లు నిర్వహిస్తున్నా మరోవైపు మందు బాబుల ఆగడాలు మాత్రం కొనసాగుతూనే వున్నాయి. గత జనవరి నెలలో నగర వ్యాప్తంగా ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రం కన్ డ్రైవ్ దాడుల్లో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ 4236 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వీరందరిని ఎర్రమంజిల్‌లోని కోర్టులో హాజరు పరచగా ఇం దులో 365 మందికి కోర్టు జైలు శిక్ష విధించగా 3680 మందిపై ఛార్జిషీట్ దాఖలు చేశారు.

కాగా ఇందులో నలుగురికి 15 రోజులు, ఒకరికి 12 రోజులు, ఏడుగురికి 10 రోజులు, ఆరుగురికి ఎనిమిది రోజులు, 10 మందికి వారం రోజులు, 28 మందికి ఆరు రోజులు, 72 మం దికి ఐదు రోజులు, 76 మందికి నాలుగు రోజులు, 64 మందికి మూడు రోజులు, 86 మందికి రెండు రోజులు, 11 మందికి ఒక రోజు జైలు శిక్ష విధించారు. జైలు శిక్ష పడ్డ వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

ఇదే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వెళుతూ 537 మంది దొరికిపోగా వీరికి ఆరు లక్షల 14 వేల రూపాయలు, 112 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ ప ట్టుబడగా వీరికి 4500 రూపాయలు, నంబర్ ప్లేట్లను మార్చిన నేరంలో 23 మంది దొరికిపోగా వీరికి 31,400 రూపాయలు, తీవ్రమైన ధ్వని కాలుష్యం వెదజల్లుతు న్న ఘటనలో ఒకరు పట్టుబడగా అత నికి 1100 రూపాయలు, పత్రాలు లేకుండా వాహనాలు నడుతున్న కేసులో దొరికిపోయిన ఇద్దరికి 3400 రూపాయలు, ఇతర కేసుల్లో 44 మంది పట్టుబడగా వారికి 48,200 రూపాయల జరిమా నా విధించారు. మొత్తం మీద మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి కోర్టు 94,16,560 రూ పాయల జరిమానా విధించింది.

## కెసిఆర్ పథకాలను దేశవ్యాప్తంగా కోరుతున్నారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పథకాలను దేశ వ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నారని, ప్రతి పథకంలోనూ పేదరిక నిర్మూలన తప్ప, రాజకీయ కోణం లేదని సభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం బడ్జెట్ సమావేశాలు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. సమావేశం ప్రారంభం కాగానే గవర్నర్ ప్రసంగానికి దన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని సండ్రవెంకట వీరయ్య ప్రవేశపెట్టగా, మరో సభ్యులు కె.వి.వివేకానంద బలపరిచారు. అనంతరం సండ్రవెంకట వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ ఒకప్పుడు కరువుకు నిలయంగా ఉందని, ఇప్పుడుఅన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. సిఎం నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కెసిఆర్ నిరంతర కృషితోనే సాధ్యమైందన్నారు. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా మారిందన్నారు. కంటి వెలుగు లాంటి కార్యక్రమాలు పం జాబ్, ఢిల్లీలో చేపడతామని ఆప్ అధినేత కేజ్రీవాల్ ప్రకటించారన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిఅండగా నిలుస్తున్నామన్నారు. దేశానికి అన్నంపెట్టే అన్న దాతగా మారిందన్నారు. దళితబంధుద్వారా ఎంతో వృద్ధిచెందుతుందన్నారు.

### కెసిఆర్ వంటి నేత ఏపికి కావాలంటున్నారు: కెపి వివేకానందా

తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి ఎక్కడా జరగడం లేదని సభ్యులు కెపి వివేకానంద అన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాతతో పోలిస్తే ఇప్పుడు విద్యుత్ సమస్యలు లేవన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి లాంటి ఏపికి ఉంటే

### భారత్‌కు తెలంగాణ రోల్ మోడల్‌గా మారింది

### ధన్యవాద తీర్మానంపై వెంకటవీరయ్య, వివేకానంద

పోలవరం పూర్తయ్యేది అన్నారు. కెటిఆర్ లాంటి మంత్రి ఉంటే తమకు సైతం ఎన్నో కంపెనీలు వచ్చేవని అక్కడ ప్రజలు భావిస్తున్నారన్నారు. ఏపిలో ఎన్నో నగరాలు ఉన్నాయన్నారు. తిరుపతి, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్టణం లాంటి ఉన్నాని కానీ అభివృద్ధి లేదన్నారు. తెలంగాణలో ఎంతో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందన్నారు. బిజెపిలు 1984 రెండు స్థానాలతో మొదలు పెట్టారు. మళ్లీ అక్కడికే పోతారన్నారు. అభివృద్ధి జరుగుతున్న హైదరాబాద్‌పై ఐటి దాడులు ఎందుకు చేస్తున్నారన్నారు. హిడన్‌బర్గ్ స్టేట్ మెంట్ రాకముందే తాము ఎత్తిచూపామని, నవంబరు 24, 2021 ప్రధానమంత్రి శ్రీలంక ప్రధానితో ఫైట్ చేసి, ఆదాని గ్రూప్‌కు ఇవ్వాలి అంటున్నారన్నారు. వ్యాపారస్తులు, వ్యాపారంచేస్తున్న దాడులుచేస్తున్నామన్నారు. న్యాయంగా వచ్చే మొత్తాలను ఇవ్వడం లేదన్నారు. గవర్నర్ ప్రసంగం దేశం మొత్తం అర్థమవుతుందని, కానీ తెలంగాణలో ఉన్న ప్రతిపక్షాలకు అర్థం కావడంలేదన్నారు. దేశవ్యాప్తంగా కెసిఆర్ లాంటి నాయకులు కావాలని కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఐటి దాడులు ఉద్దేశ్యపూర్వకమైనవే అన్నారు. దేశంలో హైదరాబాద్ మినహా ఏ నగరంలో అభివృద్ధి జరగడం లేదని, రాష్ట్ర అభివృద్ధి, హైదరాబాద్ ప్రగతిని అడ్డుకునేందుకు ఐటి దాఉలు అన్నారు. కేంద్రం ఆదాని లాంటి వాళ్లకు లబ్ది చేకూరుస్తుందన్నారు. కాగా ఆదాని సంస్థల వ్యవహారం, రాష్ట్రంలో ఐడి దాడులపై మాట్లాడుతున్న సందర్భంగా బిఆర్ఎస్, బిజెపి సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుతంది. ఈ సందర్భంగా స్పీకర్ జోక్యం చేసుకుని గవర్నర్ ప్రసంగంపై దన్యవాదలు తెలిపే అంశంపై మాట్లాడాలన్నారు. అయితే ఇది తెలంగాణ అభివృద్ధికి సంబంధించిదని, కేంద్రం అభివృద్ధిని అడ్డుకుంటుందన్నారు. ప్రధానమంత్రి సన్నిహితులకు సంబంధించిన సంస్థలపై ఈడి, ఐటి దాడులు ఉండవన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులు ఉద్దేశ్యపూర్వకమైనవేనని అన్నారు. అనంతరం సభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రవేవపెట్టిన తీర్మానాన్ని బలపరస్తున్నట్లు తెలిపారు.

## పోలీసు ఉన్నతాధికారులతో డిజిపి విడియో కాన్ఫరెన్స్

- నేర పరిశోధనలు, ఫంక్షనల్ వర్టికల్స్, పిడి చట్టం అమలు, కోర్టు కేసులపై సమీక్ష

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** డిజిపి అంజనీ కుమార్ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా గల పోలీసు ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేర పరిశోధనలు, ఫంక్షనల్ వర్టికల్స్, పిడి చట్టం అమలు, కోర్టు కేసులతో పాటు రైతుల ఆత్మహత్యలు తదితర అంశాలపై డిజిపి జిల్లాల ఎస్‌పిలు, క మిషనర్లు, రేంజిల డిఐజిలు, ఐజిలతో సమీక్షించారు. రాష్ట్రంలో నేరాల నివారణ, నేరగాళ్లకు శిక్షలు పడేలా చూడడంలో పోలీసుల పనితీరు భేషుగ్గా వుందని డిజిపి కితా బునిచ్చారు. కోర్టు కేసులపై నిరంతరం సమీక్షిస్తూ, ఎక్కడా కోర్టు దిక్కరణలు జరగకుండా చూడాలని ఆయన ఆదేశించారు. విజిటింగ్ వీసాలపై వచ్చే విదేశీయులపై నిఘా వుంచాలని, అనుమతి లేని కార్యక్రమాల్లో వారు పాల్గొనకుండా చూడాలని ఆయన కోరారు. పిడి చట్టం ప్రయోగం విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధానం అ మలు కావాలని, ఈ విషయంలో ఎక్కడా తేడా రావద్దని, కోర్టుల ఆదేశాలు అమలయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. ప్రజా జీవనానికి భంగం కలిగించే వారి విషయంలో



పోలీసు ఉన్నతాధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిజిపి అంజనీ కుమార్

కఠినంగా వుండాలని, ఈ విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించ వద్దని ఆయన కోరారు. వచ్చే వారం జరగనున్న శివరాత్రి సందర్భంగా అన్నిచోట్ల ఏర్పాట్లు సవ్యంగా వుండేలా చూడాలని ఆయన ఆదేశించారు. పోలీసు భర్తీలు ముగింపు దశకు చేరుకున్నందున త్వరలోనే ట్రైనీలు శిక్షణా కాలేజీలకు వచ్చే వీలుందని, ఈ క్రమం లో కాలేజీలలో మౌలిక వసతులపై ఆయా ప్రాంతాల అధికారులు నిఘా వుంచి అన్ని సవ్యంగా వుండేలా చూడాలని డిజిపి ఆదేశిం చారు. శిక్షణా కాలేజీల ప్రిన్సిపాళ్ల తో ముందుగానే సమావేశమై ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన కోరారు. ఇదే సమావేశంలో పిడి చట్టం అమలు సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రభుత్వ ప్లీడర్ ముజిబ్ పోలీసు అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో మహిళా భద్రతా విభాగం అదనపు డిజి శిఖా గోయల్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్, జోనల్ ఐజిలు చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణకు నిధులను విడుదల చేయండి

ముఖ్యమంత్రి కెసిఆర్‌కు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ

గతంలో కేటాయించిన

రూ.500 కోట్లను విడుదల చేయలేదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరానికి తలమానికంగా రూ.26వేల కోట్లకు పైగా అంచనా వ్యయంతో దాదాపు 350 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న రీజినల్ రింగు రోడ్డుకు భూసేకరణకు సంబంధించి నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సిఎం కెసిఆర్‌కు కోరారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీకి అనుగుణంగా ఆర్ఆర్ఆర్ భూసేకరణ వ్యయంలో 50శాతం నిధులను ఎన్‌హెచ్ఏకి డిపాజిట్ చేయాలని లేఖలో కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తి నిర్మాణ వ్యయాన్ని కేంద్రం భరిస్తుండగా, భూసేకరణ వ్యయంలో మాత్రం 50శాతం ఖర్చును కేంద్రం, మిగిలిన 50శాతం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరించేలా ఇరు ప్రభుత్వాలు అంగీకరించిన విషయాన్ని లేఖలో ప్రస్తావించారు. ప్రధాని మంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం భారతమాల పరియోజనలో భాగంగా గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేను నిర్మించడమే కాకుండా, దీనికి సంబంధించిన గెజిట్‌ను విడుదల చేసిన అంశాన్ని ప్రస్తావించారు. దీనికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వ రవాణా, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శికి ఐదుసార్లు లేఖలు రాయడం, ఉత్తర, ప్రత్యుత్తరాల్లో భాగంగా ప్రభుత్వ కార్యదర్శి లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారన్నారు. అయినప్పటికీ భూసేకరణ వ్యయానికి సంబంధించిన విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు రాలేదన్నారు. 2022-23లో ఈ ప్రాజెక్టుకు రూ.500కోట్లు కేటాయించినప్పటికీ నిధులను విడుదల చేయలేదన్నారు. ఈ ప్రాజెక్టు కారణంగా హైదరాబాద్ నగరానికి వచ్చి, వెళ్లే వాహనాల రద్దీని నియంత్రించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా గణనీయమైన అభివృద్ధి సాధిస్తారని, మెజారిటీ ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ఇళ్ల సౌకర్యం, నూతన టౌన్‌షిప్‌లు, పారిశ్రామిక వాడలు, ఐటి సంస్థలు, పర్యాటక కేంద్రాలు, ఎంటర్‌టైన్‌మెంట్ పార్కులు, మాల్స్ నిర్మాణం, తదనుగుణంగా ఫార్మింగ్ సముదాయాల నిర్మాణాల వంటి వివిధ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ రింగ్ రోడ్డు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. భూసేకరణ నిమిత్తమైన తదుపరి త్రిడి గెజిటెడ్ నోటిఫికేషన్ ప్రచురించేందుకు సర్వే ముగిసినందున సకాలంలో మార్చి 2023లోపల ప్రభుత్వ భూసేకరణ 50శాతం వ్యయాన్ని ముందుకు రావట్లుంటే, ఇంతకుముందు ప్రచురించిన 3 గెజిటెడ్ నోటిఫికేషన్ వృధా అయిపోతుందన్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుకోవాలన్నారు. ఇది జరిగితే ప్రాజెక్టు ప్రారంభం అసాధారణం మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు తెలంగాణ ప్రభుత్వం అంగీకరించిన విధంగా 50శాతం నిధులను డిపాజిట్ చేయాలన్నారు. ఈ ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేసేందుకు సహకరించాలని కిషన్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# శ్రీచైతన్య స్కూల్‌కు ఎన్‌డిసిపిఎ జాతీయ అవార్డులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** భారతదేశంలో విద్యావేత్తలు మరియు వివిధ రంగాలలో ప్రావీణ్యంను గడించిన వారిని గుర్తించి గౌరవించే ప్రతిష్ఠాత్మక నార్త్ ఢిల్లీకల్చరల్ అకాడమి(ఎన్‌డీసీపీఏ) వారు తమ 10వ వార్షికోత్సవం సందర్భంగా 2022-23 సంవత్సరానికిగాను దేశంలో పేరుగాంచిన విద్యా సంస్థ శ్రీచైతన్య స్కూల్స్‌కు బెస్ట్ స్కూల్ ఇన్ ఇండియాగానూ, శ్రీచైతన్య డైరెక్టర్ సీమ గారిని బెస్ట్ ఎకడమిక్



డైరెక్టర్‌గానూ ప్రకటించారు. శ్రీచైతన్య స్కూల్ విద్యా రంగంలో దశాబ్ధాలుగా సాధిస్తున్న అత్యుత్తమ ఫలితాలు, లక్షలాది మంది విద్యార్థులకు అందిస్తున్న సేవలు, వారిని ఆల్‌రౌండర్లుగా తీర్చిదిద్దుతున్న విద్యా విధానాలను పరిగణించి ఈ అవార్డులను ప్రకటించడం జరిగిందని ఎన్‌డీసీపీఏ సంస్థ పేర్కొంది. ఫిబ్రవరి 4, 2023న హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని తాజ్‌డెక్కన్ హోటల్‌లో అత్యంత వైభవంగా జరిగిన ఈ జాతీయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో తెంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, తెలంగాణ టూరిజం డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా మరియు ఢిల్లీ కల్చరల్ అకాడమీ ప్రతినిధులు బింగి నరేంద్ర గౌడ్, డాక్టర్ విజయ్‌కుమార్ చేతుల మీదుగా శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సీమ మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల ఆశీర్వాద బలానికి తమ స్కూలులోని సిబ్బంది యొక్క అంకిత భావంతో కూడిన కృషి, తమ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సహకారాం మరియు తమ పాఠశాల యొక్క తిరుగులేని కరిక్యులమ్‌తోడై తమకు ఇంతటి విజయాన్ని సాధించి పెట్టాయని అన్నారు. ఈ అవార్డులను అందుకోవడం ఆనందంగా ఉందని పేర్కొంటూ ఎన్‌డీసీపీఏ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీసీపీఏ ప్రతినిధులు శ్రీచైతన్య స్కూల్ ఛైర్మన్ డాక్టర్ బీఎస్ రావు, ఛైర్‌పర్సన్ ఝూన్సీలక్ష్మీబాయి, డైరక్టర్లు నాగేంద్ర, సుష్మ, సెంట్రల్ ఆఫీసు సిబ్బంది. ఏజీఎంలు, ప్రిన్సిపాల్స్, డీన్స్, ఇన్‌ఛార్జులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అదానీ ఆస్తులపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌తో విచారణ జరిపించాలి: విహెచ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఆదానీ ఆస్తులపై సుప్రింకోర్టు చీఫ్ జస్టిస్‌తో విచారణ జరిపించాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ మీడియా సమావేశంలో టిపిసిసి సెక్రటరీ కోట్ల శ్రీనివాస్, లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ మోడి ప్రధాని అయిన తరువాత కేవలం బడా వ్యాపారవేత్తలకే ప్రయోజనం చేకూరుతుందన్నారు. సామాన్యులకు ఒరిగింది ఏమీలేదన్నారు.కోటీశ్వరులకి మాత్రం బ్యాంకులు లక్షల కోట్లు అప్పులిస్తాయన్నారు. పేదలకు, రైతులకు మాత్రం రుణాలు ఇవ్వవవని, ఇచ్చిన కట్టే వరకు పీడించుకుంటాయన్నారు. ఆదాని పేర్లు పడిపోవడం వల్ల బ్యాంకుల మీద ఎలాంటి ప్రభావం ఉండదని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అంటున్నారు. వాస్తవాలు అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. దేశంలో పోర్టులు, బొగ్గుగనులు, స్టీల్ ప్లాంట్లు అన్ని అమ్మకానికి పెట్టేస్తున్నారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కూడా అమ్మేస్తున్నారన్నారు. దేశంలోనే అతిపెద్ద ఉక్కు ఫ్యాక్టరీ, గంగవరం పోర్టురు ఎవడబ్బ సొమ్ము అని అమ్మేస్తున్నారన్నారు. ఆదాని ఆస్తులపై సుప్రింకోర్టు చీఫ్ జస్టిస్ విచారణ చేపించాలని, ఈనెల 15న తరువాత విశాఖకు వెళ్లి అన్ని పార్టీల నేతలతోకలిసి ఆందోళనలో పాల్గొంటానని, ఈ ప్లాంట్‌లు ప్రభుత్వం ఆధీనంలో ఉండాలన్నారు.

# క్రిమినల్, సివిల్ కేసుల్లో ఫోరెన్సిక్ సైన్సెస్ ఆవశ్యకత అత్యవసరం

## సుప్రీంకోర్టు మాజీ సిజె జస్టిస్ యుయు లలిత్

## నల్సార్‌లో జరిగిన 15వ ట్రూత్ ల్యాబ్స్ వార్షికోత్సవంలో

## పాల్గొన్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** క్రిమినల్, సివిల్ కేసుల్లో ఫోరెన్సిక్ ఆవశ్యకత ఎంతో ఉందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యూ.యూ.లలిత్ అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ లాయూనివర్సిటీలో 15వ ట్రూత్ ల్యాబ్స్ వార్షికోత్సవ కార్యక్రమం, జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఫోరెన్సిక్ సెన్సెస్ ప్రభావంతమైన వినియోగం చట్టపాలనను నిర్ధారించటం, సమగ్ర న్యాయాన్ని అందించటం, ప్రజావిశ్వాసాన్ని పెంచటం అని అన్నారు. ప్రైవేట్ ల్యాబ్ అయినా ట్రూత్ ల్యాబ్స్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. సాధారణంగ ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించే పనిని ముందుకు తీసుకవెళ్లారని న్యాయాన్ని అందించటంలో, సత్యాన్ని వెలికితీయటం చాలా ముఖ్యమన్నారు. ట్రూత్ ల్యాబ్స్ వృత్తిపరమైన పనిని కాలపరిమితిలో చేస్తున్న ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. ట్రూత్ ల్యాబ్స్ చైర్మన్ డాక్టర్ గాంధీ సిపిఖాజా 2007సంవత్సరంలో పదవి విరమణ తరువాత తన అధికార పదవిలో తన జీవితాన్ని ట్రూత్ ల్యాబ్స్‌ను నెలకొల్పి 15ఏళ్లలో దేశంలోని ఆరు నగరాల్లో విస్తరించటం జరిగిందన్నారు. ఈ ల్యాబ్స్‌కు ప్రైవేట్ రంగంలో ప్రత్యేకత ఉందన్నారు. ఇప్పటి వరకు 24వేల కేసులను క్లియర్ చేయటం జరిగిందని ఆయన వివరించారు. మాజీ న్యాయమూర్తి వెంకటాచలయ్య మాట్లాడుతూ న్యాయ నిర్వాహణలో ఫోరెన్సిక్ సైన్స్‌కు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు.

ట్రూత్ ల్యాబ్స్ చేస్తున్న కృషిని అభినందించారు. పరిశోధనలకు కొత్త మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీని ఏకీకృతం చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. న్యాయం ప్రకారం న్యాయం వ ం రి ం త సమర్ధవంతమైన పరిపాలనను రూపొందించటంలో ప్రధానమైందన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ రంగంలో మంచి పురోగతి సాధించామన్నారు. హైవేలు, ఇతర క్లిష్ట ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగినపుడు నేరాలు జరిగే ప్రదేశాన్ని పరిరక్షించటంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. నల్సార్ లా యూనివర్సిటీ చాన్స్‌లర్, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ మాట్లాడుతూ దేశంలో ఫోరెన్సిక్ సైన్స్ క్రిమినల్ కేసులు, మానవ అక్రమ రవాణా వంటి ట్రాన్స్‌పోర్టు నేరాలను ఎదుర్కోనటంలో ఆయన గణనీయమని కృషి చేశారని అన్నారు. వైల్డ్ లైఫ్ ట్రాఫికింగ్ ఆరంభమైందని, ట్రూత్ ల్యాబ్స్ వంటి సంస్థలు తమ పనిని కొనసాగించాలన్నారు. ట్రూత్‌ల్యాబ్స్ ఫోరెన్సిక్ సైన్స్‌లో సాధించిన ఫలితాల్లో అనుభవజ్ఞులైన 75మంది యువ నిపుణుల బృందం చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. దేశ విదేశాల్లో విద్యా సంస్థలు కోర్టులు, వ్యాపారం ఆర్థిక సంస్థలతో ట్రూత్ ల్యాబ్స్ సహకారాన్ని ఆ ల్యాబ్స్ చైర్మన్ డాక్టర్ గాంధీ సిసి ఖాజా తెలిపారు. నల్సార్‌లో నిర్వహిస్తున్న ఫోరెన్సిక్ సైన్సెస్‌లో మాస్టర్ కోర్సులకు, బంగారు పతకాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నల్సార్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ న్యాయమూర్తులు జగన్నాధరావు, పివి రెడ్డి, భవానిప్రసాద్, తెలంగాణ డిజిపి అంజనీకుమార్, నల్సార్ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు, లోకసత్తా వ్యవస్థాపకులు జయప్రకాశ్‌నారాయణ, ,ఇండియా బార్ అసోసియేషన్ అధ్యక్షులు




**శామీర్‌పేటలోని నల్సార్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్, పాల్గొన్న పలువురు న్యాయమూర్తులు, మాజీ న్యాయమూర్తులు, తదితరులు**

ప్రశాంత్‌కుమార్, మాజీ ఐపిఎస్ అధికారులు కమల్‌కుమార్,అంజనేయరెడ్డి, రాంమోహన్‌రావు, రఘురామ్, ఉమాపతి, నారాయణరెడ్డి, అనుభవజ్ఞులైన పోలీసు అధికారులు, న్యాయ, వైద్య విభాగాలకు చెందిన పలువురు విద్యావేత్తలు పాల్గొన్నారు.

# పిటి ఉష అకాడమీలో అక్రమ నిర్మాణాలు

- కబ్జాకోరుల బెదిరింపులకు హడలిపోతున్న అథ్లెట్లు
- కేరళ సిఎంకు ఫిర్యాదు చేసినా చర్యల్లో జాప్యం
- మీడియా ముందే పిటి ఉష కన్నీటిపర్యంతం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** అథ్లెటిక్ దిగ్గజం, భారత ఒలింపిక్‌సంఘం అధ్యక్షురాలుపిటి ఉష శనివారం మీడియాముందే కన్నీటిపర్యంతం అయింది. ఆమె స్థాపించిన అకాడమి క్యాంపస్‌లో అక్రమ నిర్మాణాలు యధేచ్ఛగా కొనసాగిస్తున్నారని వాపో యింది. కేరళలోని కోజికోడ్‌జిల్లాలో తాను స్థాపించిన అకాడమీలోకి ఆగంతకులు ఆక్రమణలకు పాల్పడుతున్నారని, దీనివల్ల అకాడమీలోని శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ప్రమాదం ఏర్పడు తోందని ఆమె చెప్పారు. న్యూఢిల్లీలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉషా



స్కూల్ ఆఫ్ అథ్లెటిక్స్‌లో ఉన్నవారు ఇలాంటి వేధింపులకు గురవుతున్నారని, రక్షణ పరంగా అనేక హెచ్చరికలు వస్తున్నాయని, రాజ్యసభ సభ్యురాలిగా తాను వచ్చినతర్వాత ఈ ఆక్రమణలు, బెదిరింపులు మరింత ఎక్కువయ్యాయని అన్నారు. గత ఏడాది జులైలోనే పిటిఉషను కేంద్ర ప్రభుత్వం క్రీడాకోటలోరాజ్యసభకు నామినేట్‌చేసింది. కేరళలోని ముఖ్యమంత్రి పినరయి విజయన్ వెంటనే జోక్యంచేసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని, వెంటనే ఆక్రమణలు, చొరబాట్లను నిలిపివేసి నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని, అకాడమిలోని మహిళా అథ్లెట్లకు భద్రత కల్పించాలని కోరారు. ఇపుడు తమ అకాడమిలో 25 మంది ఉన్నారని, 11 మంది ఉత్తరభారత్‌నుంచే వచ్చారని, వారి భద్రత మన కర్తవ్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి తాను లిఖితపూర్వక ఫిర్యాదునుచేసానని చెప్పారు.

క్యాంపస్‌లో చెత్తను అత్యధికంగా డంప్‌చేస్తున్నారని, డ్రగ్‌మాఫియానుంచి కూడా తమకు బెదిరింపులు వస్తున్నాయని, స్థానిక పంచాయతీ పాలకవర్గం మాత్రం ఇప్పటికీ క్యాంపస్‌కు ప్రహరీగోడ నిర్మించుకుందామంటే అనుమతించడంలేదని వాపోయింది. క్యాంపస్ మధ్యలోనే అక్రమ నిర్మాణంజరిగిందని, ఇదేమిటని ప్రశ్నిస్తే పంచాయతీ అదికారుల అనుమతులు ఉన్నాయని చెప్పిందని, స్కూలు యాజమాన్యం ప్రశ్నిస్తే వారు దౌర్జన్యానికి దిగారని ఉష చెప్పింది. 30 ఎకరాల స్థలంలో ఉషా స్కూల్ ఆఫ్ అథ్లెటిక్స్ ఏర్పాటయిందని ఊమెన్‌చాంది ప్రభుత్వం 30 ఏళ్లకు లీజుగా తమకు ఇచ్చిందని చెప్పారు.

ప్రతి రాజకీయపార్టీకూడా తనను ఇపుడు రాజకీయ ప్రత్యర్థిగా చూస్తోందని వామె చెప్పింది. కాంగ్రెస్ తాను సిపిఎం సానుభూతిపరురాలని చెపుతుంటే సిపిఎం తాను బిజెపి కార్యకర్తనని చెపుతోందని ఆక్రోశం వెళ్లగక్కింది. తనకు రాజకీయాలు లేవని అందరికీ సాధ్యమైనంతగా సాయం చేయడమే తన కర్తవ్యమని పేర్కొన్నది.

# కిడ్నాప్ కథ సుఖాంతం

**కరీంనగర్, ప్రభాతవార్త :** మూడు రోజుల క్రితం కరీంనగర్ పట్టణం మంకమ్మతోట ప్రాంతం నుండి జయశ్రీ అలియాస్ బ్రహ్మకుమారి అనే మహిళ ఇద్దరు పిల్లలను ఒక బాబు, ఒక పాపను చాక్లెట్లు ఇప్పిస్తా అని నమ్మించి మహారాష్ట్రకు వరకు తీసుకువెళ్ళింది. అక్కడ పిల్లలను అమ్మే ప్రయత్నం చేస్తున్నట్లు పిల్లలు గ్రహించి చాకచక్యంగా వారి దగ్గర ఉన్న చిన్న మొబైల్ ఫోన్‌తో పోలీస్ వారికి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. పోలీస్ వారు చైల్డ్‌లైన్ 1098 వారికి రైల్వే పోలీస్‌కు సమాచారం ఇచ్చి రెస్క్యూ చేయమని చెప్పారు. వెంటనే వారు స్పందించి మహిళా నుండి రెస్క్యూ చేసి బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచారు. వారు వివరాలు సేకరించి , తల్లిదండ్రులకు కరీంనగర్ బాలల సంక్షేమ సమితి వారికి సమాచారం ఇచ్చారు.

పిల్లల తండ్రులు మహారాష్ట్రకి వెళ్ళి పోలీస్ సహాయంతో పిల్లలను తీసుకొని కరీంనగర్‌కు శనివారం ఉదయం బాల రక్ష భవన్‌కు వచ్చారు. చైల్డ్ లైన్ 1098వారు బాలల పరిరక్షణ పథకం వారు సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించి బాలల సంక్షేమ సమితి కరీంనగర్ వారి ఆదేశాల మేరకు తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ ధనలక్ష్మి మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలను ఇవరిని నమ్మి వదిలి వెళ్ళవద్దని అన్నారు.

# కస్బాపేట్, చించ్‌వాడ్ స్థానాల ఉపఎన్నికకు అభ్యర్థులను ప్రకటించిన బిజెపి

## 26న ఆ రెండు స్థానాలకు పోలింగ్

**పుణే, ఫిబ్రవరి 4:** మహారాష్ట్రలోని పుణే జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు శనివారం బిజెపి అభ్యర్థులను ప్రకటించింది. ఈ జిల్లాలోని కస్బాపేట్, చించ్‌వాడ్ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 26న జరగనున్న ఉప ఎన్నికల్లో బిజెపి నుంచి హేమంత్ రసానేను కస్బాపేట్‌కు, చించ్‌వాడ్ స్థానం నుంచి అశ్వినీ జగతప్‌ను బిజెపి రంగంలోకి దించింది. కస్బా నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న సిట్టింగ్ బిజెపి ఎమ్మెల్యే ముక్తాతిలక్, చించ్‌వాడ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే లక్ష్మణ్‌జగతప్ మరణించినందుకు ఈ రెండు నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరపాల్సి వచ్చింది. చించ్‌వాడ్ నుంచి బరిలోకి దిగిన అశ్వినీ జగతప్ స్వర్గీయ లక్ష్మణ్‌జగతప్ భార్య. ఇదిలా ఉండగా హేమంత్ రసానే పేరును బిజెపి ప్రకటించగానే ఆయన అనుయాయులు, పార్టీ కార్యకర్తలు నగరంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. స్వయంగా రసానే కూడా శ్రీమంత్ దగ్‌దుషేత్ హల్వాయి గణపతీ దేవాలయంలో వినాయకుడికి హారతి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్టీకి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానాలకు ఏకగ్రీవ ఎన్నిక కోసం పార్టీ సీనియర్ నేత, డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రంగా కృషి చేశారని, అయితే ఇతర పార్టీల వారు అందుకు సుముఖంగా లేరని అన్నారు. అయితే ఈ రెండు స్థానాలకు జరుగుతున్న ఉప ఎన్నికల్లో బిజెపి రికార్డు స్థాయి మెజారిటీ సాధించి విజయ కేతనం ఎగురవేస్తుందని మీకు హామి ఇస్తున్నానని అన్నారు. ఈ రెండు నియోజకవర్గాలకు జరుగుతున్న ఉప ఎన్నికలకు పార్టీ ప్రకటించిన అభ్యర్థులు హేమంత్‌రసానే, అశ్వినీతాయి జగతప్ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఉప ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ట్వీట్ చేశారు. ఈ రెండు సీట్లకు జరుగుతున్న ఉప ఎన్నికలు ఆయా స్థానాల్లో ఉన్న ఎమ్మెల్యేల మృతి కారణంగా జరుగుతున్నాయని, ఇతర పార్టీల వారు ఈ స్థానాలకు పోటీ చేయవద్దని విజ్ఞప్తి చేస్తూ ఆయన మరో ట్వీట్ చేశారు. ఇదిలా ఉండగా.. శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే)కు మిత్రపక్షమైన మహావికాస్ అఘాడి, ఎన్‌సిపి, కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థులను ప్రకటించలేదు. ఈ ఉప ఎన్నికల ఫలితాలు వచ్చే నెల 2న వెల్లడికానున్నాయి.

# విద్యుత్‌స్తంభాన్ని ఢీకొని ఆటో బోల్తా

- ఆరుగురు కూలీలకు తీవ్రగాయాలు.. ఇద్దరు మహిళల పరిస్థితి విషమం
- క్షతగాత్రులకు సేవలందించిన తాడ్వాయి పోలీసు అధికారులు

**తాడ్వాయి, ప్రభాతవార్త :** పొట్ట కూటికోసం కూలీనాలీ చేసుకుంటూ కుటుంబాలకు వెళ్లదీస్తున్న మహిళలు దురదృష్టవశాత్తూ ఆటో బోల్తా పడిన దుర్ఘటనలో తీవ్రంగా గాయపడ్డారు. నాట్లు వేసే కూలీలను మొద్దులగూడెం నుండి మేడారానికి వెళ్తున్న ఆటో నార్లాపురం క్రాస్ రోడ్డు వద్ద బోల్తా పడిన దుర్ఘటన శనివారం ఉదయం జరిగింది. ప్రయాణికుల కథనం ప్రకారం .. పసరా సమీపంలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన 18 మంది మహిళా కూలీలో ఆటోలు మిరపకోత, వరినాట్లు వేసేందుకు నార్లాపురం, మేడారంలో పనుల కోసం ఉదయమే బయలుదేరారు. పసరా దాటి నార్లాపురం జంక్షన్ వద్దకు చేరుకుంది. ఎదురుగా మేడారం నుండి మరో వాహనం రావడంతో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోగా కూలీలతో ఉన్న ఆటో రోడ్డు పక్కకు ఆపాడు. అదుపు తప్పిన ఆటో ఎదురుగా ఉన్నటువంటి కరెంటు స్థంబానికి ఢీ కొని పల్టీకొట్టింది. డ్రైవర్ పక్కనే కూర్చున్న మహిళ మహిళా రోడ్డుపై పడింది. తలకు తీవ్రమైన గాయాలు తగిలి అక్కడిక్కడే మృతి చెందింది. మరొక ఆరుగురు తీవ్ర గాయాలు అయ్యాయి. చుట్టూ పక్కల ఇండ్ల లోని వారంతా ఆటో బోల్తా పడిన సంఘటన దగ్గరికి చేరుకుని పరిశీలించారు. ఆటోలో నుండి కిందపడి స్పృహ కోల్పోయిన మహిళలను పరిశీలించగా మృతిచెందిందని అన్నారు. ఆటోలో గల మిగతా వారిలో ఆరు గురు తీవ్రంగా గాయాలు అవ్వగా .. ఇందులో ఇద్దరి పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. క్షతగాత్రులను అంబులెన్స్‌లో ములుగు ఆసుపత్రికి తరలించారు.

### సేవలందించిన నార్లాపురం గ్రామస్తులు

ఆటో బోల్తా పడిన సంఘటనలో గాయపడిన క్షతగాత్రులకు సేవలందించారు. గ్రామ సర్పంచ్ సిద్దబోయిన చిన్నక్క తనయుడు శివరాజు, ఉపాధ్యాయుడు వెట్టి సారయ్య, శ్రీనివాస్, రాజు, జాడి ప్రశాంత్, శ్రీకాంత్‌రెడ్డి, మరికొందరు క్షతగాత్రులకు త్రాగునీటిని అందించారు. గాయపడిన మహిళా కూలీలకు చేదోడు వాదోడుగా



**కూలీల ఆటోపై విరిగిపడిన స్తంభం**

నిలిచారు. వెంటనే అంబులెన్స్ ద్వారా ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సంఘటన వద్దకు చాలా మంది చేరుకుని పరామర్శించారు. ఏ తల్లి కన్న బిడ్డలో ఇక్కడ ప్రాణాపాయం నుండి తప్పించుకుని బయట పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. ఆటో బోల్తా పడిన సంఘటన విషయం తెలియగానే మేడారంలో విధులు నిర్వహిస్తున్న తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, ములుగు సీసీసీఐ రవీందర్ తమ బలగాలతో నార్లాపురం క్రాస్ వద్దకు చేరుకుని తీవ్రంగా గాయపడిన వారికి సహాయ సహకారాలను అందజేశారు.

# కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

## బిసిలకు ఆత్మగౌరవ భవనాలు

## రాష్ట్ర బిసి కమిషన్ సభ్యుడు కిషోర్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కుల వృత్తులను ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రోత్సహిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు కె కిషోర్ గౌడ్ తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి బీసీ కుల వృత్తుల అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం రూపొందించిన 2023కు సంబంధించిన క్యాలెండర్‌ను ఆయన శనివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పైళ్ల ఆశయ్య పాల్గొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీల సంక్షేమం కోసం కులవృత్తుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రత్యేకంగా రజకులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 మోడ్రలన్ వాషింగ్ మెషిన్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు చాకలి ఐలమ్మ జయంతి, వర్థంతులను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన ప్రాంతంలో రజకులకు 2 ఎకరాల స్థలంతోపాటు రూ. 5 కోట్లతో ఆత్మగౌరవ భవనం నిర్మాణ అనుమతులను మంజూరు చేసినట్టు తెలిపారు. ఇటువంటి ప్రభుత్వాలకు బడుగు, బలహీన వర్గాలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

# కొత్త రైల్వే లైన్ల మంజూరులో తెలంగాణకు మరోసారి అన్యాయం: వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి4:** కొత్త రైల్వే లైను ఇవ్వకుండా,రైల్వే లైన్లకు తగినన్ని నిధులు కేటాయించకుండా దక్షిణాది రాష్ట్రాల ప్రధాన నగరాలకు బుల్లెట్ రైలు ప్రస్తావన లేకుండా,కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేకుండా చేసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి మరోసారి అన్యాయం చేసిందని, రైల్వే అంశంలో రాష్ట్రాన్ని కేంద్రం చీకట్లోకి నెట్టేసిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. కాజీపేట వ్యాగన్ల తయారీ కేంద్రానికి ఎంత భూమి అవసరం ఉందో కేంద్రం స్పష్టం చేయలేదని,అందులో ఎంత మందికి కొత్త ఉద్యోగాలు ఇస్తారో.దానికి ఎన్ని నిధులు మంజూరు చేయనున్నారో కేంద్రం స్పష్టత ఇవ్వలేదనాన్నరు.

# 9 కొత్త మెడికల్ కాలేజీల్లో 313 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

## ఆర్థిక శాఖ ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ ఏడాది ఏర్పాటు చేస్తున్న 9 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 313 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయడానికి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ ఏడాది ప్రారంభించనున్న కొత్త మెడికల్ కాలేజీల్లో క్లినికల్, నాన్ క్లినికల్ విభాగాల్లోని 24 శాఖల్లో 313 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయడానికి అనుమతిస్తూ ఆర్థిక శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 24 విభాగాల్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి అనుమతిస్తూ ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జీవో నంబర్ 20ని జారీ చేశారు. త్వరలోనే ఈ పోస్టుల నియామకానికి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నుంచి నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

# పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి

## తక్షణమే కేంద్రం జోక్యం చేసుకోవాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** పత్తికి గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. తక్షణమే కేంద్రం జోక్యం చేసుకోవాలని పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పత్తి దిగుబడి బాగా తగ్గిందన్నారు. ఎకరాకు 15 క్వింటాళ్ల దిగుబడి రావాలి కానీ.. సగటున 5 క్వింటాళ్ల మాత్రమే వచ్చిందన్నారు. సీజన్ ప్రారంభంలో క్వింటాల్ పత్తి ధర రూ. 9800 ఉండగా.. దళారీల మోసంవల్ల నేడు రూ. 7000 లోపే అమ్మకాలు సాగుతున్నాయని అన్నారు. తమ లాభాల కోసం రైతులను మోసం చేస్తున్న మార్కెట్ వ్యవస్థలు, కార్పొరేట్ సంస్థలు, మధ్య దళారీలు, కొనుగోలు దారులపై ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని..తక్షణమే కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ జోక్యం చేసుకొని తక్కువ ధరకు కొనుగోలు చేసే దళారీల ఆటకట్టించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

# అప్పులబాధతో తండ్రి, ఇద్దరు కూతుళ్ల ఆత్మహత్య

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అప్పుల బాధతో ఓ తండ్రి,ఇద్దరు కూతుళ్ల ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగిత్యాల జిల్లాలో చోటు చేసుకుంది. జగిత్యాల మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన జలపతి రెడ్డి (40) అనేకమంది దగ్గర అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నాడు.పంట దిగుబడిరాకా తీవ్రంగా నష్టపోయాడు.అప్పులు ఇచ్చినవారు తిరుపతి రెడ్డిని అప్పు కట్టుమని అడగడంతో మనోవేదన గురైన తిరుపతిరెడ్డి తన ఇద్దరు ప్రణీత (11) మధుమిత (8) కూతుళ్లతో నర్సింగాపూర్‌లోని వ్యవసాయ భూమి వద్ద సూసైడ్ నోట్ రాసి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.అక్కడ లభించిన సూసైడ్ నోట్ ఆధారంగా బావిలో ప్రణీత, మధుమితల దేహాలను పోలీసులు గుర్తించారు.

# మూగబోయిన వాణీ స్వరం

**కొన్ని రోజులుగా టాలీవుడ్ ఇండస్ట్రీ విషాద సంఘటనలు చోటు చేసుకోవటం దురదృష్టకరం.. సినీరంగ దిగ్గజాలు రోజుల వ్యవధిలో మృతిచెందటం బాధాకరం.. ఇంతలోనే ప్రముఖ నేపథ్యగాయని వాణీజయరామ్ (77) కన్నుమూశారు. శనివారం చెన్నైలోని ఆమె స్వగృహంతో తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.**





తమిళనాడులోని వెల్లూరులో 1945 నవంబర్ 30న ఆమె జన్మిం చారు.. అమె అసలు పేరు కలైవాణి... ఆరుగురు అక్కాచెల్లెళ్లలో వాణీజయరామ్ ఐదో సంతానం. కర్ణాటక సంగీతాన్ని ఔపోసన పట్టిన వాణీజయరామ్ ముత్తుస్వామి దీక్షితార కీర్తలను చక్కగా ఆలపించే వారు.. 8వ ఏటనే సంగీత కచేరి నిర్వ హించి ప్రశంసలు అందుకున్నారు. ఆమె కెరీర్‌లో తమిళ, తెలుగు,కన్నడ, మలయాళ, హిందీ, ఉర్దూ, మరాఠీ, బెంగాలీ, భోజ్‌పురి, తులు, ఒరియా భాషల్లో దాదాపు 20 వేల పాటలు పాడి సంగీత ప్రియులను అలరించారు. ఇటీవలే ఆమెకు భారత ప్రభుత్వం 'పద్మభూషణ్' పురస్కారం కూడ ప్రకటించింది..

**బాల్యంలోనే ఆలిండియా రేడియోలో...** ఆలిండియా రేడియోలో ఐదేళ్ల వయసులోనే కడలూరు శ్రీనివాస అయ్యం గార్ అనే విద్వాం సుని వద్ద తొలిసారి సంగీ తం నేర్చుకోవటం ప్రారంభిం చారు. ఆ తర్వాత టిఆర్ బాలసుబ్ర హ్మణ్యన్ , త్రివేంద్రం ఆర్ఎస్ మణి వంటి సంగీ తజ్ఞుల శిక్షణలో ఆమె మరింత ఆరితే రారు.. పదేళ్ల వయసులో తొలిసారి ఆలిండియా రేడియోలో పాటలు పాడే అవకాశం ఆమెకు లభిం చింది.. భర్త ప్రోత్సా హం. ఇక అక్కడి నుంచి రేడియోలో వరుసగా నాటకాలు చేస్తుం డటం, కవితలుచదవటం, పాటలు, పాడటం దాదాపు పదేళ్లు పాటు నిరంతరం అదే చేశారామె.. ఆ తర్వాత ఆమె మనసు సినిమా పాటలపై మళ్లింది.. అయితే శాస్త్రీయ సంగీ తాన్ని తప్ప సినీ గీతాలు ఆలపించ టానికి అవమానంఅ భావించేది ఆమె కుటుంబం.. అందుకే రేడియోలో వచ్చే సినిమా పాటలను ఎవరికీ విన్పించకుండా తక్కువ సౌండ్స పెట్టుకుని కంఠతా పటేది ఆమె.. పెళ్లి తర్వాత భర్త జయరామ్ ప్రోత్సా హంతో కర్టాటక్ హిందుస్తానీ, సంగీతాలను నేర్చు కుంది.. 1969లో అప్పటే బాంబేలో తొలి కచేరి ఇచ్చారామె.. ఆదే ఆమె కెరీర్‌నుఒక్కసారిగా మార్చే సింది.. ఆమె ప్రయాణం ఓ ప్రవాహం.. ఈ క్రమంలోనే ఓ కచేరీ చేస్తున్న సందర్భంలోనే సంగీత దర్శకుడు వసంత్దేశాయుకు వాణీజయరామ్ కన్పించారు.. ఆయనే ఆమెను 'గుల్జార్‌కు పరిచయం చేశారు.. అనంతరం 1970లో గుడ్డీ చిత్రంలో తొలి సారిగా పాట పాడారు.. అందు లో ఆమె పాడిన 'భోలే రే' పాట అప్పట్లో సూపర్‌హిట్టయ్యింది.. దానికి గానూ ఆమెకు నాలుగు అవా ర్డులు వరించాయి.. అలా మొదలైన ఆమె సినీ పాటల ప్రయాణం .. ఆ తర్వాతా కొన సాగుతూ వచ్చింది. కాగా ఆమె భర్త జయరామ్ 2018లో మృతిచెందారు.

> **ఆమె మనసు సినిమా పాటలపై మళ్లింది.. అయితే శాస్త్రీయ సంగీతాన్ని తప్ప సినీ గీతాలు ఆలపించ టానికి అవమానంగా భావించేది ఆమె కుటుంబం.. అందుకే రేడియోలో వచ్చే సినిమా పాటలను ఎవరికీ విన్పించకుండా తక్కువ సౌండ్ పెట్టుకుని కంఠతా పాడేవారామె .**

> **తెలుగులో 'శంకరాభరణం' సినిమాలోని పాటలకు రెండోసారి స్వాతికిరణం లోని 'ఆనతి నియ్యరా హరా..'పాటకు మూడోసారి ఉత్తమ గాయనిగా జాతీయ పురస్కారం అందుకున్నారు. 'తెలిమంచు కరిగింది ..' 'ఎన్నెన్నో జన్మల బంధం' ,, 'ఒక బృందావనం'.. ఇలా చెప్పుకుంటేపోతే ఆమె గళం నుంచి జాలువారిన ప్రతి పాటా సినీ సంగీత ప్రియుల్ని అలరించి మురిపించింది.**



**తెలుగు ప్రేక్షకులకు పరిచయంచేసింది ఎస్పీ కోదండపాణి..** వాణీజయరామ్‌ను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసింది ఎస్పీ కోదండ పాణి.. 'అభిమానవంతుడు' అనే చిత్రంలో ' ఎప్పటి వలే కాదురా స్వామి' అనేపాటను వాణీతో పాడించా రాయన.. ఇక ఆ తర్వాత నుంచి ఆమె తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో బిజీగాయనిగా మారా రు.. కె.బాలచందర్ తీసిన 'అపూర్వ రాగంగళ్ః చిత్రం పాటలు వాణీకి మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. అందులో ఆమె పాడిన పాటలకు తొలిసారిగా జాతీయ అవార్డు అందుకున్నారు.



ఇప్పటిదాకా సుమారు19 భాషల్లో ఆమె పదివేలకు పైగాసినిమా పాటలు ఆలపించారు. తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ, సహా ఇతర భాషల్లో తన గాత్రాన్ని విన్పించారు. ఇటీవల జనవరిలో ఆమెకు భారత ప్రభుత్వం 'పద్మ భూషణ్' పురస్కారంఅందించింది.. వాణీ జయరామ్ మృతి చిత్ర పరిశ్రమ ల్లో తీరని విషాదం నింపింది. ఇండస్ట్రీలకు చెందిన పలువురు ఆమెమృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు.

-కె.సురేష్‌బాబు

## అఖిల్ 'ఏజంట్' రిలీజ్‌కు రెడీ

యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్‌రెడ్డి మోస్ట్ ఎవైటెడ్ పాన్ఇండియా మూవీ ఏజెంట్.. థియేట్రికల్ విడుదలకు సిద్ధమైంది.. న్యూఇయర్ సందర్భంగా మేకర్స్ మేకింగ్ వీడియోను విడుదల చేసి ఈచిత్రాన్నివేసవిలో విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. తాజా అప్‌డేట్ ప్రకారం ఈచిత్రం ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది.. ఈసినిమా హాలీడే సీజన్‌లో క్యాష్ చేసుకోబోతోంది.. అలాగే పాన్ఇండియా



రిలీజ్ కోసం సమ్మర్ బెస్ట్ సీజన్ . వైల్డ్ యాక్షన్ గ్లింప్స్ ద్వారా మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. అఖిల్‌ను కుర్చీకి కట్టేసి , తలకు మాస్క్ కప్పారు.. ఆయన పనిచేస్తున్న ఏజెన్సీ గురించి అడిగినపుడు ఓ సామా బిన్ లాడెన్ , గడాఫీ, హిట్లర్ అని సమాధాన మిచ్చారు. ముఖం అంతా రక్తంతో నిండి ఉంది.. తనని తాను వైల్డ్ సాలే పిలవటం క్యూరియాసిటీని పెంచేసింది.. విడుదల తేదీ గ్లింప్స్ చాలా వైల్డ్‌గా ఉంది.. అఖిల్ పాత్ర వైల్డ్ సైడ్‌ను ప్రజెంట్ చేసింది.. అఖిల్ ఈచిత్రంలో పొడవాడటి , గిరిజాల జుట్టుతో విభిన్నమైన గెటప్స్‌లో కన్పించనున్నారు. ఈసినిమా కోసం స్టైలిష్ మేకోవర్ అయ్యారు. సిక్స్ ప్యాక్ అబ్స్‌తో కన్పిస్తారు.. సురేందర్‌రెడ్డి ఈచిత్రాన్ని ఇతర స్పై థ్రిల్లర్‌లకు పూర్తి భిన్నంగా రూపొందించారు. సాక్షి వైద్య అఖిల్‌కు జోడీగా నటించింది. మమ్ముట్టి కీలకపాత్రలో కన్పించనున్నారు. హిప్ హాప్ సంగీతం అందిస్తున్నారు.. ఏకె ఎంటర్‌టైన్ మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. అజయ్ సుంకర, దీసా రెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

## ప్రేక్షకులకు ధన్యవాదాలు: 'బుట్టబొమ్మ' టీం

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఆసక్తికరమైన చిత్రం 'బుట్టబొమ్మ'.. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ భాగస్వామ్యంతో రూపొందిన ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. అనిఖా సురేంద్రన్, సూర్య వశిష్ట , అర్జున్‌దాస్ ప్రధానపాత్రల్లో నటిం చారు. శౌరి చంద్రశేఖర్‌రమేష్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఫిబ్రవరి 4న ఈచిత్రం విడుదలైన హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది.. ఈసందర్భంగా మేకర్స్ మీడియాతో మాట్లాడారు.. దర్శకుడు శౌరి చంద్రశేఖర్ రమేష్ మాట్లాడుతూ, మా సినిమాకు ఇంత మంచి స్పందన రావటం ఆనందంగా



ఉందన్నారు. యుఎస్ నుంచి కూడ కాల్స్ వస్తున్నాయని తెలిపారు.. ఇక్కడ కూడ మార్నింగ్‌షో నుంచే పాజిటివ్ టాక్ వచ్చిందన్నారు. ఇది లవ్‌స్టోరీ నుంచి థ్రిల్లర్‌గా మారే కథ అన్నారు. ఇది కుటుంబమంతా కలిసి చూడదగ్గ సినిమా అన్నారు.. అందరినీ కచ్చితంగా అలరిస్తుందని అన్నారు. ఒక తండ్రి కూతురుతో కలిసి చూడాల్సిన సినిమా అన్నారు.. నటుడు అర్జున్‌దాస్‌మాట్లాడుతూ, ఈసినిమాకు మంచి పేరురావటం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో నటుడు సూర్య వశిష్ట, నటి అనిఖా సురేంద్రన్, రచయిత గణేష్ రావూరి తదితరులు మాట్లాడారు.

## 'విక్టరీ' స్వీట్ లుక్!

టాలీవుడ్ స్టార్ హీరో 'విక్టరీ' వెంకటేష్ ఇటీవల అనిల్ రావిపూడితోఎఫ్3 మూవీ ద్వారా ఆడియెన్స్ ముందుకు వచ్చి పెద్ద సక్సెస్ అందుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం యువ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వం లో వెంకటేష్ తన 75వ సినిమా 'సైంధవ్' లో హీరోగా నటిస్తు న్నారు. ఎంతో భారీస్థాయిలో పాన్ఇండియా రేంజ్‌లో ఈ మూవీ ప్రతిష్టాత్మకంగా రూపొందు తున్న సంగతి తెలిసిందే.. అయితే విష యం ఏంటంటే.. నేను ఒక చిన్నారి తో కలిసి విక్టరీ వెంకటేష్ దిగన పిక్ ప్రస్తుతం సోషల్‌మీడియా వైరల్ అవు తోంది.. ఈ పిక్‌లో వెంకటేష్ రఫ్‌గడ్డం, గ్లాసెస్‌తో సూపర్ స్టైలిష్ కూల్ లుక్‌లో అదరగొట్టారు .. ఇక సైంధవ్‌తో పాటు ప్రస్తుతం బాలీవుడ్ స్టార్ నటుడు సల్మాన్ ఖాన్ హీరోగా తెరకెక్కుతునన కిసికా భాయ్ కొసికా జాన్‌లో ఒక కీలకపాత్ర చేస్తున్నారు. ఈద్‌పండుగ నాడు గ్రాండ్‌గా ఈ మూవీ ప్రేక్షకుల ముందుకి రానుంది.. మొత్తంగా ప్రస్తుతం విక్టరీ వెంకటేష్ కెరీర్‌గా పరంగా మంచి జోష్‌తో దూసుకెళ్తున్నారు..



## దేవత అందం అంటూ కామెంట్స్



మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్.. 'అఆ' మూవీతో తెలుగు సీమలోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి విదితమే. ఆ తర్వాత శతమానం భవంతి మూవీతో సూపర్‌హిట్ అందుకుంది.. కాగా కార్తికేయ2, 18 పేజీస్ చిత్రాలతో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందుకుంది. కార్తికేయ2 పాన్ఇండియా మూవీగా క్రేజ్ తెచ్చుకుంది.. ఈ భామ తెలుగుతోపాటు తమిళ, మలయాళ భాషల్లో కూడ మంచి నటిగా పాపులర్ అయ్యింది.. ప్రేమమ్ అనే మూవీతో మలయాళ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది.. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో ఎంతో క్రేజ్ సొంతం చేసుకుంది.. కాగా సోషల్ మీడియాలో ఎపుడు యాక్టివ్‌గా ఉంటూ అభిమానులకు దగ్గరగా ఉంటుంది. తాజాగా కొన్ని ఫొటలను ఆమె షేర్‌చేసింది.. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి.. కర్లీ హెయిర్‌తో ఉండే అనుపమ, ఈ ఫొటోల్లోమాత్రం కాస్త డిఫరెంట్ కన్పిస్తోంది.. ఆమె వేసుకున్న గౌను నెటిజన్స్ ఒక్కసారిగా షాకవుతున్నారు. అనూ.. నువ్వేనా.. దేవత అంత అందంగా ఉన్నావేంటి. అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.. కెరీర్ పరంగా చూస్తే అను ఇపుడు సిద్ధ జొన్నలగడ్డ నటిస్తున్న టీజే స్క్వేర్ మూవీలో నటిస్తోంది..

## మరో సూపర్‌హిట్ మూవీ

**-'అమిగోస్ 'ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నందమూరి కళ్యాణ్‌రామ్**

డిఫరెంట్ చిత్రాలు, విలక్షణమైన పాత్రల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో నందమూరి కళ్యాణ్‌రామ్.. ఆయన త్రిపాత్రాభినయంతో నటించిన చిత్రం అమిగోస్. .రాజేంద్ర రెడ్డి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పైనవీన్ యెర్నేని, వై.రవి శంకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 10న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ప్రమోషనల్ యాక్టివిటీస్ జోరుగా సాగుతున్నాయి.. ఇప్పటికే విడుదలైన అమిగోస్ మూవీ టీజర్, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను కర్నూలులో యూనిట్ విడుదల



చేసింది.. ఈ కార్యక్రమంలో నందమూరి కళ్యాణ్‌రామ్, నిర్మాత యలమంచిలి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు. యలమంచిలి శివాజీ మాట్లాడూత, కర్నూలులో మేం నిర్వహిస్తున్న మూడో ఈవెంట్ ఇది అన్నారు.. చాలా సెంటిమెంట్‌గా మారిందన్నారు. కళాతపస్వి కె.విశ్వనాద్‌గారు మృతి చాలా బాధాకరమని పేర్కొన్నారు.. వారి కుటుంబానికి మా ప్రగాఢ సంతాపం తెలియజే స్తున్నామని అన్నారు. రాజేందర్‌రెడ్డికి తొలిచిత్రమే అయినా చాలా చక్కగా తెరకెక్కించారని అన్నారు.. సౌందర్ రాజన్‌గారు అద్భుతమైన విజువల్స్ అందించారన్నారు.ఒకేలా మూడువేర్వేరు ప్రాంతాల్లోని ఫ్రెండ్స్ ఒక చోట కలిసినపుడు ఏం జరిగిందనేది ఈసినిమా కథ అన్నారు.. చాలా ఆసక్తికరంగా ఉంటుంద న్నారు. ఆసాంతం సినిమాను ప్రేక్షకులు ఆస్వాదిస్తారన్నారు.. హీరో నంద మూరి కళ్యాణ్‌రామ్ మాట్లాడు తూ, 2022లో బింబిసార సినిమాతో మీముందుకు వచ్చానని, ఆసినిమాకు మీరు చూపించి న ఆదరణకు నమస్కరిస్తున్నానని అన్నారు. కొత్తసినిమాలను చేసిన ప్రతిసారి ప్రేక్షకులు ఆదరిస్తూనే ఉన్నారని అన్నారు. థియేటర్‌లోమీరు డిజప్పాయింట్‌కారని, మీరుమాపై చూపించే అభిమానానికి ఇంకో సూపర్‌హిట్ సినిమా రాబోతోందని అన్నారు. ఫిబ్రవరి10న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోందని అన్నారు.

## దళపతి 67 టైటిల్ లియో..





దళపతి విజయ్ 67, లోకేష్ కనగరాజ్‌ల క్రేజీ ప్రాజెక్టు కాస్లింట్, సాంకేతిక ప్రమాణాలు, నిర్మాణ విలు వలు పరంగా భారీగా ఉండబోతోంది.. దళపతి 67లో సంజయ్ దత్, త్రిష, ప్రియా ఆనంద్, అర్జున్‌సర్జా, గౌతమ్ మీనన్, మిస్కిన్, మన్సూర్ ఆలీఖాన్, మాథ్యూ థామస్, శాండీ మాస్టర్ వంటి ప్రముఖ తారాగణం అలరించబోతోంది.. తాజాగా ఈచిత్రానికి టైటిల్ ఖరారు చేశారు. లియో అనే ఇంట్రె స్టింగ్ టైటిల్‌ను అనౌన్స్ చేశారు.అ లాగే ఈచిత్రం కాశ్మీర్‌షెడ్యూల్ ప్రారం భమైంది.. ఈ షెడ్యూల్‌లో విజయ్, త్రిషలతోపాటు ఈచిత్రంలో ముఖ్యమైన పాత్రధారులపై కీలకసన్నివేశాలను చిత్రీకరించనున్నారు.. 7స్క్రీన్ స్టూడియో పతాకంపై ఎస్ ఎస్ లలిత్‌కుమార్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. జగదీష్ పళనిసామి సహనిర్మాతగా వ్యవహ రిస్తున్నారు. ఈచిత్రానికి అనిరుధ్‌సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రానికి సంబంధించి మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ ప్రకటించారు.

## అజిత్ మూవీ నుంచి తప్పుకున్న డైరెక్టర్

స్టార్ స్టార్ హీరో అజిత్ హీరోగానటించిన తాజా చిత్రం 'తునివు' తన కెరీర్‌లో మరో పెద్ద హిట్ అయ్యింది.. సంక్రాంతి కానుకగా తమిళనాట ప్రేక్షకులముందుకు వచ్చింది.. భారీ కలెక్షన్లు రాబట్టుకుంది.. కాగా ఈసినిమా హిట్ తర్వాత అజిత్ తన కెరీర్‌లో 62వ చిత్రాన్ని ప్రముఖ భారీ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో ఓకే చేశారు. దీనిపై మంచి హైప్ ఏర్పడింది కూడ.. విషయం ఏంటంటే ఈప్రాజెక్టును దర్శకుడు విగ్నేష్ శివన్‌తో ముందుగా అనౌన్స్ చేశారు.. కానీ కొన్నిరోజులుగా ఈసినిమా దర్శకుడు మారతాడని రూమర్స్ విన్పించాయి.. అయితే వీటిలో ఈ దర్శకుడు సోషల్ మీడియాలో పోస్ట్‌పెట్టారు. ఈ పోస్టుతో ఆయన ఈచిత్రానికి డైరెక్టు చేయటం లేదని కన్ఫర్మ్‌అయినట్టు తెలుస్తోంది.. పూర్తి వివరాలు తెలియాలంటే కొద్దిరోజులు ఆగాల్సిందే మరి.





# మేకప్‌తో చర్మ క్యాన్సర్ వస్తుందా?

మేకప్ ఉత్పత్తులు, జుట్టుకు వేసుకునే రంగులు మొదలైన వాటిలో అమ్మోనియా వాడకాన్ని ప్రపంచవ్యాప్తంగా నిషేధించారు. ఈ క్రమంలో మేకప్ వేసుకోవడం వల్ల క్యాన్సర్ వస్తుందేమోనని భయపడాల్సి పనిలేదు. అయితే మేకప్‌కు ఉపయోగించే ఉత్పత్తుల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. నాణ్యత తక్కువగా ఉండే ఉత్పత్తులలో శరీరానికి హాని కలిగించే రసాయనాలు ఉపయోగించే అవకాశం ఉంటుంది. వాటి ఫలితంగా స్కిన్ ఇరిటేషన్, స్కిన్ అలర్జీ, స్కిన్ డ్యామేజ్, మచ్చలు రావడం.. వంటి సమస్యలు వస్తుంటాయి. కాబట్టి, మేకప్ ఉత్పత్తుల ఎంపికలో వీటిని దృష్టిలో ఉంచుకోవడం మంచిది. ఒక్కొక్కరి చర్మతత్వం ఒక్కోలా ఉంటుంది. నాణ్యమైన మేకప్ ఉత్పత్తులు ఎంపిక చేసుకొన్నా కొంతమందికి చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి, వాటిని ఎంపిక చేసుకునే ముందు ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మంచిది. ఇక జాగ్రత్తల విషయానికి వస్తే.. మేకప్ అవసరం తీరిన తర్వాత వెంటనే శుభ్రం చేసుకోవడం, ఎంత అవసరమో అంతవరకు మాత్రమే మేకప్ వేసుకోవడం చేస్తుండాలి.

# ప్రకృతి వ్యవసాయం చేసి మార్గదర్శిగా..



**పెళ్లైన మూడేళ్లకే భర్త చనిపోతే.. పిల్లల కోసం సెక్యూరిటీ గార్డ్‌గా మారారామె. బతకడానికి ఏ దారి దొరక్క కన్నీళ్లు తాగి బతికిన కొండా ఉషారాణి ఈ రోజు స్వచ్ఛమైన సేంద్రియ ఆహారాన్ని పండించే వందలాది రైతులకు మార్గదర్శిగా ఎలా మారారు? అది తెలుసుకోవలంటే.. కష్టాలకు ఎదురీదిన ఆమె జీవితం గురించి తెలుసుకుందాం...**

భర్త, పిల్లలు, పాలవెల్లిలాంటి సంసారం.. అందరిలా నా జీవితమూ సాగిపోయుంటే అసల వ్యవసాయ విధానం గురించి తెలుసుకునే దాన్నే కాదేమో! మాది గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం నూతక్కి. పదో తరగతి కాగానే పెళ్లైంది. ఇద్దరు పిల్లలు. నాకు ఇరవై ఏళ్ల వయసులో ఆయన ఆక్సిడెంట్ వల్ల దూరమయ్యారు. తీరని విషాదమే అయినా పిల్లల కోసం బతకాలనుకున్నా. దాంతో మూడు నెల్లకే ఓ పొగాకు పరిశ్రమలో సెక్యురిటీ గార్డుగా చేరా. పరువుపోతోందని చుట్టాలు మాన్పించారు. తర్వాత హైదరాబాద్‌లో టెలికాలర్‌గా, సెక్యూరిటీ గార్డుగా పనిచేశా. తెల్లారకముందే ఉద్యోగానికి వెళ్లడం, పిల్లలు పడుకొన్నాక రావడం. ఇలా కొన్నేళ్లు సాగాక ఒక బట్టల దుకాణం తెరిచా. దొంగతనం జరిగి.. ఉన్నదంతా పోయింది. మళ్లీ రోడ్డు మీదకొచ్చా. క్రిమి సంహారక మందుల మార్కెటింగ్ పనిలో కుదురుకున్నా. ఒక్క పాకెట్ అమ్మితే. నలభై రూపాయలు మిగిలేవి. దాని కోసం రోజంతా పొలాల వెంట తిరుగుతూ రైతులతో మాట్లాడేదాన్ని. అలా మొక్కలకు సోకే అనేక వ్యాధుల గురించి నాకు పట్టిచ్చింది. ఆ క్రమంలోనే విజయవాడలో జీవ ఎరువులు అమ్మే ఓ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నా. రోజంతా పొలాల్లో తిరుగుతూ పంటలకేం వ్యాధులు సోకుతున్నాయో పరిశీలించి.. సాయంత్రం అదే ఊర్లో రైతులతో మాట్లాడి, తగిన మందులు అమ్మేదాన్ని. ఖర్చు ఎక్కువ కాకూడదని పునుగులు తిని.. నీళ్లు తాగి కడుపు నింపుకొనేదాన్ని. కాలి నడకన నాలుగేసి మండలాలు తిరిగేదాన్ని. అలా నా జీవితం క్రమంగా ప్రకృతితో మమేకం అవ్వడం మొదలుపెట్టింది.

**ప్రకృతి వ్యవసాయం చేసి...** రైతు దుక్కి దున్ని పంటను మాత్రమే వేస్తాడు. నిజమైన వ్యవసాయ మంతా మిత్ర పురుగులుగా పిలిచే వానపాములు, సాలీళ్లు, బ్యాక్టీరియాలే చేస్తాయి. ఇదే సేంద్రియ వ్యవసాయ మూల సిద్ధాంతం. దీని మీద ఆసక్తితో సుభాష్ పాలేకర్ తరగతులకు హాజరయ్యాను. మాకున్న 70 సెంట్ల భూమికి తోడు మరికొంత కౌలుకి తీసుకుని అరటి, మునగ, అంతర పంటగా పసుపు పండించా. రసాయన ఎరువుల ద్వారా నేలకు, ప్రజలకు ఎంత హాని కలుగుతోందో అర్థం చేసుకున్నా. సింథటిక్ పురుగుల మందులకు బదులుగా ప్రకృతిలో వృథాగా పోయే ఆవు పేడ గోమయం, ఆకులతో కషాయాలు వంటివి సొంతగా చేసుకుని మంచి దిగుబడులు సాధించా. రైతు సాధికారిక సంస్థలో ఇంటర్నల్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (ఐసిఆర్‌డి)గా.. గ్రామంలోని రైతులకు ప్రకృతి వ్యవసాయం అవసరాన్ని చెప్పేదాన్ని. క్రమంగా ఈ విధానం వైపు రైతులు కూడా మొగ్గు చూపారు. 2019లో ఢిల్లీలో.. వరల్డ్ ఆర్గానిక్ ఎక్స్‌పో జరిగింది. ఇందులో మా ఉత్పత్తులకు మొదటి బహుమతి లభించింది. ఈ ఏడాది నవంబరులో ఢిల్లీలో.. నీతి ఆయోగ్, స్త్రీ శిశుసంక్షేమ మంత్రిత్వశాఖల ఆధ్వర్యంలో.. 'భారత సుస్థిరాభివృద్ధిలో.. మహిళల పాత్ర' అంశంపై సదస్సు నిర్వహించారు. అందులో నా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కి పురస్కారాన్ని అందుకున్నా. సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేశా..... మా గ్రామంలో రైతు సాధికారిక సంస్థ సహకారంతో ఒక నాన్ పెస్టిసైడ్స్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేశా. ప్రకృతి సేద్యానికి కావాల్సిన మందులు తయారు చేసి నేరుగా రైతుల పొలానికే డెలివరీ చేస్తున్నా. వివిధ రకాల సేంద్రియ ఆహార ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి ఆర్డర్లపై డోర్ డెలివరీ చేస్తున్నాను. ఈ ప్లాంట్ చూడ్డానికి విదేశీయులూ వస్తున్నారు. ఆన్‌లైన్ సాయంతో అనేక మంది రైతులకు అవసరమైన ఆర్గానిక్ క్రిమిసంహారక మందులు అందిస్తున్నాం. రెండు సార్లు అమెరికా, ఫ్రాన్స్ అంతర్జాతీయ రేడియోల్లో మట్లాడాను. ఇప్పుడు నా సూచనలతో దాదాపు 400 ఎకరాల్లో సేంద్రియ సాగు చేస్తున్నారు. త్వరలో హైదరాబాద్ కోకాపేటలో మా సేంద్రియ ఆహార ఉత్పత్తుల కేంద్రం ప్రారంభించ బోతున్నా. ❑



**చెలీ చిట్కా**

టొమాటో సూప్‌కు మంచి రంగు రావాలంటే అందులో బీట్‌రూట్ ముక్క వేయాలి.



పాట వినగానే పాదాలనూ సంగీతానికి అనుగుణంగా కదిలిస్తాం. డ్యాన్స్

# డ్యాన్స్ వల్ల ప్రయోజనం?

ఏవయసులోనైనా ఎవరైనా చేయొచ్చు. దీనికి ఆడా, మగా తేడా లేదు. పైగా ఇలా చేస్తే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలున్నాయి మరి. అవేంటంటే..

**బరువును నియంత్రిస్తుంది..** డ్యాన్స్ ఆనందాన్ని ఇవ్వడంతోపాటు కెలోరీలనూ ఖర్చు చేస్తుంది. గంట డ్యాన్స్ చేయడం వల్ల దాదాపు 300 నుండి 800 కెలోరీలు ఖర్చు చేయగలుగుతాడు.

**శరీరం విల్లులా..** డ్యాన్స్ వల లకండరాలు, నాడులన్నీ సహజ సిద్ధంగా సాగే గుణాన్ని కోల్పోకుండా ఉంటాయి. దీంతో కీళ్లు, కండరాల నొప్పులు మిమ్మల్ని బాధించవు. అలాగే శరీరం విల్లులా సాగే గుణాన్ని పొందుతుంది.

**మెదడుకూ వ్యాయామమే..** డ్యాన్స్ మీ జ్ఞాపకశక్తిని పెంచుతుంది. వయసు పెరిగే కొద్దీ వచ్చే మతిమరపు నుంచి మిమ్మల్ని కాపాడుతుంది. విభిన్నమైన కదలికలను నేర్చుకోవడం, వాటి ఓ క్రమ పద్ధతిలో చేయడం.. ఇవన్నీ మెదడుకూ పని కల్పిస్తాయి

**ఒత్తిడి తగ్గిస్తుంది..** ఒత్తిడి, ఆందోళనలకు గురైనప్పుడు సంగీతానికి అనుగుణంగా నాలుగు అడుగులు వేయండి. ఈ మూడ్ ఇట్టే మారిపోతుంది. ఒత్తిడి హాంఫట్ అవుతుంది. ❑

# మటన్ వంటకాలు..

మాంసాహారం శరీరానికి ఎంతో మేలును చేస్తుంది. రోగ నిరోధక శక్తి కూడా పెంచుతుంది. అయితే ఎప్పుడూ మటన్ కర్రీ తిని బోర్ కొడుతుందా. అయితే ఈ సారి విభిన్నంగా వివిధ రకాలుగా తయారు చేసుకోవాలో చూద్దాం. మాంసాహారం శరీరానికి ఎంతో మేలును చేస్తుంది. శరీరానికి తగిన ప్రొటీన్లను అందించడంతో పాటు నిర్మాణ ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషిస్తుంది.

## చింత చిగురు మటన్

**కావలసినవి :** చింతచిగురు : అరకిలో, మాంసం (చికెన్ లేదా మటన్): అరకిలో, కొబ్బరితురుము : 2 టీస్పూన్లు, కొత్తిమీర: కట్ట, ధనియాలపొడి : టీస్పూను, అల్లంవెల్లుల్లిముద్ద : టీస్పూను, జీలకర్ర : టీస్పూను, పుదీనా : కట్ట, ఆవాలు : టీస్పూను, నూనె : టేబుల్ స్పూను, ఉల్లిపాయ : ఒకటి, కారం : 2 టీస్పూన్లు, ఉప్పు : రుచికి సరిపడా, పసుపు : చిటికెడు, గరంమసాలా : టీస్పూను.

**తయారుచేసే విధానం :** నాన్‌స్టిక్ పాన్ తీసుకుని నూనె వేసి ఆవాలు, జీలకర్ర వేసి వేయించాలి. తరువాత ఉల్లి ముక్కలు కూడా వేసి అవి వేగాక, పసుపు, అల్లంవెల్లుల్లి, ముద్ద వేసి వేయించాలి. తరువాత కొబ్బరి తురుము వేసి ఓ నిమిషం వేయించాలి. ఇప్పుడు మటన్ లేదా చికెన్ ముక్కలు వేసి ఉప్పు వేసి తగినన్ని నీళ్లు పోసి కలపాలి. తరువాత దనియాలపొడి, కారం కూడా వేసి బాగా కలిపి మూత పెట్టి మాంసం ఉడికేమరకూ ఉంచాలి. ఉడికిన తరవాత చింత చిగురు వేసి మరో ఐదు నిమిషాలు ఉడికించాలి. చివరగా గరంమసాలా వేసి ఓ నిమిషం ఉంచిదించాలి.



## మటన్ వేపుడు :

**కావలసినవి :** మటన్ : అరకిలో, వెల్లుల్లిరెబ్బలు : పది, పసుపు : టీ స్పూను, గరంమసాలా : టేబుల్‌స్పూను, పెరుగు : కప్పు, పలావుఆకులు : రెండు, ఆవనూనె, కప్పు, అల్లంతురుము : టీస్పూను, ఉప్పు : రుచికి సరిపడా.

**తయారు చేసే విధానం :** పెరుగుని బాగా గిలకొట్టాలి. – మటన్ బాగా గిలకొట్టాలి – మటన్ ముక్కలకు టేబుల్‌స్పూను నూనె, పసుపు, ఉప్పు, పెరుగు పట్టించి రెండు గంటలు నాననివ్వాలి. – బాణలిలో నూనె పోయాలి. అందులోనే అల్లం, వెల్లుల్లి, పలావు ఆకులు వేసి ఓ నిమిషం వేయించాలి. తరువాత అన్నీ పట్టించిన మటన్ ముక్కలు వేసి సిమ్‌లో ఉంచి ఉడికించాలి. చివరగా గరం మసాలా వేసి బాగా కలిపి దించాలి.



## దమ్‌కా నల్లి :

**కావల్సినవి :** మటన్ ఎముకలు – పన్నెండు, నూనె – అరకప్పు, ఉల్లిపాయలు – నాలుగు, టొమాటో గుజ్జు – అరకప్పు, కొత్తిమీర – కట్ట, ఉప్పు – తగినంత, పసుపు–అరచెంచా, దాల్చినచెక్క–పెద్ద ముక్క యాలకులు–ఐదు, లవంగాలు – ఏడు బిర్యానీ ఆకులు – నాలుగు, అల్లం – పెద్ద ముక్క, వెల్లుల్లి రెబ్బలు – పది, కారం – మూడు చెంచాలు, గరంమసాలా – చెంచా.

**తయారీ :** పొయ్యిమీద బాణలి పెట్టి నూనె వేయాలి. అది వేడయ్యాక దాల్చినచెక్కా, యాలకులూ, లవంగాలూ బిర్యానీ ఆకులు వేయాలి. అవి కొద్దిగా వేగాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి. అవి గోధుమరంగులోకి వచ్చాక అల్లం, వెల్లుల్లి ముద్దా, కారం, తగినంత ఉప్పు, మటన్ ఎముకలు కాసిని నీళ్లూ పోసి మూత పెట్టేయాలి. ఆ ఎముకలు సగం ఉడికాక టొమాటో గుజ్జు కలపాలి. కాసేపటికి అవి పూర్తిగా ఉడుకుతాయి అప్పుడు గరంమసాలా, కొత్తిమీర తరుగు వేసి దింపేయాలి.



## మటన్ కీమా

**కావలసిన పదార్థాలు :** కీమా : పావుకిలో, టొమాటోలు: రెండు, ఉల్లిపాయలు : రెండు, దనియాలపొడి : 2 టీ స్పూన్లు, నూనె : అరకప్పు, పసుపు చిటికెడు, బంగాళాదుంపలు : ఐదు, గరంమసాలాపొడి : టీస్పూను, కారం : 3 చెంచా లు, ఉప్పు : తగినంత, అల్లంవెల్లుల్లిముద్ద : 5, చెంచాలు, కొత్తి మీరు : కట్ట

**తయారు చేసే విధానం :** బాణలిలో నూనె వేసి కాగాక గరంమసాలా పొడి వేయాలి. తరువాత ఉల్లిముక్కలు, పచ్చిమిర్చి వేసి వేయించాలి. ఇప్పుడు అల్లంవెల్లుల్లి ముద్ద వేసి వేయించాలి. పసుపు, కారం, దనియాలపొడి వేసి కలపాలి. ఇప్పుడు కీమా వేసి సమారు పావుగంట సేపు ఉడికించాలి. తరువాత ముక్కలుగా కోసి బంగాళాదుంప, టొమాటో ముక్కలు ఉప్పు వేసి కలిపి మరో పావుగంట సేపు ఉడికించి, దించేముందు కొత్తిమీర చల్లాలి.



## మటన్ సూప్:

**కావాల్సిన పదార్థాలు:** మటన్ (మేక కాళ్ల మాత్రమే) – 200 గ్రాములు నల్లమిరియాలు – 10 గ్రాములు యావా, బార్లీ – 10 గ్రాములు ఉలవలు – 10 గ్రాములు అల్లంపొడి – 10 గ్రాముల మటన్ సూప్

**తయారీ విధానం :** ముందుగా మటన్‌ను చిన్న చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అనంతరం బార్లీ, ఉలవలు, అల్లంపొడిని 750 మిల్లీ లీటర్ల నీటిలో వేసి 200 మిల్లీ లీటర్ల వచ్చే వరకు ఉడికించాలి. చల్లారిన తర్వాత ఆ మిశ్రమాన్ని వడపోయాలి. ❑



# పిల్లలు పడకుండా !

బుజ్జాయిలు బుడి బుడి అడుగులు వేస్తుంటే.. ముచ్చటగా ఉంటుంది. అదే సమయంలో ఒకింత జాగ్రత్తగానూ ఉండాలి. లేదంటే అపాయాల బారిన పడాల్సి వస్తుంది. ఇందుకోసం ఏం చేయాలంటే...


- పసిపిల్లలు తిరిగే చోట.. పదునైన, ప్రమాదకర వస్తువులేవీ లేకుండా చూసుకోండి. అల్మారాలూ, మంచం కొనలు పదును తేలి ఉంటే..సింథటిక్ హోల్డర్స్ వస్తున్నాయి మార్కెట్‌లో వాటిని పెట్టండి. బీరువాలు, గాలి ఆడని ప్రదేశాలూ ఉంటే కచ్చితంగా లాక్ చేయండి. పొరపాటున వారిని గమనించుకోకపోతే.. చిక్కుల్లో పడాలి.
- పిల్లలు పాకుతున్నప్పుడైనా, తప్పటడుగులు వేస్తున్నప్పుడైనా తరచూ దెబ్బలు తగిలించుకుంటూ ఉంటారు. ఈ పరిస్థితి రాకుండా మార్కెట్‌లో దొరికే ఫోమ్



మ్యాట్‌లను నేలపై పరిస్తే సరి. పడినా గాయాలు కావు.
- పై అంతస్తుల్లో ఉండేవారూ, చిన్నారులూ కిందకి రాకుండా బాల్కనీ గ్రిల్స్, మెట్ల మధ్య సందులకు తప్పనిసరిగా మెష్ ఏర్పాటు చేసుకోవాలి. ఓ చిన్నపాటి గేట్‌నీ పెట్టించుకోవాలి. అయితే ఓ చోట నుంచి వారు కదలకుండా ఉండటానికి బేబీ గేట్స్ మార్కెట్‌లో దొరుకుతున్నాయి. వీటిని వాడి చూడండి. వారికోసం పరుగులు పెట్టాల్సిన పని ఉండదు. ❑

# వేకువజామున ప్రార్థన మంచిది

'నా ప్రాణమా, మేలుకొనుము స్వరమండలమా సితారా, మేలుకొనుడి నేను వేకువనే లేచెదను' (కీర్తన 57:8). 'దేవా, నా దేవుడవు నీవే, వేకువనే నిన్ను వెదకుదును' (కీర్తన 63:1). 'ఆయన (యేసు) పెందలకడనే లేచి యింకను చాలా చీకటి యుండగానే బయలుదేరి, అరణ్యప్రదేశమునకు వెళ్లి, అక్కడ ప్రార్థన చేయుచుండెను' (మార్కు 1:35). వేకువజామున ప్రార్థన చాలాచాలా ప్రాముఖ్యమైనది. యేసుప్రభువు కూడా తరచుగా రాత్రంతా, వేకువజామున ప్రార్థనలో గడిపేవారు. ఒకవిధంగా చెప్పాలంటే తెల్లవారుజామున ప్రార్థన బలమైనది మాత్రమే కాదు, అదెంతో శక్తివంతమైనది. మనం పరిష్కరించుకోలేనంత క్లిష్టమైన సమస్యలు ఏవైనా సరే వేకువజామున ప్రార్థనతో ఇట్టే పరిష్కరించబడతాయి. 'నీవు లేచి రేయి మొదటి జామున మొఱ్ఱపెట్టుము నీళ్లు కుమరించునట్లు ప్రభువు సన్నిధిని నీ హృదయమును కుమ్మరించుము. నీ పసిపిల్లల ప్రాణముకొరకు నీ చేతులను ఆయన తట్టు ఎత్తుము' (విలాప 2:19).




అంటే రాత్రంతయు మనం ప్రార్థించాలి. శరీరానికి నిద్ర అవసరమే. దేహానికి తగినంత విశ్రాంతి ఇచ్చినప్పుడే ఆరోగ్యం బాగుంటుంది. లేకపోతే పలు ఆరోగ్యసమస్యలు వస్తాయి. అయితే తగినంత విశ్రాంతిని తీసుకుంటూనే మనం ప్రార్థనకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. పెందలకడ ఇంకా ఎవరూ లేవకముందే దేవుడి సన్నిధిలో గడపడం గొప్ప భాగ్యం. పాటల ద్వారా ఆయనను కీర్తించడం, వాక్యం చదవడం, దేవుడిని స్తుతించి, ప్రార్థించడం అనేది ప్రతి విశ్వాసిజీవితంలో తప్పనిసరిగా ఉండాలి. మన దైనందిక పనులకు వెళ్లకముందే ఆ రోజంతా మనం, మన పిల్లలు, సంఘాల క్షేమం కోసం ప్రార్థించాలి. అందుకే యేసుప్రభువు కూడా మీరు శోధనల్లో ప్రవేశించకుండా మెలకువగా ఉండి ప్రార్థించమన్నాడు. ప్రార్థన ద్వారానే మనం దేనినైనా జయించగలం. కాబట్టి సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న వారు ఎవరైనా సరే ఇప్పటికైనా వేకువజామున నిద్రలేని, ప్రభువు సన్నిధిలో ప్రార్థించడం అలవర్చుకుంటే అదెంతో దీవెనకరం. శరీరం అలసిపోయి ఉదయాన్నే లేచేందుకు సహకరించదు. అయినా సాధన చేయడం మంచిది. దేవుడు అట్టి కృపను మనకు అనుగ్రహించునుగాక..

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

# బట్టల శుభ్రతలో జాగ్రత్తలు

- చాలా మంది బట్టలుఉతకడానికి ఎంత ఎక్కువ డిటర్జెంట్ వాడితే అవి అంత శుభ్రంగా మారతాయని భావిస్తారు. శుభ్రమవడం సంగతి పక్కన పెడితే.. వీటిని మరీ ఎక్కువగా వాడటం వల్ల వస్త్రాల పోగులు దెబ్బతింటాయి.
- వాషింగ్ మెషీన్‌లో దుస్తులు వేసేటప్పుడు జేబుల్లో ఏవైనా వస్తువులు ఉన్నాయేమో చెక్ చేసుకోవాలి. అవి విలువైనవి కాకపోయినా సరే, ఉతికే ముందు తీసేయడం మంచిది. చిల్లర నాణేల వంటి వాటిని అలాగే వదిలేస్తే అవి మెషీన్ ఆన్ చేశాక దాని గ్లాస్ డోర్లకు రాసుకుపోయి గీతలు పడతాయి.
- కేవలం నాణేలే కాదు జిప్‌లు కూడా వాషింగ్ మెషీన్ పాడయ్యేలా చేస్తాయి. ఎలాగంటారా.. డ్రస్సుల జిప్పులు పూర్తిగా పెట్టకుండా వాషింగ్ మెషీన్‌లో వేసేస్తే అవి మెషీన్ అంచులకు తగులుతూనో, లేదా గ్లాస్ డోర్‌కి తగులుతూనో ఉంటాయి.
- దుస్తుల మీద మరకలు పడటం చాలా సాధారణమైన విషయం. వాటిని పోగొట్టాలని అదే పనిగా రుద్దితే దుస్తుల మన్నిక దెబ్బతింటుంది. దీనికి పరిష్కారం ఏంటంటే.. మరక పడిన వెంటనే వాటిని తొలగించాలి. అప్పుడు కాస్త తొందరగా పోతాయి. లేకపోతే అవి సులువుగా పోయే మార్గాల్ని అన్వేషించాలి.
- దుస్తులపై మరకలు పోవాలని బ్లీచ్ ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు చాలామంది. అయితే బ్లీచ్ ఉపయోగించడం వల్ల దుస్తులు త్వరగా పాడవుతాయి. అందుకే మరక పోవడానికి సాధ్యమైనంత వరకూ నిమ్మకాయ, సోడా వంటి సహజ పద్ధతులనే ఉపయోగించాలి
- రంగుపోయే వస్త్రాల్ని మిగిలినవాటితో కలిపి ఉతక్కూడదు. అలా చేస్తే రంగు మిగిలిన వస్త్రాలకి అంటుకుంటుంది. రంగు పోతుందో లేదోనన్న అనుమానం ఉంటే ముందుగా వస్త్రాన్ని తీసుకొని ఒక చివర కొద్దిగా తడిపి రంగు పోతుందో లేదో చూసుకోవాలి. ఒకవేళ పోతుంటే ఎక్కువసేపు నీటిలో ఉంచకూడదు. వెంటనే ఉతికి ఆరేయాలి.
- వాషింగ్ మెషీన్ కింద ఎత్తుపల్లాలు లేకుండా చూసుకోవాలి. ఎత్తుపల్లాల వల్ల వైబ్రేషన్లు ఎక్కువగా వచ్చి ఫ్లోర్ దెబ్బతింటుంది. కాబట్టి నేల ఎగుడుదిగుడుగా లేకుండా చూసుకోవాలి.
- కొంతమంది వ్యాయామాలు చేసేటప్పుడు వేసుకునే డ్రస్సుల్ని బ్యాగ్‌లో పెట్టి కేవలం ఉతికేటప్పుడు మాత్రమే బయటకి తీస్తారు. అలాచేస్తే వాటికున్నా బ్యాక్టీరియా వ్యాపించి దుర్వాసన వస్తుంది. కాబట్టి ఇంటికి వచ్చిన వెంటనే బయటకు తీసి ఎంత వీలైతే అంత తొందరగా ఉతుక్కోవాలి. అప్పుడే బట్టల్లోని క్రిములు త్వరగా చనిపోతాయి.
- వాషింగ్ మెషీన్‌తో పాటు డ్రైయర్‌ని కూడా క్రమం తప్పకుండా శుభ్రం చేస్తూ ఉండాలి. మరి ఈ జాగ్రత్తలు పాటిస్తే ఇటు బట్టలు, అటు వాషింగ్ మెషీన్ రెండూ ఎక్కువకాలం మన్నుతాయి. ❑



# డోపింగ్‌టెస్టులో పట్టుబడిన దీపాకర్మాకర్


## 21నెలలపాటు నిషేధం, వచ్చే జులైతో ముగింపు




**న్యూఢిల్లీ:** భారత స్టార్ జిమ్నాస్ట్ దీపా కర్మాకర్‌పై 21నెలలపాటు నిషేధాన్ని విదించారు. డోపింగ్‌పరీక్షల్లో ఆమె పాజిటివ్‌గా తేలింది. నిషేధిత ఉత్ప్రేరకం హిగనమైన్‌ను ఆమె వాడినట్లు పరీక్షల్లోనిర్ధారణ అయింది. ఆమె డోపింగ్‌కు పాల్పడినట్లు రుజువయిందని ఇంటర్నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. 2021 అక్టోబరు 11వ తేదీన ఆమెనుంచి శాంపిల్‌ను సేకరించారు. అప్పటినుంచి ఆమె పాల్గొన్నఅన్ని టోర్నీల్లోని ఫలితాలను డిస్క్వాలిఫైచేసారు. ఈ ఏడాదిజులై 10వ తేదీవరకూ ఆమెపై నిషేధం అమలులో ఉంటుంది. నిషేధం కారణంగా ఆమె అపారటస్ వరల్డ్‌కప్‌తోపాటు కనీసం మూడు వరల్డ్‌కప్ సిరీస్‌లకు దూరం కానుంది. సెప్టెంబరు 23నుంచి ఆంట్‌వెర్ప్‌లోజరుగుతున్న ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లోఆమె పాల్గొనే అవకాశాలున్నాయి. నిషేధంపై దీపా ట్వీట్‌చేస్తూ ఈరోజు నాకోసం నా కెరీర్‌కోసం నేనుచేసిన సుదీర్ఘపోరాటానికిముగింపు లభించిందని, 2021 అక్టోబరులో నానుంచి శాంపిల్స్ తీసుకుని పరీక్షించడానికి పంపించారని, తాను నిషేధిత పదార్థాన్ని తీసుకున్నట్లు అందులో తేలిందన్నారు. అది ఎలా నాశరీరంలోకి చేరిందో గుర్తించలేకపోయానని, నాపై రెండేళ్లు సస్పెన్షన్ విధించినట్లు వార్తలొచ్చాని, అవన్నీ తప్పుడు కథనాలని, నాశిక్షా కాలాన్ని మూడునెలలు తగ్గించారని, దీనితో 2023 జులైలో తిరిగి నాకిష్టమైన ఆటను మళ్లీ మొదలుపెడతానని దీపా కర్మాకర్ తెలిపింది.

# మేనల్లుడితో ఆఫ్రిది కుమార్తె వివాహం

**కరాచి:** పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షాహిద్‌ఆఫ్రిది కుమార్తె అన్షాను ప్రస్తుత పేసర్ షాహీన్ ఆఫ్రిదికి ఇచ్చి వివాహంచేసాడు. పెళ్లికి సంబంధించిన ఫోటోలు తన ఇన్‌స్టాలో షేర్‌చేసాడు. కుమార్తెగురించి భావోద్వేగంగా వ్యాఖ్యలుచేసాడు. అన్షా షాహీన్‌షా ఆఫ్రిది నిఖా సాయంత్రం కరాచీలో జరిగింది. కెప్టెన్ బాబర్ ఆజం, మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్, ఫకర్‌జమాన్,షాదాబ్‌ఖాన్,



నసీమ్‌షాపలువురుప్రముఖులు వేడుకకు హాజరయ్యారు. సాంప్రదాయబద్ధంగాపూర్తయిందని పలువురు క్రికెటర్లు ట్వీట్‌చేసారు. కూతురు అనేది మీ తోటలో వికసించిన అందమైన పుష్పం. వాళ్లు గొప్ప ఆశీర్వాదంతో వికసిస్తారు. మీ నవ్వులో మీరుకనే కలల్లో మీరుచూపేప్రేమలో ఎప్పుడూ హృదయపూర్వకంగా తోడుంటే వ్యక్తికుమార్తె. ఒక తండ్రిగానేను నా కుమార్తెను షాహీన్‌ఆఫ్రిదికి ఇచ్చి నిఖా జరిపించాను ఇద్దరికీ అభినందనలు అని షాహిద్ పోస్టుచేసాడు. కాగా వరుడు షాహీన్‌షా స్వయానా షాహిద్ ఆఫ్రిది మేనల్లుడే కావడం గమనార్హం.పెళ్లి తర్వాత కొత్తజంట ఆన్‌షాహీన్‌ట్యాగ్‌తో వైరల్ అయింది. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో పాక్‌తరపున ప్రధాన పేసర్‌గా షాహీన్ ఆఫ్రిది బరిలోకి దిగాడు. టోర్నీలోప్రభావంచూపించినా భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒక్క వికెట్‌కూడా తీయలేకపోయాడు. ఆమ్యాచ్‌లో టీమిండియా స్టార్ బ్యాట్స్‌మాన్ విరాట్‌కోహ్లి 53 బంతుల్లో 82పరుగులుచేసి ఒంటిచేత్తో భారత్‌ను గెలిపించిన సంగతి తెలిసిందే.



# ఉమ్రాన్‌లాంటిపేసర్లు పాక్‌లో గల్లీకొకరున్నారు..

## భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన పాక్‌క్రికెటర్ సోహైల్‌ఖాన్

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ మాజీ ఆటగాడు సోహైల్‌ఖాన్ భారత్‌పై మరోసారి తన అక్కసు వెళ్లగక్కాడు. కోహ్లిపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన సోహైల్‌ఖాన్ టీమిండియా యువపేస్‌సంచలనం ఉమ్రాన్‌మాలిక్‌ను హేళనచేసాడు. పాక్‌లో ఉమ్రాన్‌లాంటివారు గల్లీకొకరు ఉన్నారని తెలిపాడు. పాక్ దేశవాళీ క్రికెట్‌లో సుమారు 12నుంచి 15 మందివరకూ ఉమ్రాన్ వేసిన స్పీడ్‌తో బౌలింగ్‌చేయగలరని గొప్పలు పలికాడు. ఉమ్రాన్ మంచి పేసర్ బైలర్. నేను ఇప్పటికే ఒకటిరెండు మ్యాచ్‌ల్లో ఆతడి ఆటను చూసాను. ఆతడు రనప్‌కూడా అద్భుతంగా ఉంటుంది. అయితేకేవలం పేస్ ఆధారంగానే ఆతడు అద్భుత బౌలర్ అని చెప్పలేం. అలా అయితేపాకిస్థాన్ దేశవాళీలో 150నుంచి 155కంటే ఎక్కువ వేగంతో వేసే బౌలర్లుఉన్నారు. తనకు తెలిసి ప్రస్తుతం 15 మందివరకూ ఇదే స్పీడ్‌తో బౌలింగ్‌చేయగలరు. లాహోర్ క్వాలండర్స్ నిర్వహించే ట్రయల్స్‌చూస్తే ఇలాంటిపేసర్లు చాలామంది ఉంటారు. మాజాతీయ జట్టుకూడా ఉమ్రాన్‌వంటి పేసర్లతో నిండి ఉంది. షోయబ్ అక్తర్ అత్యంత వేగమైన డెలివరీ రికార్డు 161.3 వేగం రికార్డు ఎవ్వరూ బ్రేక్‌చేయలేరని, ఆరోజుల్లో షోయబ్ చాలా కష్టపడ్డాడని, ఒక్కరోజులో 32రౌండ్ల రన్నింగ్‌పూర్తిచేసేవాడని, ఏ బౌలర్‌కూడా అంతసాధనచేయలేదన్నాడు. అందువల్లనే ఆతడి రికార్డు ఎవ్వరూ బ్రేక్‌చేయలేరని సోహైల్ అన్నాడు.

# పాక్‌జట్టును కాపీకొడుతున్న టీమిండియా

## పిసిబి మాజీ ఛైర్మన్ రమీజ్‌రజా



**కరాచి:** టీమిండియా బౌలింగ్ విభాగంపై పాకిస్థాన్ మాజీ కెప్టెన్ రమీజ్‌రజా తన నోరుపారేసుకున్నాడు. పాకిస్థాన్ బౌలింగ్ ప్రణాళికలను టీమిండియా కాపీ కొట్టిందన్నాడు. అయినా పాకిస్థాన్ బౌలింగ్‌కంటే భారత్ బౌలింగ్ చాలా బలహీనంగా ఉందన్నాడు. కొత్త ఏడాది భారత్ వరుస విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. సొంతగడ్డపై న్యూజిలాండ్, శ్రీలంకలపై భారత్‌వన్డే, టి20 సిరీస్‌లను సొంతంచేసుకుంది. ఈ సిరీస్ విజయాలపై స్పందించిన రమీజ్‌రజా భారత్ విజయంపై తన అక్కసును వెళ్లగక్కాడు. పాక్ బౌలింగ్‌ను టీమిండియా అనుసరిస్తోందన్నాడు. రెండుజట్ల పేస్‌బౌలింగ్ ఒకేలా ఉందన్నాడు.

పాక్ బౌలింగ్ అటాక్‌ను పరిశీలించి టీమిండియా తమ బౌలింగ్ అటాక్‌సిద్ధం చేసుకుందని, హారిస్ రౌఫ్ మాదిరిగానే ఉమ్రాన్‌మాలిక్, షాహీన్‌షాఆఫ్రిదిలా అర్ష్‌దీప్‌సింగ్‌లు మిడిల్ ఓవర్లలో వసీమ్‌జూనియర్ మాదిరిగా హార్దిక్‌పాండ్యాలు బౌలర్లుగా తయారువుతున్నారన్నాడు. శివమ్‌మావి సపోర్టింగ్ బౌలర్‌గా సిద్ధం చేసుకుందని, అయితేబారత్‌పేస్‌దళం పాక్‌కంటే తక్కువే కాని స్పిన్‌విబాగంఎంతోపటిష్టమైనదన్నాడు.


# తొలిమ్యాచ్ పాకిస్థాన్‌తోనే ఢీ

## ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌కు రెడీ



**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికా దేవికగా జరిగే ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌కు సర్వంసిద్ధం అయింది. ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 10నుంచి ప్రారంభం అవుతోంది. తొలిమ్యాచ్ కేప్‌టౌన్ వేదికగా ఆతిథ్య దక్షిణాఫ్రికాతో శ్రీలంక తలపడుతోంది. ఈమెగా ఈవెంట్‌లో మొత్తం పదిజట్లు పోటీపడుతున్నాయి. వీటిని రెండుగ్రూపులుగా విభజించారు. గ్రూప్‌ఎలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు ఉంటే గ్రూప్బఇలో ఇంగ్లండ్, భారత్, పాకిస్థాన్ వెస్టిండీస్, ఐర్లాండ్‌జట్లున్నాయి. తొలిమ్యా చ్‌లోనే భారత్ పాకిస్థాన్‌తో ఢీకొడుతోంది. ఈ హైవోల్టేజి మ్యాచ్‌ఫిబ్రవరి 12న కేప్‌టౌన్‌లోజరుగుతుంది. భారత్‌జట్టు ఫిబ్రవరి 12న పాకిస్థాన్‌తోను, 15న వెస్టిండీస్‌తోను, 18న ఇంగ్లండ్, 20న ఐర్లాండ్‌జట్లతో తలపడుతున్నది. జట్టులో హర్మన్‌ప్రీత్‌కౌర్, స్మృతి మంధాన, షెఫాలివర్మ, యాస్తికభాటియా, రిచాఘోష్, జెమీమారోడ్రిగ్స్, హర్లీన్ డియోల్, దీప్తిశర్మ, దేవికా వైద్య, రాధ యాదవ్, రేణుక ఠాకూర్, అంజలి శర్వాణి, పూజావస్త్రాకర్, రాజేశ్వరి గైక్వాడ్, శిఖాపాండేలున్నారు. రిజర్వుల్లో సబ్బినేని మేఘన, స్నేహరాణా, మేఘనసింగ్‌లుంటారు. మ్యాచ్‌లన్నీ కూడా మొత్తంమూడు కేంద్రాల్లోనే జరుగుతున్నాయి. కేప్‌టౌన్, గ్కెబెర్హా, పార్ల్ వేదికలుగా ఈ మ్యాచ్‌లు జరుగుతాయి.

# ఆసీస్ పేసర్ ఆండ్రూ టై ప్రపంచరికార్డు




**పెర్త్:** టి20 క్రికెట్‌లో ఆస్ట్రేలియా పేసర్ ఆండ్రూ టైప్రపంచ రికార్డుసాధించాడు. టి20ల్లో అత్యంత వేగంగా 300 వికెట్లు తీసిన బౌలర్‌గా టై రికార్డులకెక్కాడు. బిగ్‌బాష్ లీగ్‌లో పెర్త్ స్కార్చర్స్‌కు ఆడుతున్న టై ఫైనల్‌లోబ్రిస్బేన్ హీట్‌పై జేమ్స్ బేజ్లే ఔట్‌చేసి ఈ ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. ఇక అరుదైన రికార్డును ఆతడు కేవం 211 మ్యాచ్‌ల్లోనే సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు ఆఫ్ఘనిస్తాన్ స్టార్‌పేసర్ రషీద్‌ఖాన్‌పేరిట ఉండేది. రషీద్ తన టి20 కెరీర్‌లో 213 మ్యాచ్‌ల్లో 300వికెట్లు తీసాడు.తాజా మ్యాచ్‌తో రషీద్ రికార్డును బ్రేక్‌చేసాడు.ఇక ఈఘనత సాధించిన జాబితాలో మూడో స్థానంలో శ్రీలంక దిగ్గజం లసిత్‌మలింగ ఉన్నాడు. మలిం గ 222 మ్యాచ్‌ల్లో 300 వికెట్లుసాధించాడు. బిగ్‌బాష్ లీగ్ 2023 ఛాంపియన్స్‌గా పెర్త్‌స్కార్చర్స్ నిలిచింది.పెర్త్ వేదికగా జరిగిన ఫైనల్‌లోబ్రిస్బేన్ హీట్‌పై ఐదువికెట్ల తేడాతో విజయంసాధించిన స్కార్చర్స్ ఐదోసారి టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. 176 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పెర్త్ స్కార్చర్స్ ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. పెర్త్ టైటిల్‌సాధించడంలో ఆజట్టు కెప్టెన్ ఆష్టన్ టర్నర్ కీలకపాత్రపోషించాడు. 32బంతులు ఎదుర్కొన్న టర్నర్‌ఐదుఫోర్లు రెండు సిక్స్‌లతో 53పరుగులుచేసాడు. అదేవిధంగా చివరిలో నిక్ హాబ్సన్ ఏడు బంతుల్లో 18 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కూపర్ కన్నోలి 11 బంతుల్లో 25 నాటౌట్ అద్భుత ఇన్నింగ్స్ ఆడారు.

# వాణిజ్యం

# వొడాఫోన్ ఐడియాలో 33% వాటాకు కేంద్రం రెడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** భారీ అప్పుల భారంతో కనాకష్టంగా నెట్టుకొస్తున్న ప్రైవేట్ టెలికం సేవల కంపెనీ వొడాఫోన్ ఐడియాకు కేంద్రం ఉపశమనం కల్పించింది. వొడాఫోన్ ఐడియా కేంద్ర ప్రభుత్వానికి స్పెక్ట్రమ్ బకాయిలు, వీటిపై వడ్డీలు చెల్లించాల్సి ఉంది. కానీ వొడాఫోన్ వద్ద ఆర్థిక బలం లేదు. ఇప్పటికీ వార్షికంగా రూ.28 వేల కోట్ల నష్టాలను వొడాఫోన్ ఐడియా నమోదు చేస్తోంది. బకాయిలు చెల్లించలేని పరిస్థితుల్లో కంపెనీలో వాటా తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. వాటా తీసుకునేందుకు కేంద్రం లోగడే ఓకే చెప్పినప్పటికీ, ఈ విషయంలో చాలా కాలంగా ముందడుగు పడడం లేదు. దీనికి కారణంగా తనకు రావాల్సిన బకాయిల్లో కొంత భాగానికి వాటా కింద తీసుకునే ముందు వొడాఫోన్ ఐడియా ప్రమోటర్లు తమవైపు నుంచి కంపెనీలోకి తాజా పెట్టుబడులు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం కోరుతోంది. దీనిపై వొడాఫోన్ ఐడియా ఛైర్మన్ కుమార మంగళం బిర్లా కేంద్ర ప్రభుత్వంతో పలు మార్లు చర్చలు కూడా నిర్వహించారు. తమవైపు నుంచి రూ.20వేల కోట్ల నిధుల సమీకరణ చేపడతామని, వెంటనే 5జి సేవలు మొదలు పెడతామని ఆదిత్య బిర్లా గ్రూప్, వొడాఫోన్ పిఎల్‌సి కేంద్ర ప్రభుత్వంకు హామీ ఇచ్చాయి.




దీంతో వొడాఫోన్ ఐడియాలో 33శాతం ఈక్విటీ వాటాను కేంద్ర ప్రభుత్వం తీసుకునేందుకు అంగీకారం తెలిపింది. షేర్ల కేటాయింపు తర్వాత ప్రస్తుత ప్రమోటర్లతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద వాటాదారుగా అవతరిస్తుంది. ప్రస్తుతం స్టాక్‌మార్కెట్లో వొడాఫోన్ ఐడియా షేరు ధర రూ.7.00దగ్గర ఉన్నప్పటికీ, ఒక్కో షేరును ముఖ విలువ అయిన రూ.10 చొప్పున కంపెనీల చట్టంలోని నిబంధనల కింద కేంద్ర ప్రభుత్వం తీసుకోనుంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు ఇచ్చినట్లు ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. ఇప్పుడు వొడాఫోన్ ఐడియా బోర్డులోనిర్ణయం తీసుకుని, వాటాదారుల ఆమోదం తర్వాత కేంద్ర ప్రభుత్వంకు ఈక్విటీ కేటాయించాల్సి ఉంటుంది. గత డిసెంబర్ నాటికి వొడాఫోన్ ఐడియాలో ప్రమోటర్లు అయిన వొడాఫోన్ పిఎల్‌సికి 48శాతం వాటా ఉంటే, ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు 27 శాతం వాటా ఉంది.

# కొత్త పన్ను విధానంలోనూ మినహాయింపులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** 2023-24 బడ్జెట్లో కేంద్ర ఆర్థికమంత్రి నూతన పన్ను విధానంలో కొన్ని ఆకర్షణీయమైన ప్రతిపాదనలు చేశారు. ప్రధానంగా పన్ను రేట్ల తగ్గింపు ఇందులో ఒకటి. రూ.7 లక్షల వరకు ఆదాయం ఉంటే కొత్త పన్ను విధానంలో పన్ను చెల్లించే అవసరం లేకుండా రిబేట్ కల్పించారు. కాక పోతే పాత పన్ను విధానం, కొత్త పన్ను విధానం మధ్య ఉన్న వ్యత్యాసాలు పన్ను మినహాయింపులు, పన్ను తగ్గింపుల ప్రయోజనాలే. పాత పన్ను విధానంలో సెక్షన్ 80సి, 80డి, 80సిసిడి (1), 80 సిసిడి(2), 80సిసిడి(1బి), సెక్షన్ 24, స్టాండర్డ్ డిడక్షన్ వంటి ప్రయోజనాలెన్నో ఉన్నాయి. నూతన విధానంలో వీటిల్లో చాలా వరకు ఉండవు. అందుకనే ఆర్థిక మంత్రి కొత్త పన్ను విధానంలో రూ.7 లక్షల వరకు పన్ను రిబేట్ ఇచ్చారు. సరళంగా ఉండే కొత్త పన్ను విధానంలోకి ఎక్కువ మందిని తీసుకువచ్చే లక్ష్యంతో పన్నురేట్లను తగ్గించారు. అయితే కొత్త పన్ను రేటుకు మారే వారు అందులోనూ రెండు రకాల డిడక్షన్ ప్రయోజనాలను వినియోగించుకోవచ్చు. వేతన జీవులు, పెన్షనర్లు రూ.50వేల స్టాండర్డ్ డిడక్షన్ ప్రయోజనానికి నూతన పన్ను విధానంలోనూ అర్హులు. అంటే బేసిన్ రూ.7 లక్షలకు ఇది కూడా కలుపుకుంటే రూ.7.5 లక్షల ఆదాయంపై పన్ను లేదు. స్టాండర్డ్ డిడక్షన్‌కు ఎలాంటి డాక్యుమెంట్ సమర్పించాల్సిన అవసరం లేదు. నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్) అన్నది కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో నడిచే పెన్షన్ స్కీమ్. పాత పన్ను విధానంలో అయితే ఇందులో రూ.50వేలు ఇన్వెస్ట్ చేసుకుని, సెక్షన్ 80సికి అదనంగా ఈమొత్తంపై పన్ను మినహాయింపు క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే ఉద్యోగి తరపున సంస్థ చేసే జమపైనా పన్ను మినహాయింపు ఉంది. నూతన పన్ను విధానంలో కేవలం ఉద్యోగి తరపున సంస్థ అతడి ఎన్‌పిఎస్ ఖాతాకు జమ చేస్తే అప్పుడు సెక్షన్ 80సిసిడి(2) కింద పన్ను ప్రయోజనం ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు దీన్ని క్లెయిమ్ చేసుకో వచ్చు. ప్రైవేట్ ఉద్యోగులు అయితే వారి మూల వేతనం, డిఎలో 10శాతం జమపై పన్ను లేకుండా చూసుకోవచ్చు. ప్రభుత్వ ఉద్యోగులు అయితే వేతనంలో 14శాతం ప్రభుత్వ జమపై పన్ను పడదు.




# అదానీ పోర్ట్స్ రేటింగ్ మార్చిన ఎస్అండ్‌పి

**ముంబై, ఫిబ్రవరి 4:** గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ రేటింగ్ ఔట్‌లుక్‌ను సవరించినట్లు తెలిపింది. "గవర్నెన్స్ రిస్కులు, పెద్ద అదానీగ్రూప్‌కు నిధుల సవాళ్ల కారణంగా అదానీపోర్ట్స్, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై క్రెడిట్ ప్రొఫైల్ క్షీణించే ప్రమాదముందని" అది పేర్కొంది. అదానీ గ్రూప్‌కు ముఖ్యమైన పాలనాపరమైన సమస్యలు ఉన్నాయని షార్ట్ సెల్లర్ నివేదిక పేర్కొంది. వీటిలో చాలా వరకు వాటాదారుల స్థాయిలో బహిర్గతంచేయడం అదానీగ్రూప్ ఎంటిటిల ఈక్విటీ, బాండ్ ధరలలో భారీ పతనానికి కారణమయ్యాయని రేటింగ్ ఏజెన్సీ వివరించింది. అదానీ పోర్టులు, అదానీ ఎలక్ట్రిసిటీకి నిధుల ప్రాప్యతను తగ్గించే ప్రమాదముందని ఎస్అండ్‌పి గ్లోబల్ తెలిపింది. వ్యాపార రంగంలో ప్రస్తుత సవాళ్లు ప్రపంచ ఆర్థిక శక్తిగా ఉండాలనే భారతదేశ ఆశయాలను దెబ్బ తీస్తాయా అని గ్లోబల్ మీడియా ఊహిస్తోంది. మేము భూకంపాలు, కరువులు, మాంద్యం, యుద్ధాలు, తీవ్రవాద దాడులను ఎదుర్కొనేంత కాలం జీవించాను. నేనుచెప్పేది ఒక్కటే, భారత్‌కు వ్యతిరేకంగా ఎప్పుడూ, 'ఎప్పుడూ పందెం కావద్దు' అని ట్వీట్‌లో తెలిపారు.

# 10కోట్లకు పెరిగిన చాట్‌జిపిటి యూజర్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** సాంకేతిక యుగంలో సరికొత్త సంచలనమైన చాట్‌జిపిటి అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. కృత్రిమమేధ ఆధారంగా పనిచేసే ఈ యాప్ ప్రపంచంలోనే వేగంగా విస్తరిస్తున్న యాప్‌గా అవతరించింది. ఈ చాట్‌బోట్ కేవలం 2 నెలల్లోనే 100 మిలియన్ యూజర్లను సొంతం చేసుకుంది. చాట్‌బోట్ జనవరిలో రోజుకు 13 మిలియన్ల మంది వినియోగదారులను సంపాదించుకుంది. ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ సహా ఇతర సోషల్ మీడియా యాప్‌లను అధిగమించి తక్కువ సమయంలోనే 100 మిలియన్ యూజర్లను దక్కించుకున్న యాప్గఆ ఘనత సాధించింది. ఇతర యాప్‌లు ఈ మైలురాయిని చేరడానికి దాదాపుగా రెండున్నర సంవత్సరాలకు పైగా పట్టినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గతేడాది డిసెంబర్‌లోనే చాట్‌జిపిటిని తీసుకొచ్చారు. దీన్ని అభివృద్ధి చేసేందుకు ఎలాన్ మస్క్ కూడా పెట్టుబడులు పెట్టారు. కృత్రిమమేధ సాయంతో పనిచేసే ఈ చాట్‌బోట్ యూజర్‌కు అవసరమైన సమాచారాన్ని కచ్చితత్వంతో చూపిస్తుంది. అందుకే అందుబాటులోకి వచ్చిన కొద్ది కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయింది. గత 20యేళ్లుగా ఇంత వేగంగా వినియోగదారులకు చేరువైన యాప్‌లేదని యుబిఎస్ రీసెర్చ్ వెల్లడించింది. గత వారం రోజులుగా రోజుకు 25 మిలియన్ వీక్షకులు ఈ చాట్‌డాట్‌ఒపిఇఎన్‌ఎపిడాట్‌కామ్ వెబ్‌సైట్‌ను ఉపయోగిస్తున్నట్లు సమాచారం. జనవరి 31న చాట్‌జిపిటిని రికార్డుస్థాయిలో వినియోగించారు. సాధారణ రోజుల్లో 15.7 మిలియన్ల మంది ఈ యాప్‌ను ఉపయోగిస్తే, జనవరి 31న ఆ సంఖ్య 28 మిలియన్లుగా ఉందని సిమిలర్‌వెబ్ గణాంకాలు వెల్లడించాయి. చాట్‌జిపిటి వినియోగం పెరిగిపోతే గూగుల్‌తో పాటు ఇతర ఇంటర్నెట్ దిగ్గజాల వృద్ధిరేటు ఆందోళనకరంగా మారనుందన్న వార్తలు ఈ మధ్యకాలంలో ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే గూగుల్ సెర్చ్ ఇంజిన్‌లో చాట్‌జిపిటి తరహా సేవలను పరిచయం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. చైనాకు చెందిన బైదూ కూడా సొంతంగా చాట్‌జిపిటిని అభివృద్ధి చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది.



# వన్నె తగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, ఫిబ్రవరి 4:** బంగారం, వెండి ధరలు కొద్ది రోజులుగా భారీగా పెరుగుతున్న విషయం విదితమే. శనివారం ఆల్‌టైమ్ హై నుంచి బంగారం ధరలు మళ్లీ పడిపోయాయి. దీంతో ఇక ధరలు తగ్గుతాయేమో అని పసిడి ప్రియులు సంబరపడుతు న్నారు.ఎంసిఎక్స్ మార్కెట్లో బులియన్ ఫ్యూచర్స్ 1.97 శాతం పడిపోయి ప్రస్తుతం 10 గ్రాములకు రూ.57,695 వద్దకు చేరింది. సిల్వర ఫ్యూచర్స్ కూడా మళ్లీ పడిపోయాయి. ప్రస్తుతం కేజీకి రూ.70,204కు చేరింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.500 తగ్గి రూ.53,100 మార్కుకు చేరింది. ఇక 24 క్యారెట్ల బంగారం ధర రూ.540 తగ్గి రూ.57,930 మార్కుకు చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారంపై రూ.500 తగ్గి రూ.53,250కి చేరింది. అలాగే 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం తులం రేటు రూ.530 తగ్గి రూ.58,080కి చేరింది. మరోవైపు చెన్నైలో బంగారం ధర 22 క్యారెట్లు రూ.900 తగ్గి రూ.54,150కి చేరింది. 24 క్యారెట్ల ధర రూ.980 తగ్గి రూ.59,070కు చేరింది. ఇక వెండి విషయానికి వస్తే హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1800 తగ్గి ప్రస్తుతం 76 వేలకు దిగొచ్చింది. ఇక ఢిల్లీలో కిలో వెండి 900 రూపాయలు తగ్గి ప్రస్తుతం కిలో వెండి ధర రూ.73,800గా ఉంది. చెన్నైలో కిలో వెండి ధర 1800 రూపాయలు తగ్గి ప్రస్తుతం రూ.76వేలగా ఉంది. అంతర్జా తీయంగా గోల్డ్, సిల్వర్ రేట్లు స్వల్పంగా పడిపోయాయి. స్పాట్ గోల్డ్ రేటు ఔన్స్‌కు 1865 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక స్పాట్ సిల్వర్ 22.36 డాలర్ల మార్కు వద్ద ఉంది. ఇక ఇదే సమయంలో డాలర్ పుంజు కుంటున్న నేపథ్యంలో రూపాయి విలువ మరోసారి పతనం అవుతోంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 82.488 రూపాయలకి పడిపోయింది.



# ఎలాన్ మస్క్‌కు భారీ ఊరట..

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఫిబ్రవరి 4:** దాదాపు నాలుగేళ్ల క్రితం టెస్లా విషయంలో ఆ కంపెనీ సిఇఒ ఎలాన్ మస్క్ చేసిన ఆ ఒక్క ట్వీట్ ఆ కంపెనీ పెట్టుబడిదారులను బెంబేలెత్తించింది. నిర్లక్ష్యంగా ఆయన చేసిన ఆ ట్వీట్ కంపెనీ షేర్లను ఘోరంగా పతనం చేసింది. సొంత కంపెనీ, సొంత ఇన్వెస్టర్లు, సొంత సిఇఒపైనే కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. అదీ బిలియన్ డాలర్ల పరిహారం కోరుతూ, కానీ ఎలాన్ మస్క్ దూకుడుకు కళ్లెం వేసేందుకు కోర్టు కూడా ఆసక్తి చూపలేదు. ఆయన భారీఊరటే ఇచ్చింది. శుక్రవారం శాన్‌ఫ్రాన్సిస్కో కోర్టు ఎలాన్ మస్క్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. తన ట్వీట్ ద్వారా ఎలాన్ మస్క్ ఎలాంటి మోసానికి పాల్పడలేదని స్పష్టం చేసింది. తద్వారా వాటాదారులకు ఎలాంటి పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. 2018లో టెస్లా ప్రైవేట్ ఫండింగ్‌కు వెళ్తోందంటూ ఓ ట్వీట్ చేశాడు ఎలాన్ మస్క్. అయితే కంపెనీకి వ్యతిరేకంగా పందెం వేసిన పెట్టుబడిదారులను అణచివేసే ప్రయత్నమే అయినా, సదరు వ్యాపారవేత్త నిర్లక్ష్యంగా వ్యవహరించారని, తద్వారా టెస్లా షేర్లు దారుణంగా పడిపోయాయని టెస్లా ఇన్వెస్టర్లు మస్క్‌పై శాన్‌ఫ్రాన్సిస్కో కోర్టులో దావా వేశారు. కానీ, మస్క్ చేసిన ఫండింగ్ సెక్యూర్డ్ ట్వీట్ సాంకేతికంగా సరికాదని మాత్రమే కోర్టు చెప్పింది తప్ప, ఎలాన్ మస్క్ ఎలాంటి నేరానికి పాల్పడలేదని, తద్వారా ఇన్వెస్టర్లఉకు పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. ఇదిలా ఉండగా, ఎలాన్ మస్క్ తన ట్వీట్లతో నెటిజన్స్‌లో హీరోగా పేరు సంపాదించు కుంటున్నప్పటికీ, టెస్లాను మాత్రం నిండా ముంచుతూ పోతున్నాడు.టెస్లాలో తన పేరిట ఉన్న అధిక వాటాలను ఇది వరకే మస్క్ అమ్మేసుకున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే తాజా తీర్పుతో ఎలాన్ మస్క్ ఇంకా చెలరేగిపోయే ఆస్కారముందని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికేపలుదావాల్లోనూ మస్క్‌కి అనుకూలంగానే తీర్పులు వెలువడుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.